ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

18-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 77, పేజీలు : 10+4 వెల : 6.50

కరోనా తాజా కేసులు తొమ్మిదివేలు పైనే 2లో

తైవాన్ జలసంధిలో అమెరికా యుద్ధనౌక 5లో



సోమవారం విజయవాడలో ఇఫ్తార్ విందు ప్రార్థనల్లో సిఎం జగన్, డిప్యూటీ సిఎం అంజాద్‌భాషా తదితరులు

## మైనార్టీల సంక్షేమానికి పూర్తిస్థాయిలో చర్యలు

ఇఫ్తార్ విందులో సిఎం జగన్ 2లో

# చిరుధాన్యాలకు ప్రత్యేక బోర్డు

## ఇక వేగంగా కొనుగోళ్లు

## మిల్లెట్ల ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టి

## జిల్లాకో ఆహారశుద్ధి కేంద్రం ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్ 17, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా చిరుధాన్యాలను ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. వరి,వాణిజ్య పంటల సాగుతో పాటుగా చిరు ధాన్యాల ఉత్పత్తికి ఊతంగా ప్రభుత్వం నిలుస్తోంది. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్) బోర్డు ద్వారా కొనుగోళ్ళను వేగవంతం చేస్తోంది.ఇందుకు సంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో చర్యలను చేపట్టాలని అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.సమాచార శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.రైతులకు పంట పెట్టుబడి సాయంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ,మార్కెటింగ్ సదుపా యాలను కల్పిస్తోందన్నారు.సన్న,చిన్నకారు రైతులకు, కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉ ంటుందన్నారు.చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.నియోజకవర్గాల వారిగా తొలివిడతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు,మలివిడతలో అదే సంఖ్యలో ఏర్పాటు చేస్తామన్నారు.వీటిలో హార్వేస్టర్లు, 85హబ్స్ ఏర్పాటు చేస్తారు. మూడవ దశలో ఈ ఏడాది డిసెంబరునాటికి 4250 సెంటర్లు. 535 హార్వెస్టర్లు,85 హబ్స్ ఏర్పాటు చేస్తారు.మొత్తంగా 10750 కమ్యూనిటి కేంద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లుల్లో సదుపాయాల కోసం రూ. 14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు. అరటి, చీనీ, టమోటా,ఉల్లి, నిమ్మ,పసుపు,మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు.పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు.మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి.ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌తోపాటుగా,మిల్లెట్‌ప్రాసెసింగ్‌పైనదృష్టి పెట్టాలన్నారు. ≫2



సోమవారం ఎర్రగుంట్లలో మీడియాతో మాట్లాడుతున్న దస్తగిరి

## అవినాష్, వైఎస్సార్సీ నేతల నుంచి ప్రాణహాని

### అప్రూవర్ దస్తగిరి ఆందోళన

**కడప క్రైం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి, వైకాపా నాయకులు, ఆ పార్టీ అధిష్టానంతో తనకు ప్రాణ హాని ఉందని వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన అతని మాజీ కారు డ్రైవర్ దస్తగిరి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎర్రగుంట్లలో దస్తగిరి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ తాను అప్రూవర్‌గా మారడాన్ని అవినాష్‌రెడ్డి, వైకాపా నాయకులు విమర్శిస్తున్నారని అప్రూవర్‌గా మారిన సందర్భంలో ఎందుకు విమర్శించలేదని, అప్పుడు ఎందుకు వారు మాట్లాడలేదని ఈ సందర్భంగా దస్తగిరి ప్రశ్నించారు. సునితమ్మ వద్ద నుంచి తాను రూ.70వేలు తీసుకొని అప్రూవర్‌గా మారినట్లు ఆరోపిస్తున్న అవినాష్ ఆమె వద్ద నుంచి నాకు ఏ అకౌంట్‌కు డబ్బులు వేసిందో నిరూపిస్తే నేను జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని లేకుంటే మీరు రాజకీయాల నుంచి వైదొలుగుతారా అని ప్రశ్నించారు. వివేకాను హత్య చేస్తే తన జీవితం బాగు ≫2

### బాలికపై అత్యాచారం కేసు

## ఇద్దరికి జీవితఖైదు

### బాలికకు రూ.7లక్షల పరిహారం

**గుంటూరు లీగల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** స్థానిక శారదాకాలనీకి చెందిన మైనర్ బాలికపై అత్యాచారం చేసి,గర్భవతిని చేసిన సంగడిగుంటకు చెందిన వ్యక్తికి,అతనికి సహకరించిన మరో మహిళకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.సీతా రామకృష్ణారావు సోమవారం తీర్పు చెప్పారు. బాధితురాలైన బాలికకు ప్రభుత్వం రూ.7లక్షలు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం శారదా కాలనీ,ఆర్చిసెంటర్‌కు చెందిన, తల్లి దండ్రుల్లేని 16సంవత్సరాల మైనర్ బాలికను కూలి పనులు అదే ప్రాంతానికి చెందిన కడియం కోటేశ్వరీ తనవెంట, నిత్యం తీసుకెళ్ళేది.లాలాపేట హోల్‌సేల్ మామిడి పండ్ల దుకాణం వద్ద పనిచేస్తుండగా, కోటేశ్వరీ ద్వారా పరిచయమైన బత్తుల అర్జున్‌రావు,బాలికపై పలుమార్లు అత్యాచారం చేశాడు.2017మే 15వ తేదిన బాలిక అనారోగ్యానికి గురవ్వగా పరీక్షించిన డాక్టర్లు గర్భవతిగా తేల్చారు.దీంతో అర్జున్,కోటేశ్వరీలపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, డిఎస్పీ సీతారామయ్య దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు.అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారుమంచి శ్యామల నిందితులిద్దరిపై నేరం రుజువు చేయడంతో వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ, బాలికకు పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి సీతారామ కృష్ణారావు ఆదేశించారు.

### విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా..

# సంక్షేమ పథకాలు ఆగవు

### వైవిఎస్, సజ్జల, చెవిరెడ్డితో సిఎం జగన్ కీలకభేటీ

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలకు అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అందజేస్తూ ముందుకు సాగిపోవడమే మన పనిగా పెట్టుకోవాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రజలకు నాలుగేళ్ళగా మంచే చేస్తున్నాం,అదే మన పట్ల వారిలో విశ్వాసం పెంచిందన్నారు.జగనన్న మనకు చేస్తానన్న సంక్షేమాన్ని అందిస్తాడన్న నమ్మకం వాళ్ళలో ఉందన్నారు. వారికి మన పట్ల నమ్మకం ఉందన్నారు.విషప్రచారాలు, కట్టుకథలు ప్రజలతో మనం మమైకమై చేస్తున్న మంచిని అడ్డుకోలేవన్నారు.రాష్ట్రంలో తాజా పరిణామాలపై సీఎం జగన్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిలతో సోమవారం ప్రత్యేకంగా బేటీ అయ్యారు.సీఎం జగన్ అనంతపురం పర్యటన రద్దు, అధికారిక సమీక్షలను రద్దు చేసుకున్న క్రమంలో ఈ బేటీ జరిగింది.సాంకేతికంశాలు ఇతర కారణాల రీత్యా అనంతపురం పర్యటన రద్దు చేసుకున్నట్లు ఈ బేటీలో ప్రస్తావించారు.

ఈ నెల26న అనంతపురం పర్యటన సాగుతుందని తెలిపారు.ఆయా సంక్షేమ పథకాలకు సంబంధించి మన తీసుకుంటున్న చర్యలు మంచిఫలితాలను ఇస్తున్నాయని సీఎం జగన్ ఈ బేటీలో వ్యాఖ్యానించారు.జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై సీఎం జగన్ మాట్లాడారు.మంచిగా ఈ కార్యక్రమానికి ప్రజామద్దతు లభిస్తున్నట్లు సజ్జల సీఎం జగన్ వివరించారు.ఈ సందర్భంఒ ప్రజలే ప్రభుత్వంగా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ,రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం మనం నడుపుతున్నామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.సంక్షేమ పథకాలు ఎంత మేరకు ప్రజలకు అందుతున్నాయి.ఎవ్వరికైనా పెన్షనులు వంటి ఆగితే వాటి కారణాలను అన్వేషించి,తక్షణం వారికి ఆ సాయం ఇచ్చేదిశలో చర్యలు తీసుకోవాలని భావిస్తున్నామన్నారు.7లక్షలమంది జగన్న సైన్యం జనం మధ్యకు ధైర్యంగా వెళ్తున్నారు.మనం చేసిన పనులు ఆత్మస్థయిర్యంతో,నమ్మకంతో చెబుతున్నారు.

ఇది మన అన్న చేసాడు.ఇంకా చేస్తాడని తెలు పుతున్నారన్నారు. ఎమ్మెల్యేలు,ఇన్‌చార్జీలు, సమన్వయకర్తలు, కన్వీనర్లు, గృహసారధులు,వలంటీర్లు కలిసికట్టుగా ఇంటింటికి వెళ్తున్నారని తెలిపారు. జగనన్న ప్రతినిధులుగా వచ్చిన వీరందరిని,తమ ఇంటికి బంధువులొచ్చినంత సంబరంగా ప్రజలు చిరునవ్వుతో ఆహ్వానిస్తున్నా రన్నారు. తమ ఇళ్ళ వద్దకు ఎప్పుడొస్తారా అని ఎదురు చూస్తున్నట్లు ఫీడ్ బ్యాక్ వస్తుందన్నారు. ఇంచుమించు 75లక్షల కుటుంబాల మేగా సర్వేను జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు కలుసుకున్నట్లు ఈ బేటీలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రస్తావించారు.దాదాపు 60లక్షల మంది కుటుంబాలకు చెందిన వారి నుంచి మిస్డ్‌కాల్స్ వచ్చాయని తెలిపారు.ఈ బేటీలో తన బాబాయి వివేకానందరెడ్డి హత్యకేసులో వైఎస్ భాస్కరరెడ్డి అరెస్ట్, ఎంపీ అవినాష్‌రెడ్డి సిబిఐ విచారణ,నేటి నుంచి రేపటి వాయిదా తదితరంశాలను ప్రస్తావించారు.

అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కేసులో తెలంగాణా హైకోర్టు విచారణ వాఇదా తదితరంశాలు వచ్చా యంటున్నారు.ఈ విషయంలో విపక్షాల విమర్శలపై గట్టిగా తిప్పి కొట్టేదిశలో నాయకులు,కార్యకర్తలు వ్యవహరించాల్సిన అంశాలపైన ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం!



సోమవారం విజయవాడలో న్యాయవాదులు నిరసన దీక్షను నిర్వహిస్తున్న దృశ్యం

## సిఐడి నోటీసులపై లాయర్ల ఆగ్రహం

### రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

### సిఐడి, న్యాయవాదులకు మధ్య ముదురుతున్న 'వార్'

**విజయవాడ క్రైం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** సిఐడి పనితీరుపై ఒక ప్రైవేటు రౌండ్ టేబుల్ సమావేశంలో విమర్శించారని ఆరోపిస్తూ,సిఐడి పోలీసులు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు,బెజవాడ సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్,న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్,హైకోర్టు న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ తదితరులకు తమ ముందు హాజరుకావాలని, వారి వద్ద ఉన్న మెటీరియల్‌ను సమర్పించాలని నోటీసులివ్వడానికి నిరసనగా బెజవాడ బార్‌లో న్యాయవాదులు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. బార్ అధ్యక్షులు,తదితర వక్తలు మాట్లాడుతూ ముక్తకంఠంతో సిఐడి వారు చేస్తున్న అధికార దుర్వినియోగంపై తమతమ అభిప్రాయాలను వివరించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుకూలంగా పనిచేయాలని, సిఐడి పరిధి దాటి వ్యవహరిస్తున్న తీరుపై కోర్టులో సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మేము రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన దానికి ఆధారాలు చూపించమంటూ నోటీసులు ఇవ్వడం వాక్ స్వాతంత్ర్యాన్ని కాలరాయడమేనన్నారు.వారిరికార్డులో పేర్కొన్న వాటినే తాము మాట్లాడామన్నారు. ≫2



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న రైల్వే జిఎం ఎకె జైన్

## 18వేల కోట్లు దాటిన ద.మ.రైల్వే ఆదాయం

### అసాధారణ వృద్ధి సాధించిన ద.మ.రైల్వే: జిఎం అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబరిచి రూ.18973.14 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించిందని జనరల్ మేనజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు, కీలక విభాగాలకు చెందిన సంబంధిత ప్రిన్సిపల్ ఉన్నతాధికారులు బి.నాగ్యా, కెఆర్‌కె.రెడ్డి, పిడి మిశ్రా, నిర్మాణాల విభాగం ముఖ్య పరిపాలన అధికారి నిరజ్ అగర్వాల్, పౌరసంబంధాల విభాగం ముఖ్య నిర్వహణ అధికారి సిహెచ్ రాకేష్‌లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ గత ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలలో సాధించిన ప్రగతి వివరాలను వివరించారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సోమవారం రైల్ నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జోన్ ప్రారంభమైనప్పటి నుంచి అత్యుత్తమ పనితీరును నమోదుచేయడం ద్వారా వివిధ రంగాలలో విభిన్న విభాగాలలో అసాధారణమైన పనితీరును కొనసాగిస్తూనే ఉందని తెలిపారు. క్రియాశీలకమైన ప్రణాళిక, వాటి నిర్వహణ ద్వారా అన్ని విభాగాలలో దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అంకితభావంతో చేసిన ప్రయత్నాల సహకారంతో జోన్ 2022-23లో రూ.18,973.14 కోట్ల అత్యుత్తమమైన స్థూల ఆదాయాన్ని నమోదు చేసింది. మునుపటి అత్యుత్తమ ఆదాయాన్ని 2018-19లో 15,708.88 కోట్లు నమోదు చేసింది. 2021-22లో జోన్ రూ.14,266 కోట్లు ఆదాయం చేకూరుంది. ముఖ్యంగా, జోన్ యొక్క నిర్వహణ నిష్పత్తి కూడా 2021-22లో 98.25శాతం నుంచి 2022-23లో 88.23శాతంకి మెరుగుపడింది. గూడ్స్‌షెడ్ అభివృద్ధి, టారిఫ్, నాన్-టారిఫ్ ప్రోత్సాహక చర్యల అమలు చేయడంవలన సరుకు రవాణా వినియోగదా ≫2

# హరీష్‌కు పవన్ వత్తాసా?

### దిగజారుడు రాజకీయాలు పవన్ మానుకోవాలి

### ఆంధ్ర ప్రజలను అవమానించిన హరీష్‌రావును ఏమీ అనకూడదా?: మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ చవకబారు.దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని ఏపీ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) హితవు చెప్పారు. తెలంగాణ మంత్రి హరీష్‌రావు ఆంధ్రా ప్రజలను అవమానిస్తుంటే ఆయనకు వత్తాసు పలికేరీతిలో పవన్ కల్యాణ్ మాట్లాడటం, తనకు ఎదో జరిగిపోయినట్లు బాధపడటం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు.తెలంగాణా మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలపై పవన్ ఎందుకు మాట్లాడలేదన్నారు. పైగా హరీష్‌రావు వ్యాఖ్యలను ఘాటు ఖండించిన మంత్రులను పవన్ తప్పుపడుతున్నారన్నారు.వారిని హరీష్‌రావుకు క్షమాపణ చెప్పాలంటున్నారన్నారు.ఏపీ మంత్రులు మాట్లాడటంపై పవన్ తెగ బాధపడుతున్నా రన్నారు. కన్నతల్లి లాంటి మన రాష్ట్రాన్ని గురించి అనుచితంగా మాట్లాడితే ప్రతిస్పందించకూడదా అని పవన్‌ను సూటిగా ప్రశ్నించారు.తెలంగాణా ప్రజలపైగాని, అక్కడి ప్రభుత్వంపైనగానీ తమకు ఏలాంటి కోం లేదన్నారు.వారితో కలిసిమెలిసి ఉంటామన్నారు.పవన్ కల్యాణ్‌కు హఠత్తుగా వారిపై ప్రేమ ఎందుకు పుట్టుకు వచ్చిందని ప్రశ్నించారు.ఏపీ మం త్రులకు,వైఎస్సార్సీపీకి వార్నింగ్ ఇస్తాడా? అంటే పవన్ కల్యాణ్ ఎవరికి వక్తాలా పుచ్చుకున్నాడు,హరీష్‌రావుకా!, ఎవరి పక్షాన మాట్లాడుతున్నాడన్నారు.అసలు తన పరిస్థితి ఏమిటో అద్దంలో చూసుకున్నాడా! అని ప్రశ్నించారు.పవన్ కల్యాణ్ ఈ రోజు ఉదయాన్నే ఒక వీడియోలో తెలంగాణా మంత్రి మీద వైకాంగ్రెస్ పార్టీ నేతలంటూ స్పందించాడన్నారు. ఇందుకు రెండు కారణాలు కన్పిస్తున్నాయి. వాటిలో మొదటి ఏంటంటే పవన్ ఒక అమాయకుడు రూ.50లక్షలో /రూ.కోటితో ఒక పెద్ద వ్యాన్ కొనిచ్చాడన్నారు,దాంతో యాత్రకు సిద్ధమగుతుండగా మరో పక్క చంద్రబాబేమో వద్ద అంటున్నాడు.నా కొడుకు పాదయాత్ర చేస్తున్నందున.నీ యాత్ర ఆపు అన్నాడేమో ,అందుకని వారాహి వ్యాన్ కదలడం లేదన్నారు. మొదట్లో మాత్రం వారాహి వ్యాన్‌కు అటుఇటూ తలపాగాలు పెట్టుకుని వ్యక్తుల్ని పెట్టి సినిమా స్టైల్‌లో టీజర్‌ను రిలీజ్ చేసుకున్నారు.తీరా బండి బయల్దేరే ముందు బాబు పర్మిషన్ లేకపోవడంతో వారాహి ఆరంభ సూరత్వమైందన్నారు.రెండో కారణాన్ని పరిశీలిస్తే,తెలంగాణపై పవన్ కల్యాణ్‌కు ఎనలేని స్వామి భక్తి పెరిగిందన్నారు. తెలంగాణలో ఒక మంత్రి ఏ సందర్భంలో ఏం మాట్లాడారో నాకు తెలియదు ఆంధ్ర వైఎస్సార్సీపీ మంత్రులు,నేతలు మాట్లాడకూడదని పవన్ స్పందించాడన్నారు. మూడు, నాలుగురోజుల దాటిన విషయాన్ని ఆయన ఈ రోజు తెరమీదకు తీసుకొచ్చారన్నారు.విషయాలపై కనీస స్పృహ లేకుండా, అవగాహనా రాహిత్యంగా పవన్ ఏదీబడితే అది మాట్లాడితే నమ్మేయడానికి ఆంధ్రా ప్రజలు పిచ్చోళ్ళు కాదన్నారు.హరీష్‌రావు ఆంధ్ర పట్ల చులకన వైఖరిని మానుకొకుంటే తీవ్ర స్థాయిలో బదులిస్తామన్నారు.

## కోడికత్తి కేసు 20కి వాయిదా

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విపక్షనేతగా ఉన్న సమయంలో ఆయనపై విశాఖ విమానాశ్రయంలో కోడికత్తితో హత్యయత్నం చేసిన ఘటనపై విచారణను ఎన్ఐఏ కోర్టు ఈ నెల 20వ తేదికి వాయిదా వేసింది.సోమవారం ఈ కేసులో పలు కీలకంశాలను విచారణ సంస్థ ఎన్ఐఏ దర్యాప్తులో పరిధిలోకి తీసుకుని చార్జిషీట్ దాఖలు చేసిందని సీఎం జగన్ తరపు న్యాయవాది ఇనకోల్లు వెంకటేశ్వర్లు ఎన్ఐఏ కోర్టుకు తీసుకుని వెళ్లారు. ఈ కేసులో కుట్రకోణం లేదంటూ ఎన్ఐఏ కౌంటర్ దాఖలు చేసిందని ఆరోపించారు. ≫2




సోమవారం న్యూఢిల్లీలో కంప్రెస్డ్ బయోగ్యాస్‌పై జరిగిన సమావేశంలో కేంద్రమంత్రి హర్‌దీప్‌సింగ్‌పురి తదితరులు

## మైనార్టీల సంక్షేమానికి పూర్తిస్థాయిలో చర్యలు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** ముస్లిం,మైనార్టీ వర్గాల సంక్షేమానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.విజయవాడ విద్యాధరపురంలోని మినీ స్టేడియంలో ఏపీ ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది.సంప్రదాయక రీతిలో ముస్లిం టోపీ,ఇతర వస్త్రాలను ఆయనకు ముస్లిం పెద్దలు అందజేశారు.ముస్లింలందరితో కలిసి ఇఫ్తార్ మతాచారాలను అనుగుణంగా సీఎం జగన్ ముస్లిములందరితో కలిసి నమాజ్ చేసారు.రాష్ట్ర ప్రభుత్వ అభ్యున్నతి,సీఎం జగన్,ఆయన కుటుంబ సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ ముస్లింలు ప్రార్థనలను చేసారు.ఈ సందర్భంగా సీఎం జగన్ ముస్లిం పెద్దలంతా ఆశీస్సులు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రాభివృద్ధి కోసం.మనందరి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని వారంతా ప్రార్థించడం సంతోషంగా ఉందన్నారు.వారందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.దేవుని ఆశీస్సులతో అందరు బాగుండాలని కోరుకుంటున్నట్లు వివరించారు. ముస్లిమైనార్టీలకు సంక్షేమపథకాల్లో ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.స్థానిక సంస్థల్లో,నామినేటెడ్ పదవులను ఇచ్చామన్నారు. డిప్యూటీ సీఎం,శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవులు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం అంజాద్‌పాషా మాట్లాడుతూ ముస్లిం సంక్షేమం కోసం అంకితభావంతో అండగా నిలిచిన ఘనత సీఎం జగన్‌దన్నారు.ఒక కుటుంబ సభ్యునిగా ఆయన ముస్లిముల అండగా నిలిచారన్నారు.ప్రభుత్వంలో ఏకంగా డిప్యూటీ సీఎంగా తనకు అవకాశం కల్పించారన్నారు.శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ముస్లిం మహిళను నియమించారన్నారు.నలుగురు ఎంఎల్‌సీలకు అవకాశం కల్పించారన్నారు.గత ప్రభుత్వ ముస్లిములను అన్యాయం చేసిందన్నారు.మంత్రివర్గంలో కనీసం స్థానం కల్పించలేదన్నారు.ముస్లిములకు రిజర్వేషనులతో సహ మజీదులు,మదరసాలకు సహకరిస్తున్నారన్నారు. మసీదుల్లో మత గురువులకు వేతనాలు అందిస్తున్నారన్నారు.షాదీఖానా అమలులో ముస్లిం యువతులకు సహకరించడమే కాకుండా వారి విద్యాపరంగా నిలదొక్కుకునేందుకు సహకరిస్తున్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షిస్తున్నారన్నారు.మంత్రులు జోగిరమేష్, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పలువురు ముస్లిం పెద్దలు,ప్రజా ప్రతినిధులు,వైస్సాఆర్‌సీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిఐడి నోటీసులపై లాయర్ల ఆగ్రహం

>> గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు.ప్రాథమిక హక్కులను సిఐడి పోలీసులు కాలరాస్తున్నారన్నారు. పలువురు నేతలు వచ్చి సంఘీభావాన్ని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులు సిఐడి నోటీసులకు నిరసనగా తమ విధులను బహిష్కరించారు. కొన్ని చోట్ల ధర్నాలు దిగారు. మొత్తం మీద న్యాయవాదులందరూ సంఘటితంగా ఒక్కటవడంతో సిఐడికి న్యాయవాదులకు మధ్య వార్ ముదురుతున్నట్లు కనిపిస్తోంది. నిరసన కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్‌కుమార్,సూరాబత్తుల మల్లేశ్వరరావు తదితరులు కూడ సంఘీభావాన్ని ప్రకటించారు. సీనియర్ న్యాయవాదులు చేకూరి శ్రీపతిరావు తదితరులు మాట్లాడుతూ సిఐడి పోలీసుల వైఖరిని ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులకు సిఐడి పోలీసులు నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ న్యాయవాదులను విధులను బహిష్కరించడమే కాక పలు చోట్ల ధర్నా కార్యక్రమాలను,నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. సైబర్ నెట్ వర్క్ చైర్మన్, సీనియర్ న్యాయవాది పూనూరి గౌతంరెడ్డి కూడా నిరసన శిబిరాన్ని సందర్శించారు.

## చిరుధాన్యాలకు ప్రత్యేక బోర్డు

>> ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో జిల్లాకు ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు,ఎనిమిది రకాల పంటను గుర్తించి,వాటి ప్రాసెసింగ్‌తో పాటు,వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేసుకోవాలన్నారు. పంటలు అమ్ముడు పోవడం లేదని,రైతులు ఆందోళన పడకూడదన్నారు.వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నామో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు.అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు.ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం,ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు.తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లామన్నారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా,ప్రాసెసింగ్ విలువ కూడా వినియోగంలోకి తీసుకెళ్లే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్పత్తులకు మన ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికి మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి,చీనీ,టమోటా,బత్తాయి,నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రాయలసీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు,మిగిలిన చోట్ల ఐదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్,స్ప్రింక్లర్ల సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు.దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి,ఒక కచ్చితమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పర్యాయాలుగా ప్రతి ఏడాది పంటల సీజన్‌లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు. అయినప్పటికి సాగు పద్ధతుల్లోను,విత్తనాలు,ఇతరత్రా రైతులకు అండగా నిలవవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.ఆ దిశలోనే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్థక ప్రయోజన (మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్ల)పై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ చేపట్టాల్సి వుందన్నారు.ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. డ్రైస్టోరేజ్,డ్రైయింగ్ ఫ్లాట్ ఫాం,గోడౌన్లు,వ్యవసాయ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, యంత్రపరికరాలు, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లు, ఈ- మార్కెటింగ్, జనతా బజార్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు.

## కోడికత్తి కేసు 20కివాయిదా

>> సీఎం జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో2018 జనవరి1 ఎన్ఐఏ దర్యాప్తును ప్రారంభించిందని తెలిపారు.సాక్షులను విచారించిందన్నారు.సీఎం జగన్ అనేక విషయాలను ఎన్ఐఏ ఎదుట ఉంచారన్నారు.ఈ విషయాలపై ఎలాంటి విచారణ జరుపకుండాన 23 జనవరి2019 చార్జిషీటు దాఖలు చేసారన్నారు.10మే2019నాడికి ఉపయోగించిన వస్తువులు అప్పగించారన్నారు.దాడి జరిగిన ఆరు నెలల తరువాత ఈ పనిచేసారన్నారు.నిందితుడు అప్పటి ప్రభుత్వ హయంలో జన్మభూమి కమిటీ సిఫార్సుతో తానలంక గ్రామంలో ఇంటి స్థలం తీసుకున్నారని న్యాయవాది కోర్టుకు తెలిపారన్నారు. నిందితుడు శ్రీను పథకం ప్రకారమే హర్షవర్ధన్ రెస్టారెంట్‌కి వెళ్లారన్నారు.నిందితుడే శ్రీను తన గ్రామంలో ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీపై ఓపినీయనుడు ముందుగా చెప్పిన గరుడ ఫొటో ఎందుకు వచ్చిందని అం కంస్తైన,ఇతర విషయాలపై ఎన్ఐఏ ఇప్పటివరకు ఎలాంటికేసు దైర్ ఇవ్వలేదని కోర్టు దృష్టికి విన్నించలేదన్నారు.కేసులో విచారణలతోశూ జరగాలన్నారు. ఈ క్రమంలో ఎన్ఐఏ న్యాయవాది తమకు ఈ కేసు వాదనలు విన్పించడానికి గడువు కావాలని కోరారు.దీంతో కోర్టు విచారణను ఈ నెల20కి వాయిదా వేసింది.

## కరోనా తాజా కేసులు తొమ్మిదివేలు పైనే

### మరో 24 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** భారత్‌లో కరోనా కేసులు గత 24 గంటల్లో స్వల్పంగా తగ్గాయి. 9111 కొత్తకేసులు నమోదుకాగా 24 మంది చనిపోయారు. ముందురోజు 10,093 కేసులతోపోలిస్తే కొంతమేర తగ్గాయి. ప్రస్తుతం క్రియాశీలకేసుల సంఖ్య 60,313కి పెరిగింది. మొత్తం కరోనా కేసుల్లో క్రియాశీల కేసులు 0.13శాతంగా ఉన్నాయి. మరణాలు కూడా 24 మందిచనిపోవడంతో మొత్తం మృతుల సంఖ్య 5,31,141కి పెరిగింది. గత 24 గంటల్లో 6313 మంది రోగులు రికవరీ అయ్యారు. మొత్తం రికవరీ రోగులు సంఖ్య 4.42కోట్లకు పెరిగాయి. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.68శాతంగా ఉంది. మరణాలు 1.19శాతంగా ఉన్నట్లుఆరోగ్యశాఖ ప్రకటించింది. ఇక రోజువారి పాజిటివిటీ రేటు 8.40 శాతంగా ఉంది. వారం ప్రాతిపదికనచూస్తే 4.94 శాతంగా ఉంది. 220.66 కోట్ల కరోనా టీకాలు వేసినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్‌లో వివరించింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:17/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 645849
2nd Prize Rs.7000/- 18367
3rd Prize Rs.3500/-
00254 01836 19318 55797 64758
82320 83501 87705 90431 91056
4th Prize Rs.200/-
0954 1354 2610 3286 4347 4707 5390
6971 8136 8917
5th Prize Rs.100/-
1171 2208 2403 3662 4075 4151 7807
7810 8360 8925
6th Prize Rs.50/-
0153 2057 2833 4111 6224 7683 9026
0216 2090 2919 4371 6319 7772 9178
0365 2131 2939 4450 6359 7961 9179
0471 2216 3066 4638 6364 8155 9432
0731 2245 3133 4641 6570 8161 9582
0860 2266 3308 4708 6807 8236 9607
0873 2267 3343 4819 6966 8432 9862
0914 2518 3545 4938 7001 8520 9868
1020 2521 3632 5062 7060 8586 9875
1245 2625 3650 5143 7109 8662 9879
1365 2635 3721 5202 7253 8679
1407 2686 3873 5250 7326 8681
1591 2721 3930 5354 7373 8783
1600 2788 3962 5913 7467 8815
1765 2821 4010 6215 7548 8966

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 143563
2nd Prize Rs.7000/- 99444
3rd Prize Rs.3500/-
05214 12312 14418 18713 20730
30580 55697 66187 80676 99429
4th Prize Rs.200/-
0674 0990 2007 2539 3970 4203 4211
5929 7637 7747
5th Prize Rs.100/-
1253 1282 2305 4669 4736 5753 8283
8360 9098 9879
6th Prize Rs.50/-
0021 1055 3156 4503 5552 7371 8893
0074 1206 3172 4706 5653 7427 8912
0119 1495 3370 4820 5762 7479 9195
0145 1529 3375 4835 5863 7604 9601
0236 1536 3469 4887 5881 7726 9630
0270 1807 3480 4915 5949 7784 9792
0297 2116 3557 4952 6117 7821 9832
0353 2164 3671 4975 6233 7872 9906
0372 2390 3848 5092 6495 7913 9907
0540 2489 4114 5332 6517 8039 9956
0566 2581 4157 5341 6548 8057
0627 2823 4189 5425 6653 8250
0856 3018 4338 5506 6853 8398
0964 3033 4452 5530 6964 8493
0972 3078 4453 5534 7290 8648

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:17/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 589952
2nd Prize Rs.7000/- 64777
3rd Prize Rs.3500/-
03913 05669 22710 47331 69767
79080 84887 87308 89921 92307
4th Prize Rs.200/-
3866 4074 4724 5111 5422 5841 6927
7546 8644 8795
5th Prize Rs.100/-
0233 1053 1180 3347 3721 4305 4510
6960 8264 8524
6th Prize Rs.50/-
0018 1390 3452 4257 5529 7138 8377
0059 2068 3471 4313 5648 7166 8421
0083 2109 3571 4532 5719 7279 8711
0208 2122 3623 4538 5867 7317 9050
0332 2131 3630 4766 5869 7326 9163
0342 2137 3800 4773 5966 7376 9428
0344 2224 3821 4901 6457 7419 9457
0366 2228 3845 5038 6466 7445 9593
0375 2570 3900 5072 6554 7620 9597
0467 2844 3998 5102 6619 7722 9815
0489 2952 4031 5125 6726 7860
0556 3187 4039 5273 6846 8029
0732 3205 4123 5277 6894 8196
1181 3260 4181 5364 6943 8204
1364 3300 4184 5487 7100 8359

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 675287
2nd Prize Rs.7000/- 79537
3rd Prize Rs.3500/-
16512 27776 33554 41457 43819
46702 47496 55308 66438 70454
4th Prize Rs.200/-
1149 1481 1820 3461 4098 5015 5774
9437 9691 9872
5th Prize Rs.100/-
0318 0374 0499 0925 3281 4004 5553
6761 7378 8245
6th Prize Rs.50/-
0068 1163 2209 3075 5033 7107 9119
0152 1295 2245 3131 5292 7322 9182
0180 1341 2249 3468 5746 7529 9261
0233 1370 2356 3540 5787 7578 9306
0278 1394 2413 3689 5802 7598 9419
0416 1486 2440 3745 6048 7632 9454
0502 1571 2446 3813 6290 7682 9666
0508 1643 2468 3908 6595 7954 9686
0594 1660 2501 4153 6655 8000 9767
0629 1856 2544 4158 6658 8017 9917
0753 1862 2581 4427 6713 8361
0954 1899 2687 4438 6715 8495
1036 1918 2747 4624 6776 8938
1063 2018 2920 4971 6938 8952
1105 2148 3065 5005 7027 9080

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:17/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 476421
2nd Prize Rs.7000/- 91374
3rd Prize Rs.3500/-
00893 20213 54633 68028 71912
80549 87917 95735 98462 99469
4th Prize Rs.200/-
1731 4325 4768 6405 7319 7567 7781
8559 8686 9216
5th Prize Rs.100/-
0115 0697 0711 2184 2204 2624 3588
4029 5445 7454
6th Prize Rs.50/-
0065 1470 2928 4396 6236 7685 8608
0097 1479 2960 4447 6381 7753 8610
0216 1539 3107 4551 6383 7756 9006
0246 1596 3117 4585 6408 7910 9610
0282 1774 3241 4682 6475 7957 9632
0490 2210 3545 4694 6518 8030 9645
0646 2252 3594 4729 6649 8115 9702
0847 2416 3686 4837 6680 8203 9772
0853 2448 3694 4930 6767 8257 9869
0920 2488 4169 5139 6919 8417 9994
0976 2564 4224 5185 7055 8497
1048 2614 4233 5199 7296 8505
1145 2732 4278 5217 7344 8523
1206 2734 4319 5587 7433 8550
1243 2765 4321 6097 7671 8572

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 328264
2nd Prize Rs.7000/- 66369
3rd Prize Rs.3500/-
01936 35231 40760 55614 59795
61062 62405 66018 74341 87603
4th Prize Rs.200/-
0427 0516 1696 4480 5968 6139 6540
8603 9689 9706
5th Prize Rs.100/-
1011 2668 2691 3560 4831 4997 8026
8702 9390 9969
6th Prize Rs.50/-
0019 1805 3382 4660 6311 7662 8621
0087 1840 3421 4716 6391 7756 8926
0120 1869 3549 4776 6473 7769 8946
0268 2013 3595 4905 6569 7816 9063
0349 2030 3604 4923 6576 7934 9202
0354 2577 3895 4942 6715 7953 9353
0572 2659 3905 5008 6790 7984 9362
0631 2725 4011 5294 6837 8248 9363
0685 2777 4159 5331 6843 8258 9393
0814 2788 4272 5354 6957 8328 9803
1003 2968 4298 5678 7172 8346
1101 3006 4400 6008 7285 8466
1312 3107 4403 6010 7384 8476
1439 3139 4571 6115 7415 8568
1454 3252 4647 6305 7429 8610

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:17/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 117860
2nd Prize Rs.7000/- 95707
3rd Prize Rs.3500/-
15613 33065 46243 56949 69426
70729 79931 88449 92712 98174
4th Prize Rs.200/-
0884 1290 2344 2735 3629 3641 4939
7131 7232 8948
5th Prize Rs.100/-
1723 2212 2316 3714 3887 4406 5497
6110 6198 9108
6th Prize Rs.50/-
0002 1259 2670 4025 5434 6937 8516
0068 1295 2804 4194 5529 6953 8640
0089 1395 2927 4225 5607 7046 8708
0099 1633 2986 4227 5798 7353 9188
0248 1636 3134 4342 5810 7428 9309
0320 1701 3162 4373 5928 7759 9314
0341 1844 3362 4411 5964 7813 9656
0343 2006 3368 4544 6181 7829 9801
0402 2103 3559 4555 6255 7850 9849
0454 2232 3570 4835 6282 7924 9876
0479 2249 3572 5175 6296 7943
0555 2357 3680 5207 6314 7945
0709 2526 3849 5266 6377 8001
0770 2557 3893 5305 6655 8314
1054 2620 3954 5328 6813 8482

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 435767
2nd Prize Rs.7000/- 42073
3rd Prize Rs.3500/-
04730 05118 10302 17537 21024
46144 48654 52056 65745 95186
4th Prize Rs.200/-
0490 1132 2647 2698 3523 4116 4601
7267 8606 9024
5th Prize Rs.100/-
0054 0823 1640 3388 4194 5719 6009
8093 8284 8574
6th Prize Rs.50/-
0019 1290 2677 4325 5402 7379 9040
0061 1638 2804 4549 5423 7386 9146
0150 1728 3049 4565 5479 7583 9373
0381 1843 3070 4646 5490 7684 9478
0502 1927 3114 4722 5794 7844 9610
0503 1977 3146 4837 5858 7919 9629
0581 2036 3193 4857 6062 7959 9646
0630 2124 3210 4895 6350 8127 9695
0637 2143 3281 4907 6585 8184 9710
0935 2234 3644 4945 6591 8331 9987
0946 2388 3736 5123 6954 8333
0980 2416 3835 5129 7002 8412
1082 2442 3950 5153 7033 8677
1099 2446 4261 5161 7122 8769
1199 2660 4320 5294 7202 8779

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:17/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 538124
2nd Prize Rs.7000/- 26655
3rd Prize Rs.3500/-
40749 53080 54186 56502 80759
81239 88016 88242 97492 99279
4th Prize Rs.200/-
1179 2114 2186 3120 6374 6900 7323
7422 9755 9758
5th Prize Rs.100/-
0887 1495 2497 4026 4089 4219 4754
4979 6985 8320
6th Prize Rs.50/-
0160 1557 2491 4117 5358 6701 8639
0212 1652 2515 4184 5449 6975 8938
0362 1700 2549 4437 5479 7102 9164
0414 1841 2651 4463 5555 7111 9176
0473 1842 2751 4484 5767 7298 9341
0490 1938 2916 4502 5772 7493 9509
0585 1977 3091 4508 5997 7519 9592
0663 2004 3106 4604 6101 7526 9609
0693 2039 3264 4861 6116 7644 9644
0770 2072 3275 4921 6143 7740 9802
0861 2188 3280 4926 6162 7824
1025 2235 3342 4974 6409 7931
1269 2277 3370 5225 6431 8120
1464 2315 3967 5249 6472 8481
1478 2330 4061 5348 6626 8532

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 647720
2nd Prize Rs.7000/- 37305
3rd Prize Rs.3500/-
02013 05627 15515 16602 29853
32974 32994 51086 81091 91313
4th Prize Rs.200/-
0082 0145 0646 3458 4238 4622 5068
7191 8615 9464
5th Prize Rs.100/-
0603 1537 2473 4605 4671 7587 8029
8430 8627 9319
6th Prize Rs.50/-
0006 1534 2996 4613 5874 7410 8944
0069 1717 3062 4625 5887 7555 9059
0085 1773 3230 4759 6258 7591 9100
0216 1784 3329 4805 6395 7637 9230
0238 1788 3363 4835 6544 7862 9394
0251 1805 3364 4939 6591 8055 9402
0453 1883 3377 5039 6617 8114 9811
0458 1927 3564 5041 6728 8132 9942
0486 1981 3579 5059 6738 8154 9946
0494 2103 4139 5102 6941 8225 9950
0620 2166 4143 5148 7101 8236
0948 2171 4274 5163 7190 8333
1069 2185 4360 5189 7289 8352
1197 2262 4466 5534 7313 8752
1322 2381 4577 5870 7372 8917

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:17/04/23

DAY - SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 139811
2nd Prize Rs.7000/- 63343
3rd Prize Rs.3500/-
17715 28346 39588 41413 52234
52619 63821 74722 85139 96207
4th Prize Rs.200/-
1214 2026 2061 2556 4840 7716 8525
8925 9515 9903
5th Prize Rs.100/-
0855 1297 2121 3130 4053 5294 5338
6413 7591 7703
6th Prize Rs.50/-
0259 1404 3342 4762 6533 7739 9239
0294 1448 3344 4799 6549 7990 9377
0311 1583 3430 4895 6555 8065 9384
0442 1734 3668 5143 6572 8194 9397
0546 1825 3750 5210 6610 8205 9463
0642 1929 3761 5263 6753 8467 9507
0646 1998 3789 5539 6801 8485 9741
0673 2089 4110 5724 7070 8610 9932
0746 2137 4125 5979 7073 8722 9956
0756 2207 4203 6164 7191 8758 9964
0764 2535 4312 6352 7219 8802
0903 2848 4377 6488 7371 8911
0951 3022 4389 6502 7425 8945
0982 3194 4429 6516 7495 9085
1388 3318 4692 6529 7731 9166

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 638788
2nd Prize Rs.7000/- 73942
3rd Prize Rs.3500/-
16166 16993 27942 38225 49307
51223 51907 62945 84411 95201
4th Prize Rs.200/-
0551 1581 3994 4371 4925 6340 6420
6895 8635 9441
5th Prize Rs.100/-
0469 0751 2482 3181 3305 3702 7361
7519 8351 9628
6th Prize Rs.50/-
0075 1407 2782 3757 5278 6971 8867
0172 1411 2858 3921 5533 7011 8903
0215 1442 2920 4053 5658 7190 8943
0439 1471 2922 4195 5708 7406 9347
0520 1563 3033 4269 5771 7442 9677
0656 1644 3050 4277 5858 7474 9702
0724 2071 3135 4312 5873 7475 9784
0746 2182 3167 4350 5916 7481 9785
0958 2262 3363 4402 5938 7817 9890
0965 2351 3508 4412 5968 7826 9936
1016 2365 3537 4506 5973 8019
1042 2427 3557 4780 6142 8423
1126 2436 3654 4862 6674 8815
1227 2508 3707 4864 6772 8817
1382 2708 3738 5043 6898 8855

### స్వలింగ వివాహాల అంశం చట్టసభలకే వదిలేయండి: కేంద్రం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లను కేంద్ర ప్రభుత్వం మరోసారి వ్యతిరేకించింది. ఈ పిటిషన్ల విచారణ అర్హతను ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. తమను తాము ఉన్నత నాగరికులుగా భావించుకునే కొందరు,వారి అభిప్రాయాలను సమాజం ఆమోదించాలనే ఉద్దేశంతో ఈ పిటిషన్లు వేశారని కేంద్రం అభిప్రాయపడింది. ఇలాంటి బంధాలను ప్రస్తుతమున్న వివాహ వ్యవస్థతో సమానంగా పరిగణిస్తే అది ప్రతి పౌరుడిపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని కేంద్రం అభిప్రాయపడింది. అంతేకాకుండా వివాహాలను గుర్తించడం పూర్తిగా చట్టపరమైన అంశమని, దీనికి కోర్టులు దూరంగా ఉండాలని కోరింది. వివాహం చట్టబద్ధత అనేది ఒక సామాజిక-చట్టపరమైన వ్యవస్థ. రాజ్యాంగం ప్రకారం, దీన్ని చట్టసభలు సృష్టించాయి.




సోమవారం న్యూఢిల్లీలో ప్రపంచ బుద్ధిస్ట్ సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తదితరులు

## నేడు కడపకు చంద్రబాబు

### జోన్ 5 సదస్సుకు హాజరు

**కడప, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మంగళవారం కడపకు రానున్నారు. కడప నగరంలోని పుత్తా ఎస్టేట్ నందు జరిగే ఆ పార్టీ జోన్-5 సదస్సులో ఆయన పాల్గొననున్నారు. జోన్-5 పరిధిలోని 35 అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులు, ముఖ్యనేతలు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసుల రెడ్డి, కమలాపురం, కడప ఇన్‌చార్జీలు పుత్తా నరసింహారెడ్డి, అమీర్ బాబు ఇతర ఆ పార్టీ నేతలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ సదస్సు అనంతరం చంద్రబాబు కడపలోని అమీన్‌పీర్ దర్గాను సందర్శించి అక్కడే ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొంటారు. అనంతరం రాత్రి బద్వేలులో బసచేసి మరుసటి రోజు ప్రకాశం జిల్లాకు వెళ్ళనున్నారు.

## 'ప్రజాస్వామిక వ్యవస్థలో భారత రాజ్యాంగానికి తూట్లు'

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామిక వ్యవస్థలో భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చుతున్నామంటూ ప్రగల్భాలు పలికే నేతలు ఆత్మవంచకులని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు.మహాత్మాగాంధీ సమస్త జన సంక్షేమాన్ని కాంక్షించారన్నారు.వారి ఆశయాలకు ప్రస్తుత రాజకీయ నేతలు.పాలకులు ఉద్దేశపూర్తిగా తిలోదకాలు ఇచ్చి, వారి బొమ్మలతో ప్రజలను ఆకట్టుకునే రాజకీ ఆటగాళ్ళ మారిరిగా మారారన్నారు. రాహుల్‌గాంధీ,పార్లమెంట్‌లో ప్రజలిని ప్రశ్నిస్తే ఏకంగా ఆయన ఎంపీ అర్హత వేసారన్నారు.విజయవాడ హోటల్ ఐలాపురంలో గాంధీ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ ఆర్‌ఆర్ గాంధీ నాగరాజ్ మాట్లాడుతూ దేశంలో గాంధీ సిద్ధాంతాలకు,అంబేద్కర్ కల్పించిన హక్కులపై కుటిల నీతి కుట్రమున్నతున్నప్పుడు ప్రజాస్వామ్యవాదులు ఏకంగా కావాలన్నారు,చీకటి నుంచి వెలుగుకు అని గాంధీ అంటే,మోదీ వెలుగు నుంచి చీకట్లో అంటున్నారన్నారు.వామపక్ష, ప్రజాతంత్ర,దళిత,బహుజనులు సంఘటితంగా ఉద్యమించాలన్నారు.

కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు,మాట్లాడుతూ సమ స్వాత్మక విధానాలపై విశ్లేషణ, అభిప్రాయం పటిష్టంగా ఉండాలన్నారు. యువతకు,ఇతర ఆసక్తి కలిగిన వారిలో ప్రాచీన చిత్రకళల్లో మంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.విజయవాడ రాజధాని ప్రాంతంలోని వారికి ఈ శిక్షణ ఏర్పాటు చేసామన్నారు.అయితే ఆసక్తి వున్న ఇతర ప్రాంతాలకు చెందిన వారైత తమ వ్యక్తిగత శ్రద్ధను బట్టి శిక్షణ తీసుకోవచ్చని తెలిపారు.విజయవాడ మెగల్‌రాజ్‌పురంలోని కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ, అమరావతి ప్రాంగణంలో గాంధీ ట్రస్టు మహిళా అధ్యక్షురాలు ఆర్ఎన్ శివరంజని.ట్రస్టు అధ్యక్షురాలు బాపతి భారతీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు షురూ..

### భక్తులకు ఈ సారి కొత్త రూల్స్!

**శ్రీనగర్, ఏప్రిల్ 17:** అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనే భక్తుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. జమ్మూకశ్మీర్‌లో జులై 1 నుంచి ఆగస్టు 31వరకు 62 రోజులపాటు ఈ యాత్ర సాగనుంది. అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ట్రాక్, గాందర్బల్ జిల్లాలోని బాల్టాల్ ట్రాక్‌లకు సోమవారమే రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా భక్తులు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 542 బ్యాంకు శాఖల్లో రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఎస్‌బ్యాంకు, ఎస్‌బిఐ బ్యాంకులు ఈ సేవలు అందిస్తున్నాయి. అయితే అధికారులు ఈ యేడాది రిజిస్ట్రేషన్‌లో కొత్త రూల్‌ను తీసుకొచ్చారు. యాత్రలో పాల్గొనబోయే భక్తులు కచ్చితంగా ఆధార్‌తో రిజిస్ట్రేషన్ చేయించి వేలిముద్ర స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఈ యాత్రకు సంబంధించి జారీచేసిన మార్గదర్శకాలు.. 13-70యేళ్ల భక్తులే ఈ యాత్రలో పాల్గొనేందుకు అర్హులు. అందుకూ కచ్చితంగా ఆరోగ్య ధ్రువ పత్రాన్ని పొందుపర్చాలి. ఆరు వారాలకు పైబడిన గర్భిణీలు యాత్రలో పాల్గొనడానికి అనుమతి లేదు.అమర్‌నాథ్ గుహలోని శివలింగాన్ని దర్శించుకునేందుకు ఏటా లక్షలాది మంది భక్తులు దేశ నలుమూల నుంచి తరలివెళ్తుంటారు. ఈ నేపథ్యంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రాణహాని

>> పడుతుందని ఆ సమయంలో చెప్పి ప్రస్తుతం జైలులో ఉన్న నిందితులందరూ ఈనాడు ఎందుకు విమర్శిస్తున్నారో తెలపాలన్నారు. తన వరకు వచ్చే సరికి అవినాష్‌రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని వీరి వద్ద నుంచి తనకు ప్రాణ హాని ఉందని దస్తగిరి తెలిపారు. నా ప్రాణానికి ఏమి జరిగినా వీరందరూ బాధ్యత వహించాలని దస్తగిరి ఈ సందర్భంగా తెలిపారు.

### వారం - వర్జ్యం

18-4-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తె అశ్వని
త్రయోదశి మ.12-45; ఉత్తరాభాద్ర రా.12-37
వర్జ్యం ఉ.10-55 ల 12-26
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. మానసిక సంఘర్షణకు లోనవుతారు.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆకస్మిక ధన యోగం.

**మిథునం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఉద్యోగులకు పని వత్తిడి ఉంటుంది.

**కర్కాటకం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి.శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి యథాతథంగా ఉంటుంది.

**తుల:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. విద్యార్థులకు విజయం.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగంలో ప్రతికూలతలుంటాయి. వృథా ఖర్చులను నియంత్రించడం మంచిది.

**మకరం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి అవుతాయి.

**కుంభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.

**మీనం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగులు సంయమనంతో వ్యవహరించడం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## 18వేల కోట్లు దాటిన ద.మ.రైల్వే ఆదాయం

>> రుల అవసరాలను పరిష్కరించడానికి జోన్ విభిన్నమైన కార్యక్రమాలను చేపట్టింది. దీని ఫలితంగా కొత్తగా రైల్వేల ద్వారా రవాణా చేసేందుకు వినియోగదారులు మొగ్గుచూపడం జరిగింది. దీని ఫలితంగా దక్షిణ మధ్య రైల్వే 131.854 మిలియన్ టన్నుల అత్యుత్తమ సరుకు రవాణా, రూ.13,051.10 కోట్ల అత్యుత్తమ సరుకు రవాణా ఆదాయాన్ని సాధించింది. మునుపటి అత్యుత్తమ పనితీరు 2018-19లో సాధించబడింది. ఇందులో సరుకు రవాణా, ఆదాయం వరుసగా 122.5 మిలియన్ టన్నులు, రూ.10,954.69 కోట్లు. ప్రయాణికుల రైళ్ల విభాగంలో, దక్షిణ మధ్య రైల్వే తన పరిధిలో 100 శాతం మెయిన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి ప్రవేశ పెట్టిన మొదటి రైల్వేగా నిలిచింది. ప్రత్యేక రైళ్లను నిరంతరం ప్రవేశ పెట్టడం, డిమాండ్ ఉన్న రైళ్లలో తాత్కాలిక, శాశ్వత కోచ్‌ల పెంపుదల, రోజువారీ ప్రాతిపదికన అదనపు కోచ్‌లను జోడించడం వంటి చర్యల వలన దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల రవాణాల్లో అత్యుత్తమ ఆదాయాన్ని సాధజంచడంలో దోహదపడింది. రూ.2022-23లో 5,140.70 కోట్లు (గతంలో 2018-19లో అత్యుత్తమ రూ.4089.78 కోట్లకు పోల్చితే ).ప్రయాణికుల విషయానికొస్తే.. 2021-22లో 127.4 మిలియన్లతో పోలిస్తే 2022-23లో 255-59 మిలియన్ల మంది ప్రయాణికులు దక్షిణ మధ్య రైల్వే ద్వారా ప్రయాణించారు. ట్రాక్ జోడింపు పరంగా, సరైన ప్రణాళిక, వేగవంతమైన అమలు ఫలితంగా జోన్ తన రైలు నెట్‌వర్క్‌కు అత్యుత్తమంగా ట్రాక్‌ను జోడించగలిగింది. 2021-22లోమునుపటి అత్యుత్తమ 344 కిమీలతో పోలిస్తే 2022-23లో రికార్డు స్థాయిలో 384.42 కిమీలు జోడించబడ్డాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 50.015 కి.మీ. కొత్త లైన్లు జత చేయగా, 151.486 కి.మీ. డబుల్ లైన్, 182.915 కి.మీ. మూడో లైన్లు రైలు నెట్‌వర్క్‌కు జోడించబడ్డాయి. **విద్యుద్దీకరణ :** 2022-23లో దక్షిణ మధ్య రైల్వేలో రికార్డు స్థాయిలో 1,016.9 రూట్ కి.మీలు విద్యుదీకరణ చేయడంతో జోన్ విద్యుదీకరణలో మునుపెన్నడూ చూడని వేగవంతమైన అమలువలన. ఇది ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా జోన్ సాధించిన అత్యధిక విద్యుదీకరణ మాత్రమే కాదు, భారతీయ రైల్వేలో గత ఆర్థిక సంవత్సరంలో అన్ని జోన్లలో కెల్లా అత్యధిక విద్యుదీకరణ కూడా. ఇంకా, జోన్‌లో రికార్డు స్థాయిలో 1,743.42 రూట్ కి.మీలు రైలు ట్రాక్ గరిష్టంగా గంటకు 130 కి.మీ వేగంతో రైళ్లను నడిపేందుకు అప్‌గ్రేడ్ చేయబడింది. భారతీయ రైల్వేలో గత ఆర్థిక సంవత్సరంలో అన్ని జోన్లలోకెల్లా అత్యధికం ఇదే. రైలు నిర్వహణ యొక్క సామర్థ్యాన్ని, భద్రతను పెంచడానికి, దక్షిణమధ్య రైల్వే గత ఆర్థిక సంవత్సరంలో జోన్ చరిత్రలో అత్యధికంగా 66 ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టమ్‌లను కూడా ప్రారంభించింది. గత ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ పిఓహెచ్ అవుట్ టర్న్‌ని అందించిన వర్క్‌షాప్‌ల ద్వారా ప్యాసింజర్, ఫ్రైట్ విభాగాలు రెండింటిలోనూ జోన్ సాధించిన విజయానికి సహకారం లభించింది. లాలాగూడ, తిరుపతి వర్క్‌షాపులు 3,046 కోచ్‌లను సాధించగా, రాయనపాడు వర్క్‌షాపు 2022-23లో 6,300 వ్యాగన్‌ల పిఓహెచ్ అవుట్ టర్న్‌ను సాధజంచింది. 2019-20లో 2,966 కోచ్‌లతో అత్యుత్తమ పనితీరు కాగా, 2018-19లో 6,018 వ్యాగన్‌లు అవుట్ టర్న్ సాధించాయి. భారతీయ రైల్వేలలో మెటీరియల్ మేనేజ్‌మెంట్‌లో జోన్ అగ్రగామిగా కొనసాగుతోంది. ఇదే పంథాను కొనసాగిస్తూ, దక్షిణమధ్య రైల్వే స్క్రాప్ అమ్మకాలను రూ.2022-23లో 391 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జించింది. ఇది 2014-15లో రూ.354.83 కోట్లు మునుపటి కంటే అధికం.

# దాతల సహకారంతో తిరుమలలో మరిన్ని అతిధిగృహాలు!

## వేగవంతంగా జరుగుతున్న పునర్నిర్మాణం పనులు

**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలకు ప్రతిరోజూ దేశవిదేశాల నుండి వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతుండటంతో వసతి కల్పన మరింత మెరుగుపరచే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కూడా అందుకు తగ్గట్లు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే తిరుమలలో ఉన్న దాదాపు 7,400 గదులు,నాలుగు యాత్రికుల వసతి సముదాయాలతో కలిపి 40వేలమందికి వసతి కల్పించే వీలుంది. 85శాతం గదులు సామాన్యభక్తులకే కేటాయిస్తున్నారు. ఇంకా 2వేల గదులు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్‌చేసుకున్న యాత్రికులకు రోజువారీగా కేటాయిస్తున్నారు. ఈ వసతి కల్పన మరో 20వేలమందికి అదనంగా కల్పించాలనే యోచనతో పలు అతిధిగృహాలను పునర్నిర్మించేందుకు దాతల సహకారం తీసుకున్నారు. ఇప్పటికే తిరుమలలో మైహోమ్, ఆప్కాన్స్, కెవిఆర్ వంటి పారిశ్రామికవేత్తలు పునర్నిర్మించిన అతిధిగృహాలు ప్రారంభమయ్యాయి. తిరుమలలో నిర్మాణంలో ఉన్న ప్రతి అతిధిగృహం, విశ్రాంతి భవనంలో 12గదులకు తక్కువ లేకుండా నిర్మిస్తున్నారు. ఒక్కో అతిధిగృహంలో 50నుండి 60మంది వరకు యాత్రికులు బసచేసే దిశగా నిర్మాణాలు జరుగుతున్నాయి. పద్మావతి అతిధిగృహం విచారణ కార్యాలయం ప్రాంతంలో పునర్నిర్మాణ అతిధిగృహాలు పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ పనులన్నీ నెలాఖరుకూగాని, మే నెల 15లోపు పూర్తిచేసి తాత్కాలికంగా భక్తులకు అందు బాటులోకి తీసుకువచ్చే దిశగా అడుగులేస్తున్నారు. సామాన్యభక్తులకు గదులు అందుబాటులో ఉండే విధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యాచరణ చక్కగా ఉపయోగపడుతోంది.ఆ దిశగా టిటిడి కూడా కాటేజీ డొనేషన్ పథకంక్రింద దాతల నుంచి విరాళాలను, సహకారాన్ని కోరుతోంది. ఇటీవల తమిళనాడు చెన్నైకి చెందిన రియల్ ఎస్టేట్ సంస్థ జీస్క్వేర్ యాజమాన్యం భారీ మొత్తంలో 25.77కోట్ల రూపాయలతో హెచ్‌విడిసి కాటేజీల నిర్మాణం చేపట్టి, ఆ కాటేజీలను టిటిడికి అప్పగించనున్నారు. ఇక సామాన్యభక్తులకు నూతనంగా యాత్రికుల వసతి సముదాయం(పిఎసి)-5నిర్మాణం పనులు కూడా మొదలై 15వేలమంది వరకు భక్తులకు వసతిని అందుబాటులోకి తీసుకురానున్నారు. లక్షమందివరకు భక్తులు వెంకన్న దర్శనానికి రోజూ తిరుమలకు వస్తున్నారు. కొండపైకి వచ్చిన భక్తులందరికీ వసతికల్పించడం గతంలోనూ,ఇప్పుడు, రానున్న రోజుల్లో కష్టమే.ఉన్నంతలో భక్తులకు ఇబ్బందిలేని గదులను మరింత నిర్ణీత సమయంలోపే ఖాళీచేస్తే వెనుకవచ్చిన భక్తులకు కేటాయించే వీలుంటుంది. వసతి కల్పన విభాగంకు సంబంధించి ఆదాయపరంగా మార్చి 2022లో 19.79లక్షల రూపాయలు అద్దె గదుల ద్వారా ఆదాయం రాగా, 2023 మార్చినెలలో 22,55,750 రూపాయలు ఆదాయం చేకూరింది.



## ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కోనేందుకే శిక్షణలు

### ఎపిఎస్ఐ ఆర్‌డి డైరెక్టర్ జె.మురళి

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కోనేందుకే రాష్ట్రంలో ఉన్న ఆపదమిత్రలకు శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నామని విశ్రాంత ఐఎఎస్ అధికారి, రాష్ట్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డైరెక్టర్ జె.మురళీ అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని కాసా గార్డెన్ సమీపంలో ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రం(ఇటిసి)లో అనంతపురం, సత్యసాయిజిల్లా, నంద్యాల, కడప, అన్న మయ్య, ప్రకాశం జిల్లాలకు చెందిన 98మంది ఆపదమిత్రలకు శిక్షణా కార్యక్ర మాన్ని ఇస్తున్నారు.




ఆపదమిత్ర వాలంటీర్లకు అవగాహన కల్పిస్తున్న రాష్ట్ర డైరెక్టర్ మురళీ

చివరిరోజు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు ఇటిసి ప్రిన్సిపల్ ఎం.నాగపద్మజ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. చివరిరోజు శిక్షణ కార్యక్రమంలో ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్ర మంలో పలుసూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు వచ్చినపుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలో సమగ్రంగా వివరించారు. ప్రకృతి విపత్తులైన భూకంపాలు నుంచి భద్రత, కొండచరియలు విరిగిపడడం, వరదలు, సునామీలు, తుఫాన్లు, భారీ వర్షాలు పిడుగులు, వడగాడ్పులు, వడగాలులు, చలిగాలులు, రక్తస్రావనియంత్రణ, పాముకాటు మరియు జంతువుల నుంచి రక్షించడం, రోప్ రెస్క్యూ, అడవులలో మంటలను ఆర్పడం అణుధార్మిక ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా ప్రజల ప్రాణాలు కాపాడాలో తెలుసుకునేందుకు ప్రత్యేక పుస్తకాలైన 'ఆపదమిత్ర కరదీపికలను ఆవిష్కరించి పంపిణీచేశారు. విపత్తు అనేది ఒక్క కమ్యూనిటీ లేదా సమాజం యొక్క పనితీరుకు తీవ్రమైన అంతరాయం కలిగించడంతో పాటు పర్యావరణం, సమాజం, సామాన్య ప్రజలకు భౌతికంగా, ఆర్థికంగా నష్టం కలిగించడాన్ని విపత్తు అంటారని తెలిపారు. అంతర్జాతీయ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ మరియు రెడ్ క్రెసెంట్ సొసైటీస్ ప్రకారం హానికి ఎక్కువగురయ్యే వ్యక్తులపై ప్రమాదం తీవ్ర ప్రభావం చూపినపుడు విపత్తు అనేది సంభవిస్తుందన్నారు. రాష్ట్రంలో 5400మంది ఆపదమిత్రలకు శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తున్నామని ప్రతి బ్యాచ్‌కు 50మంది చొప్పున ఇప్పటికి 108 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ కార్యక్రమాల్లో ప్రతిరోజు ఉదయం 'హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్' కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని అప్పుడే మనసు ప్రశాంతంగా ఉండి శిక్షణా కార్యక్రమాలు అర్థమవుతాయన్నారు. 12రోజుల శిక్షణలో రెండు రోజుల పాటు క్షేత్రస్థాయి ప్రదర్శనలు ఉంటాయన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాలను ఆపదమిత్రలు వారివారి పరిధిలో ఏదైనా ప్రమాదాలు సంభవించినపుడు ఎన్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు చేయాల్సిన పనులను వివరించారు. ఈటిసి ప్రిన్సిపల్ ఎం.నాగపద్మజ మాట్లాడుతూ 12రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆపదమిత్రలకు పలు అంశాలపై శిక్షణ కార్యక్రమాలను ఇచ్చామన్నారు. తిరుపతి జిల్లా పరిధిలో ఉన్న ఎస్‌డిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఉంటారన్నారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ర క్తదాతలకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. నేడు ప్రమాదాల సమయంలో సకాలంలో రక్తం దొరక్క ఎంతో మంది మృతిచెందుతున్నారని ఇలా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటుచేసిన ఆపదమిత్రల ను అభినందించారు. అనంతరం డైరెక్టర్ మురళీని దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఈటిసి సిబ్బంది ఎం.విద్యారామ, వై.సమత మరియు రెడ్ క్రాస్ టెక్నిషియన్లు, ఇటిసి సిబ్బంది పాల్గొన్నారు.

## మృత్యుంజయునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్ర



మైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.కాగా సోమవారం స్వామి వారికి ప్రతిపాత్రమైనరోజు కాబట్టి ఉదయంనుంచి ఆలయంలో భక్తుల తాకిడి పెరిగింది. హరనామస్మరణతో పునీతమైంది. రాహుకాల సమయంలో భక్తులు అభిషేకాలకు నిరీక్షించారు.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకా భిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతిరోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.

# వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీదే విజయం

### రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న నేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం పెద్దారవీడు మండలం చట్లమీట్ట గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వేజగనన్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సచివాలయ కన్వీనర్లు గృహసారధులతో కలిసి ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.గృహ యజమానుల అనుమతితో తలుపులకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ వచ్చే నెల 7నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. రానున్న కాలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తమ పూర్తి మద్దతు తెలుపుతామంటూ ప్రజలు చెబుతున్నారని మంత్రి సురేష్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుల,మత, ప్రాంతీయ విభేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఆయనకు మనమంతా అండగా నిలవాలని అన్నారు. ప్రజల కోసం కష్టపడే వారిని ముఖ్యమంత్రిని చేసుకుంటే మేలు జరుగుతుందన్నారు. చంద్రబాబు ఒం టరిగా పోరాడలేక జగనన్నను ఎదుర్కొనే దమ్ము లేక ఇతర పార్టీలతో పొత్తుకు టిడిపి ప్రయత్నిస్తుందని అన్నారు. చంద్రబాబు తన జీవితంలో పొత్తులేకుండా ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లాడా అంటూ ప్రశ్నించారు గ్రామంలోని లబ్దిదారులతో మాట్లాడడానికి వెళ్ళగా వారు ఆత్మీయంగా స్వాగతం పలుకుతూ తమ కష్టాలను తీర్చిన జగనన్నకు ఓటు వేస్తామని తెలిపారు. అనంతరం



మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటిస్తున్న మంత్రి సురేష్

వారి ఫోన్ నుంచి నెంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి ఇం టికి స్టిక్కరును అంటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రచగొర్ల వెంకట సుశీల, పిచ్చయ్య యాదవ్, సర్పంచ్ ఏరువ అల్లూరమ్మ, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వరంరెడ్డి, ఎంపిటిసి గొదాపు సుబ్బమ్మ, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, నాగరాజు, మూల రమణారెడ్డి, ఎంపీటీసీ గొదాపు సుబ్బమ్మ సర్పంచ్‌లు వెంకటరెడ్డి, నాగరాజు, మూల రమణారెడ్డి, ఎంపీటీసీలు, కార్యకర్తలు, సచివాలయకన్వీనర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం

### సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేస్తాం

### గిట్టుబాటు ధరలను కల్పించి రైతులను ఆదుకుంటాం

### కర్నూలు జిల్లా పాదయాత్రలో లోకేష్



గుండ్లకొండలో క్రేన్ ద్వారా లోకేష్‌కు గజమాల వేస్తున్న దృశ్యం

**దేవనకొండ,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** వైసిపి నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. సోమవారం యువగళం పాదయాత్ర ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో మండలంలోని ఎంకె కొట్టాల గ్రామం నుండి గుండ్ల కొండ, గుడిమిరాళ్ల,బుర్రకుంట,వెంకటాపురం గ్రామాల మీదుగా పల్లెదొడ్డి గ్రామ సమీపాన రాత్రి బసస్థావరం వరకు సాగింది. ఆయా గ్రామాల్లో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు జననీరాజనం హోరెత్తింది. గుండ్లకొండ గ్రామంలో ఆ గ్రామ టిడిపి నాయకులు నీలకంఠం,రాందాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో క్రేన్ సాయంతో గజమాలను లోకేష్,కోట్ల సుజాతమ్మకు వేశారు. గుడిమిరాళ్ల గ్రామస్తులు హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా పి కోటకొండ వరకు పిల్ల కాలువల నిర్మాణాలను చేపట్టి సాగునీరు ఇవ్వాలని వినతిపత్రం ఆ గ్రామ నాయకుడు రమణారెడ్డి ఆధ్వర్యంలో సమర్పించారు. సబ్సీడీ ద్వారా గొర్రెల పెంపకదారులకు గొర్రెల యూనిట్లు,మందులు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన నారా లోకేష్ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేస్తామన్నారు. బుర్రకుంట గ్రామ సమీపంలో ఆలూరు నియోజకవర్గ పరిధిలోని రైతులతో ముఖాముఖీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ మండలాల రైతులు రైతాంగ సమస్యలను విన్నవించారు. ఆస్పరి,దేవనకొండ ప్రాంతాల రైతులు అధిక విస్తీర్ణంలో టమోటా పంటను సాగు చేస్తారని జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఆయా మండలాల రైతులు విన్నవించారు. అందుకు స్పందించిన ఆయన జ్యూస్ ఫ్యాక్టరీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. తెర్నేకల్ గ్రామ రైతు ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు చెల్లిస్తున్న వేతనాల్లో కోత విధించారని,హంద్రీనీవా పంట కాలువలు అసంపూర్తిగా ఉన్నాయని తక్షణమే వాటిని పూర్తి చేయించాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడంతో నిరుద్యోగులకు ఉపాధి లేక అవస్థలు పడుతున్నారన్నారు. పొట్లపాడు రైతు లక్ష్మన్న మాట్లాడుతూ ఉల్లి పంటకు గిట్టుబాటు ధర గత రెండేళ్లుగా లేకపోవడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని దీంతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. అందుకు స్పందించిన నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న వేదావతి,నగరడోన, హంద్రీనీవా,ఎల్ఎల్‌సి,ఆర్‌డిఎస్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులను ఆదుకుంటామన్నారు. గత నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి పరిశ్రమలు స్థాపించలేకపోయారని టిడిపి ప్రభుత్వం వస్తే కర్నూలు జిల్లాకు పరిశ్రమలు పెట్టడానికి పెద్దఎత్తున పెట్టుబడులు వ్యాపార వర్గాల నుండి తెప్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేసి పండ్ల తోటల పెంపకాన్ని రైతులతో చేపట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి ఎలాంటి చర్యలు గైకొనకపోవడంతో రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడోస్థానంలో,కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో ఉందన్నారు. మిగులు గోదావరి జలాలను రాయలసీమకు తరలిస్తామన్నారు. టిడిపి హయాంలో 72శాతం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయ్యాయని వైసిపి ప్రభుత్వంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ సబ్సీడీని వైసిపి ప్రభుత్వం ఎత్తేసిందని,సబ్సీడీ రైతు రథాలు,వ్యక్తిగత వ్యవసాయ స్ప్రేయర్లు,పనిముట్లు ఇవ్వడం లేదన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు ప్రతి ఇంటికి మంచినీటిని అందించే భాద్యత టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అదనంగా వైసిపి ప్రభుత్వం అప్పులు తెచ్చుకునేందుకు వారు ఏ విధంగా చెబితే ఆ విధంగా పాలన చేస్తుందని మీటర్లు బిగించడానికి వస్తే తిరుగుబాటు చేయాలని సూచించారు. పాలన అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబాబునాయుడు అని ఒక్కసారి అవకాశం ఇవ్వండని పదవిలోకి వచ్చిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అందుకే పాలన గాడి తప్పి పేద,మధ్య తరగతి ప్రజలపై ఆర్టీసి బస్సు చార్జీలు,కరెంటు చార్జీల రూపంలో పెనుభారం మోపడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ఆలూరు,మంత్రాలయం, ఆత్మకూరు టిడిపి ఇంచార్జ్‌లు కోట్ల సుజాతమ్మ, తిక్కారెడ్డి,ఏరాసు ప్రతాప్ రెడ్డి,ఎమ్మెల్సీ బిటి నాయుడు,టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, ఆలూరు టిడిపి మాజీ ఇంచార్‌జ్‌లు వీరభద్రగౌడ్, వైకుంఠం మల్లికార్జున చౌదరి,టిడిపి పారిశ్రామికవేత్త,మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్ ఆయన భార్య జ్యోతి,మసాల పద్మజ,ఆస్పరి మాజీ జడ్‌పిటిసి కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు,నాయకులు బడిగింజల రంగన్న, రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, వెంకటస్వామిగౌడ్, రాజశేఖర్‌గౌడ్, బండ్లయ్య,మాలిక్ భాషా,రాజాసాబ్,సర్పంచ్‌లు శేషిరెడ్డి,భాస్కర్, మహేశ్వర్‌రెడ్డి,ఎంపిటిసి తిమ్మప్ప, లక్ష్మన్న, రామాంజనేయులు, శివన్న,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇంటింటా సంక్షేమాల వెల్లువ

### ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేటలో ఉచిత అంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు వెల్లువెత్తుతున్నాయని, సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి దేశంలో ఏరాష్ట్రంలో ఎన్నడూ చేయని సంక్షేమ పథకాల విప్లవాన్ని సృష్టించారని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 7వ సచివాలయం పరిధిలోని కొత్తబంగారుపేటలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, ముఖ్యనాయకులతో కలిసి సోమవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ప్రభుత్వవిప్ ఉదయభాను పాల్గొన్నారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకంరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, అనుబంధ విభాగాల అధ్యక్షులు ముసిని రాజ్యలక్ష్మి, ఆవాల భవానీప్రసాదు, షేక్ మొహిద్దీన్, చారుగుండ్ల కొండ, సచివాలయ కన్వీనర్ షేక్ జాన్‌బాషా, సంగిశెట్టి రంగమ్మ, మార్కెట్ యార్డు డైరెక్టర్ గోలి రామేశ్వరి శ్రీను, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో లోకల్ ఉచిత అంబులెన్స్ ఐ సర్వీస్‌ను ఉదయభాను ప్రారంభించారు. బాల సైదా సేవా సమితి ఆధ్వర్యంలో డ్రిల్లింగ్ ఖాజా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితన అంబులెన్స్ సర్వీస్‌ను ఏర్పాటుచేయటం హర్షనీయమంటూ నిర్వాహకులను ఆయన అభినందించారు. కొత్తబంగారు పేటకు చెందిన కె వీరభద్రం, పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సిఎం జగన్మోహనరెడ్డి పరిపాలన పట్ల ఆకర్షితులై ఉదయభాను సమక్షంలో వైఎస్‌ఆర్‌సిపిలో చేరారు. కొత్త బంగారుపేట నివాశితులు నివాసాల వద్ద విపరీతంగా పెరిగిపోయిన కంపచెట్ల సమస్య గురించి విన్నవించగా అప్పటికప్పుడే జెసిబిని రప్పించి కంపచెట్ల తొలగింపు పనులు ప్రారంభించారు.



## వివేకా హత్యలో దోషులెవరున్నా శిక్షించాల్సిందే!

### 2024 ఎన్నికల తరువాత చంద్రబాబు, లోకేష్ తోకలు కట్‌చేస్తాం

### వార్డుకౌన్సిలర్‌గా గెలిచి లోకేష్ విమర్శలు చేయాలి

### మాచర్ల ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఎంపి,మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యను రాజకీయం చేయడం బాధాకరమని, ఆయన హత్యలో దోషులు ఎవరున్నా శిక్షించాల్సిందేనని మాచర్ల వైసిపి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసుపై సిబిఐ దర్యాప్తు జరుగుతుండగానే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. 2024 ఎన్నికల తరువాత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ తోకలు కట్‌చేస్తామని పిన్నెల్లి హెచ్చరించారు. వార్డుకౌన్సిలర్‌గా గెలిచి ఆ తరువాత 151 సీట్లు గెలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపై లోకేష్ విమర్శలు చేయాలని ఆయన విరుచుకుపడ్డారు. చంద్రబాబుకు వయసైపోయిందని ఎద్దేవా చేశారు. ఆయన కారణంగానే రాష్ట్రానికి రాజధాని సమస్య వచ్చిందని విమర్శించారు. పల్నాడులో రాజకీయాలు ఎప్పుడూ వేడిగానే ఉంటాయని, వచ్చే ఎన్నికల్లో పల్నాడులోని 7స్థానాలను వైసిపి కైవసం చేసుకుంటుందని పిన్నెల్లి ధీమా వ్యక్తం చేశారు. 2024లో తిరిగి వైసిపిదే అధికారమన్నారు. టిటిడిఇఒగా ధర్మారెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత దళారీవ్యవస్థకు చెక్‌పడిందన్నారు. పైరవీలు చేసేవారే లేరన్నారు. సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిచ్చేలా టిటిడి నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. అటు సామాన్యులకు ఇటు విఐపిలకు ఇబ్బంది లేకుండా ధర్మారెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. సోమవారంఉదయం అనుచరులతో కలసి మాచర్లఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి శ్రీవారి ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 500 సంవత్సరాలైనా భావితరాలకు తాళపత్ర గ్రంధాలు భద్రపరచాలి

### వేదవిశ్వవిద్యాలయంలో ప్రత్యేక భవనం: ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో భద్రపరచిన ఎంతో విలువైన,విశిష్టత ఉన్న తాళపత్ర గ్రంధాలను భావితరాలకుఅందించే దిశగా 500 ఏళ్ళ వరకు సురక్షితంగా ఉం డేలా భద్రపరచాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు. టిటిడి ఆధ్వ ర్యంలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో ఇందుకు ప్రత్యేకంగా ఒక గదిని నిర్మించాలని సూచించారు. తాళపత్ర గ్రంధాలను భద్రపరచడానికి జీవన్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో దీన్ని ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం తిరు పతిలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో మ్యాన్‌స్క్రిప్ట్‌ప్రాజెక్టు ప్రగతిపై ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు. టిటిడి జెఇఒ సదాభార్గవి, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి,సనాతన జీవనట్రస్ట్‌అధ్యక్షుడు శశిధర్, మ్యాన్‌స్క్రిప్ట్‌ప్రాజెక్టు డిప్యూటీ ఇఒ విజయలక్ష్మి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్ సమీక్షలో పాల్గొన్నారు. టిటిడిఆధ్వర్యంలో నడుస్తున్న మ్యాన్‌స్క్రిప్ట్ ప్రాజెక్టులో స్కాన్‌చేసిన తాళపత్ర గ్రంధాలు 500 ఏళ్ళు గడిచినా చెక్కుచెదరని విధంగా భద్రపరచాలని,అందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని అధికారులకు ఇఒ సూచించారు. తాళపత్ర గ్రంధాలను భద్రపరచడం, గ్రంధీకరణచేయడం లాంటి పనుల్లో వారి సహకారం తీసుకోవాలన్నారు. పురావస్తుశాఖ, ఎస్వీయూనివర్సిటీ, జాతీయ సంస్కృత యూనివర్సిటీల నుంచి తెచ్చిన వేలాది తాళపత్ర గ్రంధాల ను స్కాన్‌చేసి వాటిని స్కాలర్స్‌ద్వారా గ్రంధీకరణ చేయాలన్నారు. ఇందులో సమాజానికి బాగా ఉపయోగపడే వాటిని ఎంపికచేసి పుస్తకరూపంలో అందు బాటులోకి తేవాలని ధర్మారెడ్డి సూచించారు. తాళపత్ర గ్రంధాలలకు సంబం ధించిన వివరణాత్మక క్యాటలాగ్స్ తయారుచేయాలన్నారు. స్కాన్‌చేసిన తాళపత్ర గ్రంధాలను మరింత సురక్షితం చేయాలన్నారు. వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి ఇకపై ఈ ప్రాజెక్టుకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు.

## సురక్షిత ప్రయాణానికే ప్రాధాన్యం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లో దట్టమైన అటవీప్రాంతాన్ని విడదీసి 18కిలోమీటర్లు పొడవునా సుమారు నాలుగుదశాబ్దాల క్రిందట నిర్మించిన తిరుమల రెండోఘాట్‌పై యాత్రికుల సురక్షిత ప్రయాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఘాట్‌లో తిరుపతి నుంచి తిరుమలకు చేరుకోవడానికి చాలావరకు ప్రమాదకర మలుపులు, పూర్తిగా కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా,యాత్రికులు వాహనాల్లో కొండపైకి చేరుకునేసమయంలో ఎలాంటి అవాంతరాలు కలగకుండా అవసరమైన చోట్ల ఘాట్‌కు ఆనుకునేవున్న కొండలను తవ్వి చిన్నచిన్న బండరాళ్ళను తొలగించే పనులు మొదలుపెట్టారు. ఆ స్థానంలో కాంక్రీట్‌తో బండరాళ్ళతో గోడలను పటిష్టంగా నిర్మించనున్నారు. వాటిపై అవసరమైతేమళ్ళీ ఇనుపకంచెను ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకుంటారు. 2014 సంవత్సరంలో, ఆ తరువాత 2021 నవంబర్- డిసెంబర్‌నెలల్లో భారీ వరదలతో శేషాచలంలో వరదనీటి ఉధృతికి తిరుమల కొండలపై నుంచి వరదనీటి ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి రెండోఘాట్ పూర్తిగా దెబ్బతింది. పెద్దపెద్ద కొండచరియలు విరిగిపడి రక్షణగోడలు ధ్వంసమయ్యాయి. వారంరోజులు పాటు ఏకంగా రెండోఘాట్‌ను మూసివేసి, మొదట 'ఘాట్‌లోనే వాహనాల రాకపోకలు సాగించాయి. ఈ కారణంగా అప్పట్లోనే ఘాట్‌లో ప్రయాణం ప్రమాదకరమని చెన్నై ఐఐటి నిపుణులతోబాటు జెఎన్‌టియు ,కేరళ ఇంజనీరింగ్ బృందం ఘాట్‌రోడ్లను పరిశీలించింది. వర్షాలకు కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆ చోట్ల చెట్లు,బండరాళ్ళను తొలగించి ధృడమైన రాతికట్టడం నిర్మించాలని సూచించారు.ఇందుకు రెండోఘాట్‌లో సుమారు 10కోట్ల రూపాయల వ్యయంతో ఆర్‌సిసి క్రాష్‌బారియర్స్,సిసికెడ్స్‌వాల్స్ పటిష్టంగా నిర్మించే అదనపు పనులు మొదలుపెట్టారు. తిరుమలకు రెండవ ఘాట్‌రోడ్డుపై ప్రయాణం సురక్షితంగా ఉండేలా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు అభివృద్ధి పనులు మొదలుపెట్టింది.ప్రస్తుతం వేసవికాలం కావడంతో ఈ పనులు త్వరగా పూర్తిచేసే వీలు కలుగుతుంది. ఇప్పటికే తిరుమలకు ఉన్న లింకురోడ్డు నుండి జిఎన్‌సి వరకు పూర్తిగా ఘాట్‌లో కొండచరియలు పడకుండా రక్షణగోడలు, ఇనుపకంచెలు వేశారు. ఇంకా మిగిలిన కొన్ని ప్రమాదకర చోట్ల రెండోఘాట్‌లో భక్తుల ప్రయాణానికి వీలుగా వాహనాల భద్రతకు చర్యలు చేపట్టాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రాధాన్యతనిస్తున్నారు. ఘాట్‌రోడ్డుపై ప్రయాణానికి అడ్డంకులు కలగకుండా చూసేందుకు కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న చోట్ల ముందుచూపుతోనే జాగ్రత్తపడుతున్నారు. తుఫాన్‌ల కారణంగా, రుతుపవనాలు ప్రభావంతో ,ప్రకృతి వైపరీత్యాలు తలెత్తినా ఘాట్‌లో రక్షణ గోడల నిర్మాణం, సైడ్‌కాలువల పటిష్టం చేసే పనులు మొదలుపెట్టారు. ఈ అభివృద్ధి పనుల్లో ఘాట్‌లో 20కిలో మీటర్లు వేగం మించరాదని సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు.



వార్త

పొగడ్తలకు పొంగిపోయేవాడు
అవమానాలకు సులభంగా
కుంగిపోతాడు.

-బార్బడోస్ అడ్వకేట్

# ముప్పుతెస్తున్న కల్తీ మందులు!


జనారోగ్యమే జాతి మహాభాగ్యం. ఆ ఆశయం, లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా, ఇప్పటివరకు ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా ఆశించిన ఫలితాలు చేకూర లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందనిచెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఈనాటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే చెబుతున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టేఖర్చులో దాదాపు డెబ్బైశాతం పైగా వైద్యం ఖర్చులకే వెచ్చిస్తున్నారు. మందుల్లో నాసి రకం, నకిలీ జనారోగ్యాన్ని పతనాంచుకు తీసుకోవడమే కాక ఆర్థికంగా కోలుకోలేకుండా చేస్తున్నాయి. నకిలీ, నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతు న్నాయి. భారత్‌లో ఈ నకిలీ మందుల వ్యాపారం విలువ దాదాపు ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా ఉండొచ్చని అంచనా. నకిలీ మందులు యేటా అమ్మకాల్లో ఇరవై శాతం ఉండవచ్చునని ఏనాడో 'అసోచామ్' వెల్లడించింది. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న నకిలీ మందులు మార్కెట్లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఒకసారి ముంబాయి లోని ఒక ఆస్పత్రిలో 'మానిటాల్' అనే మెదడువాపు వ్యాధికివాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పద్నా లుగు మంది మరణించారు. అప్పుడు దేశంలో పెద్దఎత్తున నిరసనలు ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను విచారణకు నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలుకొని దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను అన్నిం టిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను, సిఫార్సులను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. వాస్తవంగా చూస్తే మందుల ఉత్పత్తుల్లో, చికిత్సలో భారతదేశం ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చుకున్నదనే చెప్పొచ్చు. కానీ అదే సమయంలో ఈ నకిలీ, నాసిరకం మందుల ఉత్పత్తులు చేయడమేకాక విదేశాలకు ఎగుమ తులు చేస్తుండడంతో దేశప్రతిష్టకు కూడా దెబ్బతగులు తున్నది. ఇటీవల తమిళనాడుకు చెందిన ఫార్మసీకంపెనీ ఒకటి ఎగుమతి చేసిన కంటిచుక్కల మందు కల్తీయో, లేక నాసిరకమో కావడంతో ఆ మందును కళ్లల్లో వేసు కున్నవారిలో ఒకరు మరణించగా, మరో యాభై నాలుగు మందికి కంటి సమస్యలు వచ్చి అందులో కొందరికి చూపుపోయింది. దీంతో అమెరికా ఆ మందును మార్కెట్ నుంచి ఉపసంహరించింది. గతయేడాది ఉజ్బె కిస్థాన్, గాంబియా దేశాల్లో భారతీయ కంపెనీలు విక్ర యించిన దగ్గుమందుల కారణంగా ఉజ్బెకిస్థాన్‌లో పంతొమ్మిది మంది, గాంబియాలో అరవైతొమ్మిది మంది చిన్నారులు మరణించారు. మృతుల్లో గాంబియా ఆరోగ్య శాఖామంత్రి సమీప బంధువులు కూడా ఉండడంతో చర్చకు దారితీసి చర్యలకు శ్రీకారం చుట్టారు. హర్యానాకు చెందిన ఒక ఫార్మాసుటికల్‌సంస్థ గాంబియాకు దగ్గు మందు ఎగుమతి చేయగా ఢిల్లీ సమీపంలో ఉన్న మరొక బయోటెక్ కంపెనీ ఉజ్బెకిస్థాన్‌లో అమ్ముకున్నది. ఈ రెండు మందుల్లో డైఇథలిన్ గ్లైకాల్, ఇథలిన్ గ్లైకాల్‌తో కలుషితమైనట్లు ఆ దేశాల పరిశోధనల్లో వెల్లడయింది. ఈకేసుకు సంబంధించి ఆ కంపెనీలకు చెందిన ముగ్గురు అధికారులను పోలీసులు అరెస్టు కూడాచేశారు. గాంబి యాకు దగ్గుమందు సరఫరాచేసిన ఫార్మసీకంపెనీ ఉత్ప త్తులను నిలిపివేయాలని ఆదేశించారు. ఆఫ్రికా దేశాలకు ఎగుమతి అవుతున్న జనరిక్ మందుల్లో సగానికిపైగా భారత్ నుంచే ఎగుమతి అవుతున్నాయి. ఆఫ్రికా మార్కెట్లో భారతీయ ఔషధాల నాణ్యత రానురాను ప్రశ్నార్థకం కావ డంతో పరిశ్రమకు రాబోయేరోజుల్లో దెబ్బతగిలే అవకాశం ఉన్నట్లు ఆరోగ్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆఫ్రికాలోనే కాదు అమెరికాలోనూ భారతీయ మందులను పదేపదే మార్కెట్ నుంచి ఉపసంహరిస్తున్నారు. పలు చర్మవ్యాధుల నియంత్రణకు వాడే ఆయింట్‌మెంట్‌ను అమెరికా ఇటీవల ఉపసంహరించింది. మధ్యప్రదేశ్‌లో తయారవుతున్న ఈ మందులు అంత ప్రభావవంతమైనవి కావని, అమెరికా ఆహార ఔషధ నియంత్రణ సంస్థ నిర్ధారించింది. క్షయ చికిత్సకు వాడే రిఫాంపిన్ మందులో మలినాలున్నాయంటూ మొన్న జనవరిలో పదహారువేలకు పైగా సీసాలను వెనక్కి తీసుకోవాల్సినపరిస్థితి ఏర్పడింది. చివరకు మధుమేహం నియంత్రణకు వినియోగించే మం దుల్లో నకిలీవి ఉన్నాయని బయటపడడంతో ఆ కంపెనీ అంగీకరించి యాభైకోట్లడాలర్లు నష్టపరిహారం చెల్లించేం దుకు అమెరికా న్యాయశాఖతో ఒప్పందం కుదుర్చుకు న్నది. ఇటీవల కాలంలో దేశంలో అనేక ప్రాంతాల్లో నకిలీ, నాసిరకం మందులు భారీఎత్తున పట్టుబడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. అయినా ఈ వ్యాపారం ఆగడం లేదు. నకిలీ మందులవల్ల కలిగే దుష్ప్రభావాల గురించి జబ్బు తగ్గకపోగా వైద్యుల వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక రోగులు మళ్లీ పరీక్షల మీదపరీక్షలు చేయించుకుంటూ ఇతర మందులతో ప్రయో గాలు చేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్యఆరోగ్య విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందుచూపు లేకపోవడంతో ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ప్రజలఆరోగ్యం, ప్రాణా లతో చెలగాటమాడుతున్న ఈ నకిలీ, నాసిరకం మందుల వ్యాపారంపై ఉక్కుపాదం మోపాల్సిన సమయమిది.

పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలిచే ఆనందం మరొకటి లేదు.



రవీంద్రనాథ్ ఠాగూర్

ఒకరిని పొగడటానికి ముందు ఆ పొగడ్తకు అతను అర్హుడో కాదో తెలుసుకోవాలి.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### కట్టిన పన్నులు తిరిగిస్తారా?

పథకాల డబ్బులు తిరిగిస్తే రోడ్లు బాగు చేస్తామని చింతలపూడి శాసనసభ్యులు ఎలీజా గారు తేల్చి చెప్పారు. మరి రాష్ట్ర ప్రజ లందరూ కడుతున్న పన్నులుమాటేమిటి? పథకాలు ఇస్తున్నది కొంత మందికే కదా? గత ప్రభుత్వంలో కూడా సంక్షేమ పథ కాలు అమలు జరిగాయి. అప్పుడు రోడ్ల పరిస్థితి ఇంత దయ నీయంగా లేదు. అధికార పార్టీ నేతలు దురహంకారంతో తమ చేతకాని తనాన్ని బయట పెట్టుకుంటున్నారు. ప్రజలు ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చారు. ప్రజలు పన్నులు కడుతుంటే పథకాలు అమలు చేయగలుగుతున్నారు. వారి భాషలో చెప్పా లంటే ఎవడబ్బ సొమ్ము ఇస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తే మొహం ఎక్కడ పెట్టుకుంటారు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### మంత్రి తీరు బాధ్యతారాహిత్యం!

ఎండిపోతున్న పంటలకు నీరు అడిగితే రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు రైతులను పంటలు వేసుకోమని చెప్పలేదని చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. రైతులు పంటలు వేసే తరుణంలో జలాశయాల్లో పూర్తిస్థాయిలో నీటి మట్టాలు ఉన్నాయి. నీరంతా విద్యుత్ ఉత్పత్తికి వినియోగించి రైతుల నోట్లో మట్టి కొట్టారు. పోనీ రైతులను పంటలు వేసుకో వద్దని చెప్పారా? గత ప్రభుత్వం ఇలాంటి సమస్య వచ్చిన సందర్భంలో పక్క రాష్ట్రం వారిని ఒప్పించి నీటిని అందించిన సందర్భాలు ఉన్నాయి. చేతగాని వారి మాటలతో రైతులను మరింత క్షోభకు గురి చేయడం ఈ పాలకులకే చెల్లింది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఇతిహాసాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి

ఇటీవల కాలంలో మనదేశంలో ప్రజల్లో పాపభీతి, దైవభక్తి లేకుండా తిరుగుతున్నారు. ప్రజల్లో నేరశాతం పెరగడానికి ఇదొక కారణం. మన ప్రాచీన భారతావని కర్మసిద్ధాంతముతో ముడి వేసుకున్నది. పురాణాలు, ఇతిహాసాలు మనదేశ ఔన త్యాన్ని పెంపొందింప చేస్తున్నాయి. మన పౌరులకు బాల్యం నుంచే ఉన్నత విలువలు నేర్పవలసిన అవసరం ప్రభుత్వాలకు ఉంది. మన తెలుగు పాఠ్యాంశాలలో మహాభారత, రామాయణ గాధలకు సంబంధించిన పాఠ్యాంశాలను చేర్చాలి. అలాగే యోగి వేమన నీతి పద్యాలను విధిగా బోధించాలి. యువతను సన్మార్గంలో ప్రయాణింపచేసినప్పుడే మనదేశం అభివృద్ధి చెందు తుంది. కావున పాలకులు వీలైనంత వరకు పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టి అమలు చేయాలి.

-సరికొండ రవిప్రకాశ్ రాజు, సూర్యాపేట జిల్లా

### మొదటికే మోసం!

లోకేష్ వ్యాఖ్యలపై అధికార వైకాపాకుచెందిన సోషల్ మీడియా కార్యకర్తలు మార్ఫింగ్ చేసిన వీడియోలు ప్రచారం చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన తెలుగుదేశం పార్టీ వారు అసలు వీడియో ని ప్రసార మాధ్యమాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతున్నారు. లోకేష్, జగన్మోహన్‌రెడ్డి దళితులకు చేసింది ఏమీ లేదని అంటే వైకాపా వాళ్ల లోకేష్ దళితులను కించపరిచినట్లు మార్ఫింగ్ చేసి ప్రచారం చేయడం దుర్మార్గం. గతంలో ఇలాంటి తప్పుడు ప్రచారాలతో లబ్ధిపొం దారు. కానీ ఇప్పుడు బెడిసి కొడుతుంది. ఇప్పుడు వైకాపా వాళ్ల నిజం చెప్పినా జనం నమ్మే పరిస్థితి లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### దళితులు సమిధలు!

రాష్ట్రంలో గత ఎన్నికల్లో దళితులంతా ఏకపక్షంగా వైకాపాకి ఓట్లువేసి వైకాపా అధికారంలోకి రావడానికి ఎంతగానో తోడ్ప డ్డారు. మరి వారికి ఒనగూరిన ప్రయోజనాలు ఏమీ లేకపోగా పలు విధాలవివక్షకు గురవుతున్నారు. మాస్క్ అడిగిన పాపానికి సుధాకరరావు ఉదంతం నుంచి కోడికత్తి శీను వరకు పాలకుల దుర్మార్గం బయటపడింది. అభిమానంతో కోడికత్తి డ్రామా ఆడితే బెయిల్ లభ్యంకాక నాలుగు సంవత్సరాలుగా జైల్లో మగ్గటం చూస్తున్నాం. ఇంకా ఆకేసును సాగదీయాలని కుయుక్తులు దేనికో సామాన్యులకు అర్థంకాదు. మరోవైపు ఓ దళిత డ్రైవరును హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అధికార పార్టీ నాయకునికి బెయిల్ లభ్యమవటం, భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలకడం చూశాం. వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో కూడా నిందితులు చట్టానికి దొరక్కుండా ఆడిన విన్యాసాలు చివరకు న్యాయస్థానం ఒత్తిడితో సిబిఐ దర్యాప్తు వేగవంతం చేసి అరెస్ట్‌చేస్తే మరల అరెస్ట్‌కు వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అసలు సిబిఐ దర్యాప్తుకుఅడుగడుగునా ఆటంకాలు కల్పించారు. ఏమి ఆశించి ఓట్లు వేశారు దళితులంతా ఓసారి సమీక్షించుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలి

వేసవి రద్దీ దృష్ట్యా ప్రధాన నగరాల మధ్య ప్రత్యేక రైళ్లు తిరిగే విధంగా ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం ఉంది. కానీ ఇవి కేవలం వారం రోజులముందు మాత్రమే రైల్వే అధికారులు ప్రకటిస్తున్న కారణంగా కొంత మందికి మాత్రమే తెలియడం వలన బెర్తులు పూర్తిగా నిండకుండానే ప్రయాణిస్తున్నాయి. కావున సంబంధిత అధికారులు నెల రోజుల ముందే ప్రత్యేక రైళ్ల వివరాలు ప్రకటించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉపాధ్యాయులు నూతన నైపుణ్యాలను ఒడిసిపట్టాలి!

**ఉపాధ్యాయులు తమ వృత్తి నిర్వహణలో వారికున్న జ్ఞానాన్ని, వారి బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవడం అనేది ప్రధానమైనది. ఉపాధ్యాయుల వృత్తినైపుణ్య ప్రతిభలు విద్యార్థులకు మెరుగైన బోధనను అందించడానికి, వారు లేవనెత్తు ప్రశ్నలకు, సబ్జెక్టుపరమైన సందేహాలను చాలా సులభంగా నివృత్తి చేయడానికి టీచర్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అనే అంశం ఒక ప్రధాన భూమిక వహిస్తుంది. ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నిరంతర విద్యార్థిగా కొంగ్రొత్త విషయాలను నేర్చుకోవడం, అధ్యయనం చేయడం, అవగాహన చేసుకోవడం, తద్వారా విద్యార్థి మేధో సంపత్తికి తోడ్పడు పదునైన విజ్ఞానాన్ని జోడించడం ఈ నూతన విద్యావిధాన ప్రధానాంశం.**

మల్లాడి శ్రీనగేష్

విద్యార్థులు 21వ శతాబ్దాన్ని అనుకరించేలా అవసరమైన సామర్థ్యాలను తదనుగుణమైన నైపుణ్యాలను పొందడా నికి పాఠశాలలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయ శిక్షణ నిర్వహించే గురువుల నైపుణ్యాలు తప్పక పెరగా లని, మారుతున్న కాలం, విద్యార్థుల అవసరాలు, ప్రపంచీకరణతో ఎదురొడ్డి పోరాడాల్సిన విద్యానైపుణ్యాల అవశ్యకతను గుర్తెరిగి ఉపాధ్యాయులు తమ బోధనా పటిమను పెంచుకోవాలన్నదేనూతన విద్యావిధానం ప్రధాన భూమిక. నూతన విద్యావిధానం ఉపాధ్యా యులను విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాల సాధనలో ప్రధాన కర్తగా అభివర్ణించింది. వారి వృత్తి విద్యానైపుణ్యాలను మెరుగుపరచి నిరంతర వృత్తి విద్యానైపుణ్యాల మెరుగుదల కోసం ప్రత్యేక సిపిడి (కంటిన్యూస్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్) అనగా నిరంతరం వృత్తి విద్యా శిక్షణల ద్వారా ఉపాధ్యాయులను ఒక పరిపూర్ణ నైపుణ్య వేత్తలుగా తయారుచేసి విద్యావ్యవస్థలో ఒక సమూలమైన సంస్క రణలు తీసుకురావడానికి 21వ శతాబ్దపు నైపుణ్యాలతో నాణ్యమైన విద్యా ఫలాలను అందరికీ అందించాలని నూతన విద్యావిధాన రూపకర్తలు, ప్రభుత్వం భావించి ఈ విధాన అమలుకు వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ ప్రక్రియలో ఉపాధ్యాయుల వృత్తి నైపు ణ్యాలను మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం 50 గంటల నిడివి గల నిరంతర వృత్తి విద్యా అభివృద్ధికి ఒక ప్రణాళిక ద్వారా ఎన్.సి.ఆర్.టి ద్వారా ప్రత్యేక శిక్షణలు అందించడానికి విద్యా విధానంలో వెలుసుబాటు కల్పించింది. ఈ విధానం ద్వారా ఉపా ధ్యాయుల్లో ఒక నూతన ఉత్సాహాన్ని నింపడానికి, అభ్యసనఅనేది నిరంతర ప్రక్రిగా అందరిలోనూ చొచ్చుకునేలా చేయడం కూడా సిపిడి ప్రధాన ఉద్దేశ్యం. 21వ శతాబ్దపు నైపుణ్యాలలో ప్రధానంగా వినూత్న బోధనా పద్ధతులు, కృత్యాధార బోధన, కళల ద్వారా, ఆటలు పాటలు, కథలు వల్లించడం వంటి వివిధ ప్రక్రియలను బోధనలో జోడించి విద్యార్థుల అవసరాలను, ఆసక్తిని స్థానికతను, ప్రాంతీయంగా ఉన్న సాంఘిక విషయాలను జోడించి బోధనా ప్రక్రియలుండాలని నూతన విద్యావిధానం నొక్కి వక్కాణించింది. అంతేగాక ఈ రంగాల ద్వారా విద్యాబోధన జరగడానికి ఉపా ధ్యాయులకు తగిన శిక్షణ, ఉపాధ్యాయులు అవసరాలను, ఆసక్తిని పరిశీలించి శిక్షణా కార్యక్రమాలు రూపొందించబడేలా విధాన కల్పన జరిగింది. ఈ దిశగా ఎన్.సి.ఆర్.టి ఒక ప్రత్యేక మార్గదర్శ కాన్ని తయారు చేసి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాలు ఈ మార్గదర్శకాల ద్వారా ఉపాధ్యాయులందరికీ బ్లెండెడ్ పద్ధతిలో అనగా ప్రత్యక్ష, ఆన్‌లైన్ పద్ధతుల ద్వారా నిరంతర శిక్షణా తరగతులను నిర్వహించి విద్యావ్యవస్థకు ఆయు వుపట్టు అయిన ఉపాధ్యాయులను అత్యంత శక్తివంతంగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం తలపెట్టింది. ఈ ప్రక్రియలో ప్రధానోపా ధ్యాయుల, సబ్జెక్టు సంబంధిత ఉపాధ్యాయులు అందరికీ ప్రత్యేక శిక్షణ తప్పనిసరి గనుక ప్రస్తుతం పిల్లలు ఎదుర్కొంటున్న అభ్య సనా సామర్థ్యలోపాలను సరిదిద్దడం రాబోవు విద్యాసంవత్సరానికి మరిన్ని వ్యూహాలతో ముందుకు సాగడానికి ఉపాధ్యాయులకు ఓ సువర్ణావకాశమని చెప్పొచ్చు. ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అనగా ఉపాధ్యాయులు తమ వృత్తి నిర్వహణలో వారికున్న జ్ఞానాన్ని, వారి బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవడం అనేది ప్రధానమైనది. ఉపా ధ్యాయుల వృత్తినైపుణ్య ప్రతిభలు విద్యార్థులకు మెరుగైన బోధ నను అందించడానికి, వారు లేవనెత్తు ప్రశ్నలకు, సబ్జెక్టుపరమైన సందేహాలను చాలా సులభంగా నివృత్తి చేయడానికి టీచర్ ప్రొఫె షనల్ డెవలప్మెంట్ అనే అంశంఒక ప్రధాన భూమిక వహిస్తుంది.



ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నిరంతర విద్యార్థిగా కొంగ్రొత్త విష యాలను నేర్చుకోవడం, అధ్యయనం చేయడం, అవగాహన చేసు కోవడం, తద్వారా విద్యార్థి మేధో సంపత్తికి తోడ్పడు పదునైన విజ్ఞానాన్ని జోడించడం ఈ నూతన విద్యావిధాన ప్రధానాంశం. అందుకే ఒకఅంశం ఉపాధ్యాయుల గురించి ఎప్పుడూ చాలామంది ప్రస్తావిస్తారు. 'నేను బోధించను నా విద్యార్థులను ఆలోచింపచేస్తా ను' అని ఉపాధ్యాయుల తమ బోధనాప్రక్రియలతో నిరూపించేలా ప్రయత్నించాలనేది ప్రధాన నినాదం. ఉపాధ్యాయ వృత్తి ఒక నోబెల్ వృత్తియని అందరికీ తెలుసు. ఎందుకనగా ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి పునాదులు వేస్తారు. నవసమాజ నిర్మాణానికి కావలసిన ప్రతిభాపాటవాలు కలిగిన భావితరాలను నిర్మించే విద్యార్థులను ఒక ఉపాధ్యాయుడే తయారు చేయగలరు. అందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమకుతాము తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఒక ప్రణాళిక ప్రకారం తమ బాధ్యతలను తాము నిర్వహిస్తూనే ప్రొఫెషనల్‌గా ఎదగడా నికినిర్విరామకృషి చేయాలి. తద్వారా తాను ఎదుగుతూ తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి వారు సాధించే విజయాలతో పొంగిపోవడం ఉత్తమ ఉపాధ్యాయుని సహజతత్వ మని అందరికీ విదితమే. ఉపాధ్యాయులు తమ వృత్తిలో పరిణతి సాధించాలంటే ప్రధానంగా విద్యార్థుల నేపథ్యాలను గ్రహించి ఆయా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించడానికి సరిపడు బోధనా పద్ధతులను సమీకరించుకోవడం తప్పనిసరి. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తాను ఉద్యోగ బాధ్యతలను నిర్వహించే ప్రాంతంలో అందరితో మంచి సత్సంబంధాలను ఏర్ప రచుకొని విద్యార్థుల కుటుంబ నేపథ్యాలను అవగాహన చేసుకోవా లి. తద్వారా తాను పనిచేయు ప్రాంత సాంఘిక పరిస్థితులను పూర్తిఅవగతం చేసుకో వడం, విద్యార్థుల నేపథ్యాలకనుగుణంగా తన బోధనా వ్యూహాలు రచించి అమలుచేయడానికి వెసులుబాటు కలుగుతుంది. ఎందుకనగా పాఠశాల యాజమాన్యం పాఠశాల నిర్వహణలో బహుళ పాత్రలను కనబరచి పనిచేయాల్సి ఉంటుంది. అనగా పాఠశాల నాణ్యమైన, సమ్మిళిత విద్యాలక్ష్యంతో ఉపాధ్యా యుడు తనబాధ్యతలను నిబద్ధతతో ఆయా పాత్రలను ఒకదానికొ కటి పరస్పరం అనుసంధానం చేసుకుంటూ పనిచేయాల్సిన సంద ర్భాలెన్నో గోచ రిస్తాయి. అంతేకాక పాఠశాల ప్రాంత ప్రజలతో, తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి చేయాల్సిన అవశ్యకత చాలాఉన్నది. అనగా అక్కడఉన్న సంస్కృతి, అలవాట్లు, భాష, ఆచారాలు, వారి సాంఘిక, ఆర్థిక నేపథ్యాలను అవగాహ నతో తన అనుభవాలను పోల్చుకుంటూ ఆ ప్రాంత ప్రజలతో, తల్లిదండ్రులతో మమేకమై వృత్తినిర్వహించాల్సి ఉంటుం ది. పాఠశాల అనేది సామాజికతను నేర్పించే ఒకసంస్థగా విద్యార్థు లకు పాఠ్యపుస్తక విషయాలే కాకుండా స్థానికతను నేర్పించే నేప థ్యంతో పాఠశాలఉపాధ్యాయుడు తోటివిద్యార్థులతో స్నేహపూర్వక వాతావరణంలో అభ్యసనను నిర్వహిస్తూ తమ పాఠశాలను ఓ స్థానిక సంస్కృతీ సారస్వత కేంద్రంగా రూపొందించడం ఓప్రధాన లక్ష్యమని చెప్పవచ్చు. ఈ దిశగా ఉపాధ్యాయులు తమవంతు కృషి తో అనేక పాఠశాలలను మెరుగుపరచడమే కాదు కరోనా లాంటి కష్ట సమయాల్లో కూడా తమ విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ ప్రాణాలు సైతం అడ్డుపెట్టి ఇంటింటికి తిరిగి విద్యార్థులకు చదువు ఆటంకం లేకుండా కృషిచేసిన గురువులెందరినో మనం ప్రత్యక్షంగా చూశాం, విన్నాం. ఈ దిశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అనే వ్యత్యాసంలేకుండా విద్యార్థులపట్ల ఎటువంటి వివక్ష లేకుండా విద్యార్థుల నేపథ్యాలను బట్టికొత్త నైపుణ్యాలను అలవరుచుకుంటూ విద్యార్థుల ప్రతిభాపాటవాలను, అభ్యసనాల సామర్థ్యాలను పెం పొందించడమేకాకుండా ఒక ఉత్తమ పౌరుడిగా ప్రతి విద్యార్థిని చక్కదిద్దడం నూతన విద్యావిధాన లక్ష్యంగా మనం వింటూనే ఉన్నాం. దీనికి ఉపాధ్యాయుడు తనవంతు ప్రయత్నాన్ని నిరంతర ప్రక్రియగా గుర్తించి తగినకృషి చేపట్టడం వలన నూతన విద్యా లక్ష్యాలు ఉపాధ్యాయుల నిరంతర వృత్తి నైపుణ్యాల ప్రణాళికలకు ఒకకొత్త ఊపిరి పోసినట్టవుతుంది. బాలలకు 21వ శతాబ్దపు నైపు ణ్యాలనుఅందించడంలో కృతకృత్యులు కావడానికిఈ ప్రక్రియలు ఓచక్కని తార్కాణమై ఎందరికో స్ఫూర్తిదాయకమవుతుంది. ●

# జలవనరులే ఆహార ఉత్పత్తి కేంద్రాలు!

బి.మధుసూదన్‌రెడ్డి

ప్రకృతికి సవినయ ప్రణతులు. ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులతోనే ప్రాణికోటి మనుగడ సుసాధ్యం అయింది. ఏమీ అడగకుండా అన్నీ అందుబాటులో ఉంచింది భూమాత. గాలి, నేల, నీరు అనే మూడు అత్యుత్తమ వనరు లను దేవతలుగా పూజించే సంస్కృతి మనది. నేలతల్లి, వాయు దేవుడు, గంగామాతలను ఆరాధిస్తూ మానవ జీవితాలు సుసం పన్నం అవుతున్నాయి. నీరు ప్రాణాధారమయింది. నీటి నిల్వల్లో సాగరాలు, సరస్సులు, చెరువులు, ఆనకట్టలు, భూగర్భజలాలు, ఉపరితల జలాలు, మంచు కొండలు, గ్లేసియర్లు, లాంటివి ప్రముఖంగా వస్తాయి. ఉపరితల జలనిధులు, భూగర్భజల సంపదలతోనే సకల జీవరాశులు మనుగడను సాగిస్తున్నాయన డంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. భూ ఉపరితల జలాలతో పాటు భూగర్భజల వనరులను కాపాడుకోవడానికి వేర్వేరు మార్గాలను అనుసరించాల్సి ఉంటుంది. ఉపరితల జల నిధులు పెరిగితే భూగర్భజలాలు సమృద్ధిగా లభిస్తాయనే విషయం మనకు తెలుసు. ఊరి చెరువు మత్తడి దునికితే ఆ ఊరి వ్యవ సాయ బావుల్లో భూగర్భజలవనరులు పొంగిపొర్లుతూ గ్రామ దేవత సస్యశ్యామలంగా హరిత తివాచీలను పరిచినట్లు ఆనం దాల విందును చేస్తుంది. కానీ నానాటికీ తరిగిపోతున్న ఉపరితల జలరాసులను కళ్లారా చూస్తున్న మానవ సమాజం తగుముందు జాగ్రత్తలను తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. పారిశుద్ధ్య వ్యవస్థలు, పరిశ్రమలు, వ్యవసాయం, పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ మార్పులకు భూగర్భ ఉపరితల జలాలు ఆధారమని తెలుసుకోవాలి. భూగర్భజలనిధులు తరిగిన కొలదీ నీటి కొరత, నీటి నాణ్యతకు తూట్లుపడటం జరుగుతున్నది. మే 2022లో నిర్వహించిన 'గ్రౌండ్ వాటర్ కీ టు ది సస్టేనబుల్ డెవలప్ మెంట్ గోల్స్' అనబడే అంతర్జాతీయ సదస్సుతోపాటు 08 డిసెంబరు 2022న జరిగిన 'యూఎన్-వాటర్ సమ్మిట్ ఆన్ గ్రౌండ్ వాటర్'తోపాటు మార్చి 23-24లో నిర్వహించిన యూఎన్ వాటర్ కాన్ఫరెన్స్ 2023 నేపథ్యంలో భూగర్భజల అంశానికి మరోసారి ప్రాధాన్యం సంతరించుకున్నది. ప్రపంచ దేశాల్లో భూగర్భజలాల మీద ఇండియా అత్యధికంగా ఆధారపడి ఉన్నది. 2017లో 248.69 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు అందుబాటులో ఉండగా, ఇండియాలో వాడబడే భూగర్భ నీటి



నిధుల్లో 89శాతం వ్యవసాయ రంగానికి, 9శాతం గృహ అవస రాలకు, రెండు శాతం పారిశ్రామిక అవసరాలకు వాడుతున్నాం. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు అంచనాల ప్రకారం వార్షికంగా అందుబాటులోఉండే భూగర్భజలాల్లో 70శాతం వరకు మాత్రమే వాడుకోవచ్చని నిర్ణయించారు. భారతదేశం 2004లో 58శాతం, 2017లో 63 శాతం వరకు భూగర్భజలాలను వినియోగించడం గమనించారు. దేశంలోని పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, చండీఘర్, హిమాచల్, తమిళనాడు, పుదుచ్చెరి రాష్ట్రాలుదాదాపు 70శాతం వరకు వాడడం జరిగింది. భారతంలోని 22 రాష్ట్రాలు యూటీల్లోని 534 జిల్లాల్లోని 202 జిల్లాలు దాదాపు 71నుంచి 385 శాతం వరకు వినియోగించుకోవడం మరింత భయానికి కారణమవుతున్నది. 2030నాటికి దేశంలోని అన్ని జిల్లాలు 70 శాతంవరకు మాత్రమే వాడుకునేలా చర్యలు తీసుకోవడం ప్రారం భమైంది. భూగర్భజలాలను అధికంగా తోడినప్పుడు జలంలో ప్రమాదకర ఫ్లోరైడ్, ఐరన్, లవణ ధర్మం, నైట్రేట్స్, ఆర్సెనిక్ పరిమాణాలు పెరిగి ప్రజారోగ్యం సంక్షోభంలో పడవచ్చని హెచ్చ రిస్తున్నారు. 2006లోనే 109 జిల్లాల్లో నైట్రేట్ సమస్యలను ఎదుర్కోగా నేడు 335 జిల్లాల నీటి నాణ్యతలు ప్రమాదపు అంచున నిలబడడం గమనించారు. ప్రస్తుత సెంట్రల్ వాటర్ కమిషన్‌తోపాటు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డులను ఏకంచేస్తూ భూగర్భ, ఉపరితల జలాల నియంత్రణకు నడుం బిగించాలని 2016లోనే మిహిర్ షా కమిటీ సిఫార్సు చేయడం కూడా గుర్తు చేసుకోవాలి. స్థానిక వనరులను దృష్టిలో ఉంచుకొని వర్షం నీరు, ఉపరితల జలం, నేలలో నీరు (సాయిల్ వాటర్), భూగర్భజల లభ్యతలను పరిగణనలోకి తీసుకొని అవసరప్రణాళికలు రూపొం దించాల్సి ఉంటుంది. భూగర్భజలాలతో ఉపరితల జలాలను అనుసంధానం చేయడానికి ప్రాంతాల వారీగా చొరవ తీసుకోవా లి. ఉపరితల, భూగర్భజలాల లభ్యతల ఆధారంగానే వ్యవసాయ పంటలను, పంటల సాంద్రతలను నిర్ణయించుకోవాలి. నేడు పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత కరెంట్ అందుబాటులో ఉంచడంతో రైతులు విచక్షణారహితంగా వేయి మీటర్లలోతు వరకు బోర్లను వేసి భూగర్భజలాలను పాతాళంలోంచి పైకి లాగడంతో భవి ష్యత్తుతరాలు ప్రమాదంలో పడనున్నాయని గమనించాలి. భూగర్భజలాలతో నీటిఎద్దడి, శుష్క భూములు, పాక్షిక శుష్క ప్రాంతాల అవసరాలు తీరడానికి ప్రభుత్వ చట్టాలకు మరింత పదును పెట్టాల్సిన అగత్యం ఏర్పడుతున్నది. భూగర్భ జలాల లభ్యతతో సామాజిక, పర్యావరణ సవాళ్లు ముడిపడి ఉన్నాయి. ప్రభుత్వాలు సాంకేతిక, ఆర్థిక, న్యాయపరమైన, పాలన పరమైన మధ్యవర్తిత్వాలు సకాలంలో జరిగితేరాబోయే తరాలకు నీటిలభ్య త సమస్యలు ఉండవని గమనించాలి. జలంతో జీవనం, జీవనం తోనేఆరోగ్యం సిద్ధిస్తాయని ఆశిద్దాం. భూగర్భ, ఉపరితల జల వనరులను అమూల్యజాతి సంపదగాగుర్తించి కాపాడుకోవాలి. ●

# ప్రపంచ ఆరోగ్యసంస్థ ముందు ఎన్నో సవాళ్లు!

కనుమ ఎల్లారెడ్డి

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) 1948 ఏప్రిల్ ఏడున ప్రారంభమైనది. వివిధ దేశాలలో ప్రజలకు ఆరోగ్యమే లక్ష్యంగా, అంటువ్యాధుల నిరోధానికి, ప్రపంచ దేశాల మధ్య సమన్వయం, సహకారం పెంపొందించడం దాని లక్ష్యం, ఆశయంగా ఏర్పడింది. దీని ప్రధాన కార్యాలయం జెనీవాలో ఉంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఏర్పడి దాదాపు 75 సంవత్సరాలు అవుతోంది. ఇటీవలే 75వ వార్షికోత్సవం కూడా జరుపుకుంది. కేవలం వార్షికోత్సవం జరుపుకోవడమే కాదు ఆ దిశలో ఎన్నో చర్యలుచేపట్టి ప్రజలకు ఆరోగ్యం అందించింది. ముఖ్యంగా అంతు పట్టని వ్యాధుల నుంచి ప్రజలను కాపాడటం, వాటి నుంచి ప్రజ లను బయట పడవేయడం, వ్యాధుల నుంచి ప్రజలకు అవగాహన కల్పించడం ప్రపంచ ఆరోగ్య సంస్థ సాధించిన పురోగతి. ఇవే కాకుండా అనేక వ్యాధుల నిర్మూలనకు తీవ్రమైన కృషి సల్పింది. దానితో ముఖ్యంగా 99 శాతం పోలీయో నిర్మూలన, స్మాల్ ఫాక్స్ నిరోధం వీటి మహమ్మారి నుంచి బయట పడి సంపూర్ణ ఆరోగ్యం సాధించడం గొప్ప సంగతి. గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం అందిం చడం, ఇందులో భాగంగా ప్రసూతి మరణాలు తగ్గించడం ముఖ్య పరిణామం. ప్రతి గర్భిణీ స్త్రీకి బలవర్ధకమైన ఆహారం అందించ డం ముఖ్య లక్ష్యంగా పెట్టుకుంది. గత మూడు సంవత్సరాల నుంచి ప్రపంచ ప్రజలను పీడించిన కొవిడ్, దానిని అంతం చేయ డానికి ప్రపంచ ఆరోగ్యసంస్థ కొవిడ్ వ్యాక్సిన్ విశ్వంలోని అన్ని దేశాలకు వ్యాక్సిన్ అందించి సహకరించింది. ప్రజల ప్రాణాలు కాపాడింది. కొవిడ్‌తో ప్రజలు భయాందోళనలు పడుతున్న దృష్ట్యా అపోహలు, భయాలు తొలగించి ప్రపంచ ఆరోగ్యసంస్థ దాని విశ్వ సనీయతను చాటుకుంది. ఏదో మొక్కుబడిగా కాకుండా ప్రతి ఒక్క రికి సంపూర్ణ ఆరోగ్యం కోసం తీవ్రమైన కృషి చేస్తోంది. ఆరోగ్య సేవలో అసమానతలు ఉండకూడదు. అందరికీ ఆరోగ్యం ఇవ్వడమే దీని ప్రధాన లక్ష్యం. ఆరోగ్యంలో అసమానతలు పాటిస్తే దానికి విలువ ఉండదు. సంస్థ పేరు దెబ్బతింటుంది. దానికి మను గడ కూడా ఉండదు. మానవ వికాసానికి హాని కలిగించే వాటిని నిర్మూలన చేయడం, వాటి ఉత్పత్తులను నిషేధించడం, వాతావర ణాన్ని కాపాడటం దీని ప్రథమ కర్తవ్యం. వాతావరణంలో వస్తున్న మార్పులు కూడా హాని కలిగించేవే. అధిక ఎండ వేడిమి నుంచి




ప్రజలను కాపాడుకోవాలి. కొన్ని దేశాల్లో తీవ్రమైన ఎండవేడిమి వల్ల ప్రజలకు ముప్పు వాటిల్లుతోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లాలో ఓ పెద్ద కొండశిల తీవ్రమైన వేడిమికి పెద్ద శబ్దం తో పగుళ్లు వచ్చింది. ఆ కొండ శిలనుంచి పొగ రావడం రాళ్లు చిన్నచిన్న తునకలుగా ఉండటం అక్కడి ప్రజలకు ఆందోళన, ఒకింత భయం కలిగించింది. ఇటువంటివి ఎందుకు సంభవిస్తు న్నాయో తెలుసుకొని వాటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించడం కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ బాధ్యత. వర్షాలు సకాలంలో కురవక, పశువులకు గ్రాసం లభించక సంక్షోభం ఏర్పడినప్పుడు కూడా తగిన చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ ట్రెడోస్ అధనోమ్ ఘెబ్రే మెసెన్ మాట్లాడుతూ నేడు విశ్వంలో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందిం చడానికి మేము ఎప్పుడూ ముందు ఉంటాం. అయితే కొన్ని సవాళ్లు ముందున్నాయి. ఇంకా పరిష్కారం కాని సమస్యలున్నాయి. దానికి తగిన కార్యాచరణ రూపొందించుకోవాలి. ఒక విధానంతో పనిచేస్తే ఇవన్నీ సరిదిద్దుకోవచ్చు ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థలో ఆరోగ్య కార్యకర్తల కొరత తీవ్రంగాఉంది. అందునిమిత్తం ఆరోగ్యసిబ్బందిని పెంచుకోవడం, వారికి ఉత్తమ శిక్షణ ఇవ్వడం చేయాలి. 2030 నాటికి అంతర్జాతీయపరంగా ఆరోగ్య కార్యకర్తల కొరత అధిగమించాలి. అందరికీ నాణ్యమైన ఆరోగ్యం అందించ డమే ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆశయం కావాలి అని ట్రెడోస్ పేర్కొ న్నారు. పేద, వర్తమాన దేశాలలో నర్సుల కొరత వేధిస్తోంది. 2025 నాటికి ఈ నర్సులకు ప్రాథమిక అత్యవసర సంరక్షణపై ఒక అవగాహన ఉండాలి. అందుకు ఒక కార్యక్రమం ఏర్పాటు చేయాలి. ఆ దిశలోనే గ్లోబల్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ శ్రీకారం చుట్టింది. ఇది నెరవేరితే విశ్వంలోని అన్ని దేశాల ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అనే ఆశయం నెరవేరినట్లు అవుతుంది. ఒక సంస్థ ఏర్పడి 75 ఏళ్ల పూర్తి అయిన దరిమిలా ఎంతవరకు ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాం అని మన నం చేసుకుంటే చేయవలసినది ఇంకా చాలా ఉందనిపిస్తోంది. కేవలం ప్రపంచ ప్రజల ఆరోగ్యం కోసమే ఈసంస్థ పాటుపడు తుంది. ఎన్ని వైరస్‌లు వచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టినా సంస్థ అందించిన సహకారంతో చాలావరకు ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి బయటపడి తన ఉనికిని కాపాడుకుంది. 75 ఏళ్ల ఈ ప్రస్థానంలో ఎన్నో విజయాలు వచ్చాయి. దానికి వివిధ దేశాధినేతల ప్రోత్సాహం ఉంది. అదే స్ఫూర్తితోనే ప్రపంచ దేశాల ప్రజలకు ఎప్పుడు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆరోగ్య దర్శిగా ఉంటుంది. ●

# తైవాన్ జలసంధిలో అమెరికా యుద్ధనౌక

**తైపేయి, ఏప్రిల్ 17:** అమెరికా నావికాదళం యుద్ధనౌకలు యుఎస్ఎస్ మిలియస్ తైవాన్ జలసంధిగుండా ప్రయాణించింది. ఇప్పటికే తైవాన్‌పై యుద్ధానికి సన్నద్ధం అవుతున్న చైనా,



తైవాన్‌చుట్టూ విమానాల విన్యాసాలు, సైనిక చర్యలకు సిద్ధం అవుతున్నతరుణంలో అమెరికా యుద్ధనౌక తైవాన్‌జలసంధిగుండా ప్రయాణించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తైవాన్ తమ ప్రాదేశిక ప్రాంతమని చైనా వాదనలు ఇప్పటికీ వినిపిస్తూనే ఉంది. తైవాన్‌లో మూడురోజులపాటు విన్యాసాలుకూడా జరిపి దేశప్రజల్లో ఆందోళనలను రేకెత్తించింది. ద్వీపకల్పదేశాన్ని స్తంభింపచేసే లక్ష్యంతోనే చైనా యుద్ధ విన్యాసాలుచేస్తుందని అమెరికా ఇప్పటికీ ఆరోపిస్తూనే ఉంది. తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ ఇన్‌వెన్ ఇటీవలే అమెరికాప్రతినిధులసభ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీని కలిసి చర్చలుజరపడం కూడా చైనాకు సుతరామూ ఇష్టంలేదు. అయితే అమెరికా యుద్ధనౌక నిత్యం నిర్వహించే కసరత్తుల్లో భాగంగానే తైవాన్ జలసంధిలోప్రయాణించిందని, అక్కడ లోతైన సముద్రం కావడంతో ఆప్రాంతం గుండా వెళుతుందని అంతర్జాతీయ చట్టాలకు లోబడే తమనౌక ఆప్రాంతంలో సంచరించిందని అమెరికా నావికాదళం ప్రకటించింది.

ఇండోపసిఫిక్‌ప్రాంతంలో స్వేచ్ఛా వాణిజ్య విస్తరణ, జలరవాణాకు ఆటంకాలు ఎదురుకాకుండాచూసేందుకు అమెరికా కట్టుబడి ఉందని ఇప్పటికేప్రకటించింది. అందులోభాగంగానే ఇపుడు తైవాన్ జలసంధిగుండా యుద్ధనౌక ప్రయాణించిందని తైవాన్ పాలకులు పేర్కొంటున్నారు.

# జనాభా సర్వేతో పాటు కులగణన కూడా తక్షణమే చేపట్టాలి

## ప్రధాని మోడీకి ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే లేఖ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** దశాబ్దానికి ఒకపర్యాయంజరిగే జనాభా సర్వేతోపాటు కులగణనను కూడా తక్షణమే నిర్వహించాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రధాని నరేంద్రమోడీకి లేఖరాసారు. ఇప్పటివరకూ కులగణన సర్వే జరక్కపోవడంతో క్షేత్రస్థాయికి ప్రభుత్వం అందించే వివిధ సామాజిక ఫలాలు చేరడంలేదని, అందువల్ల సామాజిక న్యాయం కూడా వారికి చేరువ కావడంలేదని ప్రత్యేకించి ఒబిసి కులాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఖర్గే పేర్కొన్నారు. కులాల వారీగా జనాభా వివరాలను అప్‌డేట్‌చేయాలని, అంతకుముందు ఉభయసభల్లో కూడా ఈ డిమాండ్‌ను లేవనెత్తానని ఆయన తన లేఖలో గుర్తుచేసారు. ఇతర విపక్ష పార్టీల నాయకులుసైతం ఈ అంశాన్ని ప్రస్తావించారని, కాంగ్రెస్ అధ్యక్ష హోదాలో ఈ లేఖను రాస్తున్నట్లు ఖర్గే తెలిపారు. యుపి ప్రభుత్వం సామాజిక ఆర్థిక కుల గణను 2011: 12 సంవత్సరంలో నిర్వహించిందని,ఈ సర్వేలో 25 కోట్ల కుటుంబాలు లబ్దిపొందాయన్నారు. అనేక కారణాలకారణంగా ఈ కులాల జనాభా వివరాలను అధికారికంగా ప్రకటించలేక పోతున్నారని, కాంగ్రెస్, ఇతర ఎంపిలు కూడా ఈ జనాభా వివరాలను ప్రకటించాలని కోరుతున్నా ఇప్పటికీ వెలుగులోకి రాలేదన్నారు. 2014నుంచి కులగణన కులాల జనాభా వివరాలు వెలుగులోకి రావాలనిసూచించినట్లు తెలిపారు. సమగ్ర కుల జాబితాలవల్ల ప్రత్యేకించి ఒబిసిలకు ఎంతో మేలుజరుగుతుందని, ఈ సర్వే చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని ఖర్గే గుర్తుచేసారు. అలాగే పదేళ్లకోసారి జరిగే జనాభాసర్వేను కూడా 2021లో నిర్వహించాల్సి ఉందని, అయినా ఇప్పటికీ నిర్వహించలేదన్నారు. వెంటనే సమగ్ర కుల సర్వేను నిర్వహించాలని, జనాభా సర్వేలో అంతర్భాగంగా ఈ సర్వేకూడా వెంటనే నిర్వహించాలనికోరారు.

అలాగే కోలార్‌లో రాహుల్‌గాంధీ తన ప్రసంగంలో 2011లో నిర్వహించిన కుల సర్వే వివరాలనుకూడా వెల్లడించాలని, అలాగే రిజర్వేషన్లపై ఉన్న 50శాతం పరిమితిని కూడా ఎత్తివేయాలని డిమాండ్‌చేసారు. 2011లో యుపి ప్రభుత్వం కులాల సర్వే నిర్వహించిందని అన్ని కులాలకు చెందిన వివరాలను సమీకరించిందని ఆయన చెపుతూ ఒబిసిలపై ప్రేమను ఒలకబోస్తున్న ప్రధాని మోడీ వెంటనే ఆ డేటాను బహిరంగపరచాలని డిమాండ్‌చేసారు. ఒబిసిలు ఎంతమంది ఉన్నారనేది దేశాలనికికూడా తెలియాని దళితులు, గిరిజనులు ఉన్నట్లే ఒబిసిలు ఎంతమంది ఉన్నారన్నది కూడా జాతిమొత్తానికి తెలియాల్సి ఉందన్నారు. కర్ణాటకకు సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని రాహుల్ కోలార్‌నుంచే ప్రారంభించారు.

# బాంబుల తయారీదిట్ట 'గుడ్డుముస్లిం' పై యుపి పోలీస్ ఫోకస్

**లక్నో,ఏప్రిల్ 17:** గ్యాంగ్‌స్టర్ రాజకీయ నేత ఆతిక్ అహ్మద్ సోదరుల హత్యతర్వాత ఆనాటి ఉమేష్‌పాల్ హత్యకేసుకు సంబంధించి గుడ్డుముస్లిం అనే వ్యక్తిపైనే ఇపుడు యుపి పోలీసులు ఫోకస్‌పెంచారు. గ్యాంగ్‌స్టర్ ఆతిక్ మహ్మద్‌కు కీలకంగా పనిచేసిన గుడ్డుముస్లిం ఉమేష్‌పాల్ ఎఫ్ఐఆర్‌లో ఉన్న నిందితులు పది మందిపేర్లలో ఈతని పేరుకూడా ఉంది. వారిలో ఆరుగురు చనిపోగా గుడ్డు ముస్లింతోపాటు నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఉమేష్‌పాల్‌ను ప్రయాగరాజ్‌లోనే కాల్చి చంపారు. సిసిటివి కేమేరాల్లో ఈ హత్య కూడా రికార్డు అయింది. రెండు రోజుల క్రితం ఆతిక్ సోదరులను హత్యచేసిన తర్వాత ఇపుడు గుడ్డుముస్లిం పేరు తెరపైకి వచ్చింది. ఆతిక్‌సోదరుడు అష్రాఫ్ అసలు బాంబుల తయారీ గుడ్డుముస్లిం అని చెపుతుండగానే ఆతనిపై బుల్లెట్ల వర్షం కురిసింది. ఇద్దరు చనిపోవడం ఆపై విచారణకమిటీ ఏర్పాటుచేయడం అంతా తెలిసిందే. అయితే వారినోట వినిపించిన గుడ్డుముస్లిం చిన్ననాటినుంచే నేరాల్లో ఆరితేరినట్లు తేలింది. 1977 బ్యాచ్ పోలీస్ అధికారి మాజీ డిజిపి బ్రిజ్‌లాల్ గుడ్డుముస్లిం చరిత్ర మొత్తం వెల్లడించారు. బాంబులు చేయడంలో సిద్ధహస్తుడు, బైక్‌పై వెళుతుండగానే అప్పటికప్పుడు బాంబులు తయారుచేసి గురిచూసి విసిరేయ గల సమర్థుడు. ఉత్తరప్రదేశ్‌లో ఉన్న అనేక క్రిమినల్ గ్యాంగులతో సంబంధాలున్నాయి. ఆతిక్‌సోదరుల హత్యలో గుడ్డుఇపుడు స్థావరాలు మారుస్తున్నాడు. తాజాగా ఆతడు కర్ణాటకలో ఉన్నట్లు తేలింది. అలహాబాద్‌లో పుట్టిన గుడ్డు ముస్లిం లక్నోకు వెళ్లాడు. పిన్న వయసులోనే నేర గాళ్లతో సంబంధాలున్నాయి. 1997లో ఒక పిఇటిని హత్యచేసిన కేసులో అరెస్టు అయ్యాడు. అయితే సాక్ష్యాలు లేక విడుదలయ్యాడు. రకరకాల నేరాలతో సంబంధం ఉండటంతో గుడ్డూ బీహార్‌కు పరార్ అయ్యాడు. తర్వాత 2001లో పోలీసులు అరెస్టుచేసారు. జైలులో ఉన్న గుడ్డును ఆతిక్ అహ్మద్ విడిపించడంతో ఆతడికి విధేయుడిగా మారాడు. ఉమేష్‌పాల్ హత్యకేసులో కూడా గుడ్డుపాల్గొన్నాడు. గుడ్డు అనారోగ్యం పాలయిన కాలంలో ఆతిక్ ఆతడికి ఎనిమిది లక్షలుసాయంచేసాడు. ఆ సాయంతో మరువలేని కృతజ్ఞతను పెంచుకున్న గుడ్డుముస్లిం ఉమేష్‌పాల్ హత్యకు పేలుడు సామగ్రిని తయారుచేసి ఇచ్చాడు. గ్యాంగ్‌స్టర్ల వ్యూహాలు ఎలా ఉంటాయన్నది గుడ్డుకు మొత్తం తెలుసు. ఆతిక్‌కోసం మారణాయుధాలను పంజాబ్ మీదుగా రవాణాచేసి అందచేసే వాడని అంచనా. ఆతిక్ భార్య షైం ఇష్టాప్రవీణ్‌ను కూడా అరెస్టుచేసేందుకు యోచిస్తున్నారు. గుడ్డుముస్లింను అరెస్టుచేస్తే ఆతిక్ భార్య ఆచూకీ తెలుసుకోవచ్చని అంచనా. బాంబుల తయారీలో దిట్ట అయిన గుడ్డుముస్లిం బుల్లెట్లతో కాకుండా బాంబులు గురిపెట్టి విసిరి హత్యలు చేయడంలో అందేవేసిన చేయిగా మారాడు. అనేక మాఫియాడాన్లకోసం పనిచేసాడు. వారిలో ధనంజయ్‌సింగ్, అభయ్‌సింగ్;



ముక్తార్ అన్సారిలకు కూడ ఆపనిచేసాడు. గడచిన పదేళ్లుగా ఆతిక్ అహ్మద్‌కు పనిచేస్తున్నాడు. లక్నోలో సంచలనం కలిగించిన పీటర్‌గోమ్స్ హత్యకేసులో కూడా గుడ్డుముస్లిం పేరు ఉంది. గత ఫిబ్రవరిలో జరిగిన ఉమేష్‌పాల్, ఆయన గన్‌మెన్ల హత్యకేసు తర్వాత రెండు నెలల్లోపే కేసులో నిందితులుగా ఉన్న ఆతిక్ గ్యాంగ్ మెజార్టీ సభ్యులు హతమయ్యారు. ఆతిక్ అహ్మద్, సోదరుడు అష్రాఫ్, కుమారుడు అసద్, సహచరులు అర్బాజ్, విజయ్‌చౌదరి అలియాస్ ఉస్మాన్, గులామ్ హాసన్‌లు ఎన్‌కౌంటర్ల లో హతులయిన సంగతి తెలిసిందే.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9108, మృతులు 24

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,27,226

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్17: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9,108కేసులు నమోదయ్యాయి. మృతి 24 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,27,226కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,35,772మంది కోలుకోగా 60,313మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,141కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.68 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,55,839కి చేరగా,80,01,444మంది వరకు కోలుకున్నారు.1,48,479మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,68,970కి చేరింది.అందులో 67,77,433మంది కోలుకున్నారు.71,689మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,82,067కి చేరింది.అందులో 40,39,656 మంది కోలుకున్నారు.40,335మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,02,215కి చేరింది.అందులో 35,60,964 మంది కోలుకున్నారు.

# దీదీకి మరోసారి షాకిచ్చిన సిబిఐ.. ఎమ్మెల్యే అరెస్ట్

**కోల్‌కతా, ఏప్రిల్ 17:** పశ్చిమ బెంగాల్‌లో మరోసారి రాజకీయం వేడెక్కింది. బెంగాల్‌లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ కుంభకోణంలో సిబిఐ విచారణలో భాగంగా టిఎంసి ఎమ్మెల్యే జిబాన్ కృష్ణ సాహాను అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు ముగ్గురు టిఎంసి నేతలు అరెస్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అరెస్ట్ ఘటన రాష్ట్రంలో హాట్‌టాఫిక్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. బెంగాల్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో సిబిఐ కేసు నమోదు చేసింది. ఈక్రమంలో బుర్ద్వాన్‌లోని టిఎంసి ఎమ్మెల్యే జిబాన్ కృష్ణ సాహా నివాసాలపై సిబిఐ ప్రత్యేక బృందం దాడులు చేసింది. అనంతరం జిబాన్‌ను సిబిఐ స్పెషల్ టీమ్ దాదాపు 65 గంటలు అంటే ఏప్రిల్ 14 నుంచి మూడు రోజుల పాటు విచారించింది. విచారణ తర్వాత జిబాన్ కృష్ణను అరెస్ట్ చేస్తున్నట్లు సిబిఐ స్పష్టం చేసింది. అయితే విచారణ సందర్భంగా జిబాన్ తమకు సహకరించలేదని అధికారులు తెలిపారు. అంతకుముందు కేంద్ర భద్రతా



బలగాలతో పాటు సిబిఐ బృందం ముర్షిదాబాద్ జిల్లాలోని ఆయన నివాసానికి చేరుకుంది. అభ్యర్థుల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన అనేక నేరారోపణ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడిలో ప్రభుత్వ పాఠశాలల్లో రెండు సెక్షన్ల రిక్రూట్‌మెంట్ కోసం రాత పరీక్షల అడ్మిట్ కార్డులతో సహా అనేక నేరారోపణ పత్రాలను సిబిఐ అధికారులు సీజ్ చేశారు. దీనికి సంబంధించిన రికార్డులను కలిగి ఉన్న డైరీని కూడా స్వాధీనం చేసుకున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా, సిబిఐ దాడుల సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. తన ఇంట్లో విచారణ సందర్భంగా జిబాన్ వాష్‌రూమ్‌కు వెళ్లడానికి అనుమతి తీసుకున్నాడు. తర్వాత అతను అకస్మాత్తుగా తన నివాసం పక్కనే ఉన్న చెరువు వైపునకు వెళ్లి తన ఫోన్లను అందులోకి విసిరేశాడు. దీంతో అధికారులు షాకయ్యారు. ఇక బెంగాల్‌లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో ఇప్పటికే సిఎం మమతా బెనర్జీకి షాక్ తగిలింది. టిఎంసి నేతలు సాహా మాణిక్ భట్టాచార్య, పార్థా చటర్జీ అరెస్ట్ అయిన విషయం విదితమే. తాజాగా ఆ లిస్ట్‌లోకి మరో ఎమ్మెల్యే జిబాన్ కూడా చేరారు.



# ఆ నలుగురు జవాన్లను కాల్చింది సైనికుడే

## బఠిండా ఘటనలో నిందితుడి అరెస్టు

**ఛండీగఢ్, ఏప్రిల్ 17:** పంజాబ్‌లోని అత్యంత కీలకమైన బఠిండా సైనిక స్థావరంలో ఇటీవల చోటు చేసుకున్న కాల్పుల ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో దర్యాప్తు చేపట్టిన పంజాబ్ పోలీసులు, సోమవారం ఓ జవానును అరెస్టు చేశారు. ఈ మేరకు బఠిండా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గుల్నీత్ సింగ్ ఖురానా వెల్లడించారు. ఈ కేసులో తొలుత తమను తప్పుదోవ పట్టించిన సైనికుడే అసలు నిందితుడని, అతడే కాల్పులకు పాల్పడినట్లు ఖురానా తెలిపారు. ఈ మేరకు సైనిక స్థావరంలో గన్నర్‌గా విధులు నిర్వహిస్తున్న మోహన్ దేశాయ్ అనే సైనికుడిని ఈ కేసులో అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వ్యక్తిగత కారణాలతోనే నిందితుడు ఈ కాల్పులకు పాల్పడ్డారు. మృతి చెందిన జవాన్లతో ఇతడికి వ్యక్తిగత వైరం ఉంది అని ఎస్ఎస్పీ పేర్కొన్నారు. ఏప్రిల్ 12వ తేదీ తెల్లవారుజామున బఠిండా సైనిక స్థావరంలో చోటు చేసుకున్న కాల్పుల ఘటనలో నలుగురు జవాన్ల ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ ఘటనపై పంజాబ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో సాక్షిగా ఉన్న మేజర్ అషుతోశ్ శుక్లా వాంగ్మూలం ఆధారంగా పంజాబ్ పోలీసులు ఇద్దరు వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నలుగురు అనుమానిత జవాన్లను అదుపులోకి తీసుకుని విచారించారు. ఈక్రమంలోనే మోహన్ దేశాయ్‌ను విచారించగా, అతడు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. వ్యక్తిగత తగాదాల కారణంగానే తన సహోద్యోగులను కాల్చినట్లు మోహన్ విచారణలో అంగీకరించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. మిలిటరీ స్టేషన్‌లోని శతఘ్ని విభాగానికి చెందిన బ్యారెక్స్‌లో నలుగురు జవాన్లు నిద్రిస్తుండగా, ఈ కాల్పు ఘటన చోటు చేసుకుంది. కాగా కాల్పుల తర్వాత బ్యారెక్స్ నుంచి కుర్తా-పైజామా ధరించి, ముఖానికి మాస్క్‌లు పెట్టుకుని ఇద్దరు వ్యక్తులు బయటకు వచ్చినట్లు చెప్పింది మోహనే. నిందితుల్లో ఒకరి చేతిలో ఇన్సాస్ రైఫిల్, మరొకరి చేతిలో గొడ్డలి ఉండడం తాను చూశానని మోహన్ ఆర్మీ అధికారులకు చెప్పడం విశేషం. ఈ కాల్పుల ఘటనలో సాగర్ బన్నె (25), కమలేశ్ (24), యోగేశ్ కుమార్.జె(24), సంతోష్ ఎం.నగరాల్(25) ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరిది కర్ణాటక కాగా, మరో ఇద్దరిది తమిళనాడు. బఠిండా స్థావరం దేశంలోనే అతిపెద్ద సైనిక స్థావరాల్లో ఒకటి. ఇక్కడ 10వ కోర్ కమాండ్‌కు చెందిన దళాలున్నాయి.

# ప్రపంచంలో అతి పొడవైన మహిళ ఐదు గిన్నిస్ రికార్డులు, వెబ్ డిజైనర్‌గా ఉద్యోగం

**అంకారా, ఏప్రిల్ 17:** టర్కీకి చెందిన రుమేసాగెల్గీ(26) ప్రపంచంలోనే అతి పొడవైన మహిళగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కించుకున్నారు. టర్కీలోని సఫ్రన్‌బోలు జిల్లాలో 1997, జనవరి 1న జన్మించిన ఆమె ఎత్తు 7 అడుగుల 7 అంగుళాలు. కేవలం ఎత్తయిన మహిళగానే కాకుండా పొడవైన చేతులు, పొడవైన వేళ్లు, పొడవైన వెన్నెముకలాంటి ఐదు ప్రపంచ రికార్డులు ఆమె పేరిట నమోదయ్యాయి. నాలుగు నెలల చిన్నారిగా ఉండగానే ఆమె 'వీవర్స్ సిండ్రోమ్' బారిన పడ్డారు. ఈ జన్యుపరమైన సమస్య వల్ల ఆమె ఎముకల్లో విపరీతమైన పెరుగుదల కనిపించింది. ఈ సిండ్రోమ్ బారిన పడ్డవారిలో ముఖం, పాదాలు ఎక్కువగా సాగిపోతాయి. గొంతు బొంగురుగా వినిపిస్తుంది.



మెదడుపైనా ప్రభావం చూపుతుంది. కండరాలు వదులుగా ఉంటాయి. రుమేసాకు ఆరేళ్లు వచ్చేసరికి 5.8 అడుగుల ఎత్తు పెరిగింది. ప్రపంచంలో ఈ వ్యాధిన పడినవారు 50మంది మాత్రమే ఉన్నారు. అధిక ఎత్తు కారణంగా రుమేసా వెన్నెముక ఓవైపు వంగిపోయింది. దాంతో, ఆమె నడవడం కూడా కష్టంగా మారింది. వైద్యులు ఆమెకు కొన్నిచోట్ల రాడ్లు, స్క్రూలు అమర్చారు. ఆమె విద్యాభ్యాసమంతా ఇంటి వద్దే సాగింది. దాంతో, స్నేహితులతో ఆడుకోలేకపోయింది. అయితే, ఆమె తన మంచితనంతో ఎందరినో స్నేహితులుగా చేసుకున్నారు. ఆమె ఎక్కువసేపు కూర్చోవడమూ ఇబ్బందికరమే. దాంతో, ఆమె కోసం ప్రత్యేకంగా ఓ వ్యాన్‌ను ఆమె కుటుంబసభ్యులు తయారు చేయించారు. అందులోనే పడక ఏర్పాట్లు చేశారు. టర్కిష్ ఎయిర్‌లైన్స్ రుమేసా ప్రయాణం కోసం 6 సీట్లను ఓ స్ట్రెచర్‌లా తయారు చేసింది. ఆరోగ్య సమస్యలు ఎన్ని ఉన్నా రుమేసా తన చదువును నిర్లక్ష్యం చేయలేదు



# 130 మంది ఉక్రెయిన్ యుద్ధఖైదీల విడుదల

**కీవ్, ఏప్రిల్ 17:** సంప్రదాయిక ఈస్టర్ పండుగను పురస్కరించుకొని 130మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలను రష్యా విడుదల చేసింది. ఈ విషయాన్ని ఉక్రెయిన్ అధికారులు ధ్రువీకరించారు. వీరిలో చాలామంది బఖ్‌ముత్ ముట్టడి సందర్భంగా రష్యా సైన్యానికి చిక్కినవారే. ఇందుకు బదులుగా రష్యాకు చెందిన ఎంతమంది యుద్ధ ఖైదీలను ఉక్రెయిన్ విడుదల చేసిందన్నది వెల్లడించలేదు.

కాగా, ఇటీవల జరిగిన యుద్ధ ఖైదీల మార్పిడిలో ఇదే భారీ సంఖ్య అంటున్నారు. గత వారం 106మంది యుద్ధ ఖైదీలను ఉక్రెయిన్ విడుదల చేయగా, అందుకు బదులుగా 100మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలను రష్యా విడుదల చేసింది.

శుక్రవారం తమ సైన్యానికి చెందిన 82 మృతదేహాలను కూడా రష్యా అప్పగించిందని ఉక్రెయిన్ వెల్లడించింది.

# మెక్సికో రిసార్టులో కాల్పులు, ఏడుగురి మృతి

**మెక్సికో సిటీ, ఏప్రిల్ 17:** మెక్సికోలోని ఓ రిసార్టులో సాయుధ దుండగులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు చనిపోయారు. మృతుల్లో ఓ ఏడేళ్ల చిన్నారి, ముగ్గురు మహిళలున్నారు. మృతులంతా సెలవు రోజుల్ని సంతోషంగా గడిపేందుకు రిసార్టుకు వచ్చినవారే. సెంట్రల్ మెక్సికోలోని హువానాజువాటో రాష్ట్రం కోర్టాజార్‌లోని లాపాల్మా రిసార్టులో ఈ ఘటన జరిగింది. రిసార్టులోకి వచ్చినవారు సరదాగా గడుపుతుండగా.. తుపాకులతో ప్రవేశించిన దుండగులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఏడుగురు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మిగతావారు భయంతో అక్కడి నుంచి పరుగుతీశారు. దుండగులు రిసార్టులోని ఓ స్పా దుకాణాన్ని ధ్వంసం చేశారు. మెక్సికోలో అప్పుడప్పుడూ డ్రగ్స్ ముఠాల మధ్య ఆధిపత్యం కోసం కాల్పుల ఘటనలు జరగడం తెలిసిందే. తాజా ఘటనలో దుండగులు ఎవరు..? ఎందుకు ఈ కాల్పులకు పాల్పడ్డారన్నదానిపై స్పష్టత లేదు.

# కాంగ్రెస్ గూటికి మాజీ సిఎం జగదీశ్ శెట్టర్

**బెంగళూరు, ఏప్రిల్ 17:** బిజెపి సీనియర్ నేత, కర్ణాటక మాజీ సిఎం జగదీశ్ శెట్టర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ కేటాయించలేదని బిజెపికి ఆదివారం రాజీనామా చేశారు. ఆ మరునాడే కాంగ్రెస్ తీర్థం పుచుకున్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్, సిద్ధరామయ్య, రణ్‌దీప్ సుర్జేవాలా సమక్షంలో హస్తం కండువా కప్పుకున్నారు. బెంగళూరులో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కర్ణాటకలో క్షేత్రస్థాయిలో బిజెపి బలోపేతం కోసం చాలా ఏళ్లపాటు కృషి చేసిన తనకు, ఈ సారి టిక్కెట్ ఇవ్వకుండా దారుణంగా అవమానించడం షాక్‌కు గురిచేసిందిన జగదీశ్ శెట్టర్ పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత, మాజీ సిఎం, పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన తాను కాంగ్రెస్‌లో చేరడం చూసి చాలా మంది ఆశ్చర్యపోతున్నారని తెలిపారు. అలాగే తనను రాజీనామ చేయకుండా బిజెపిలో ఎవరూ బుజ్జగించే ప్రయత్నం కూడా చేయలేదని జగదీశ్ తెలిపారు. ఎలాంటి పదవి ఇస్తామని గానీ, పార్టీలో ఉండాలని గానీ ఏ స్థాయి నేత కూడా తనను సంప్రదించలేదని చెప్పారు. కాగా కర్ణాటకలో బిజెపికి వరుస షాక్‌లు తగులుతున్నాయి. టిక్కెట్ ఆశించి భంగపడ్డ సీనియర్ నేతలు పార్టీకి రాజీనామా చేస్తున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్, జేడిఎస్‌లో చేరారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 10న ఒకే విడతలో జరగనుంది. 13న కౌంటింగ్, ఫలితాలు ప్రకటిస్తారు.



# ప్రపంచదేశాల్లో 68.57 కోట్లకు చేరిన వైరస్ కేసులు 68.42 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఏప్రిల్ 17:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు ఇప్పటికీ నమోదవుతూనే ఉన్నాయి. ఓపక్క వ్యాక్సినేషన్‌కార్యాచరణ కొనసాగుతున్నా కొత్త కొత్తఉపవేరియంట్లుపుట్టుకువస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో సోమవారం నాటికి 68.57 కోట్లమందికి వైరస్ సోకి వారిలో 68.42 లక్షలమంది చనిపోయారు. మరో 39,547 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 65.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.83 కోట్లమందికికరోనాసోకి 20.35 లక్షలమంది చనిపోయారు. మరో 6410 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.87 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6802 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా నమోదుకాగామరో 26.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.60 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.23 లక్షలమంది చనిపోయారు. మరో 15,550 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆందోళనకం పరిస్థితుల్లోనే కొట్టుమిట్టాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్కోల మొత్తం 6.84 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# కరోనాతో చనిపోయాడనుకున్న వ్యక్తి రెండేళ్ల తర్వాత ఇంటికి!

**భోపాల్, ఏప్రిల్ 17:** మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాకు చెందిన కమలేశ్‌పాటిదార్(35) రెండేళ్ల క్రితం కరోనాతో చనిపోయినట్లు ఆస్పత్రిలోని వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దాంతో, కుటుంబసభ్యులు ఆస్పత్రి నుంచి స్వీకరించిన మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. చనిపోయాడనుకున్న కమలేశ్ రెండేళ్ల తర్వాత తిరిగి ఇంటికి చేరుకున్నాడు. దాంతో, కుటుంబ సభ్యులు ఆశ్చర్యపోయారు. 2021లో కరోనా రెండో ఉధృతి సమయంలో కమలేశ్ కరోనా బారిన పడటంతో ఆయణ్ని కుటుంబ సభ్యులు గుజరాత్‌లోని వడోదర ఆస్పత్రిలో చేర్చారు. ఆ తర్వాత కొన్నిరోజులకు కమలేశ్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అప్పటి నిబంధనల ప్రకారం మృతదేహానికి అక్కడే అంత్యక్రియలు నిర్వహించిన కుటుంబసభ్యులు.. ఆ తర్వాత తమ స్వస్థలానికి తిరిగి వెళ్లారు. ఈ సంఘటన జరిగిన రెండేళ్లకు కమలేశ్ తన సొంత గ్రామమైన కరోడ్క ఇంటికి వచ్చాడు.



# కల్తీమద్యం మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలచొప్పన పరిహారం

## ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వెల్లడి



**పాట్నా,ఏప్రిల్ 17:** రాష్ట్రంలోని తూర్పు చంపారన్‌జిల్లా మోతిహారివద్ద జరిగిన కల్తీ మద్యం సేవించి చనిపోయిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నాలుగు లక్షల రూపాయలు చొప్పున పరిహారం చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారానికి ఈప్రాంతంలో మృతుల సంఖ్య 26కి పెరిగింది. వీరంతా కూడా ప్రమాదకరమైన కల్తీమద్యం సేవించినట్లు పోలీసులు తెలిపారు. గడచిన పదిగంటల్లోనే మరో నలుగురు మృతిచెందడంతో మృతులసంఖ్య 26కి పెరిగింది. ఈ ప్రాంత పరిధిలోని స్టేషన్ హౌస్ అధికారులను సస్పెండ్‌చేసినట్లు కూడా ప్రభుత్వంప్రకటించింది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందినవారే ఇలాంటి మరణాలకు లోనవుతున్నట్లు గుర్తించామని, ఇలాంటి కల్తీమద్యం సేవించకుండా ఉండేందుకే తాము మద్యనిషేధంప్రకటించినట్లు కుమార్ తెలిపారు. కుటుంబసభ్యులు లిఃతపూర్వకంగా అక్రమ మద్యంసేవించడంవల్లనే చనిపోయాడని జిల్లా మేజిస్ట్రేట్‌కు లేఖలు ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే వారు ఈకల్తీమద్యం ఎక్కడినుంచి కొనుగోలుచేసారన్న సమాచారం కూడా అందచేయాల్సి ఉంటుందని నితీష్ వెల్లడించారు. అలాగే కుటుంబసభ్యులుకూడా తాము మద్యం సేవించకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా మద్యానికి బానిసలు కాకుండా చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞచేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో మద్యం తయారీ, వినియోగం రెండింటిపైనా 2016 ఏప్రిల్‌నుంచి నిషేధం అమలవుతోంది. ముఖ్యమంత్రి సహాయనిధినుంచి ఈ పరిహారాల మొత్తం చెల్లించడం జరుగుతుందని నితీష్‌కుమార్ తెలిపారు. అలాగే తూర్పుచంపారన్‌పోలీసులు కూడా ఇప్పటివరకూ అక్రమ మద్యం విక్రయాలకు సంబంధించి 80 మందిని అరెస్టుచేసినట్లుప్రకటించారు. అక్రమ మద్యం, సంబంధిత రసాయనాలను కూడా స్వాధీనంచేసుకుని ధ్వంసంచేసారు. మోతిహారి పరిసరాల్లోని 600 చోట్ల ఈ దాడులునిర్వహించారు. 370 లీటర్ల మద్యం, 50 లీటర్ల స్పిరిట్, 1150 లీటర్ల ఇతర రసాయనాలు స్వాధీనంచేసుకున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖప్రకటించింది.

# కారు బానెట్‌పై ఓ పోలీస్‌ను 20 కిలోమీటర్లు తీసుకెళ్లిన నిందితుడు, హత్యాయత్నం కింద అరెస్ట్

**ముంబయి, ఏప్రిల్ 17:** మాదకద్రవ్యాలు తీసుకున్నాడన్న అనుమానంతో పట్టుకునేందుకు యత్నించిన ఓ ట్రాఫిక్ పోలీస్‌ను ఓ డ్రైవర్ తన కారు బానెట్‌పై 20 కిలోమీటర్లు తీసుకెళ్లాడు. ఈ ఘటన మహారాష్ట్రలోని నవీ ముంబయిలో జరిగింది. శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన సందర్భంగా పోలీసులు కోపర్‌ఖైరాణె..వాశీ మార్గంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఓ డ్రైవర్ డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానం రావడంతో సిద్ధేశ్వర్‌మాలి(37) అనే ట్రాఫిక్ పోలీస్ మరో పోలీస్‌తో కలిసి ఓ కారును అడ్డుకునేందుకు యత్నించారు. డ్రైవర్ ఆపకుండా ముందుకు పోనిచ్చాడు. దాంతో, సిద్ధేశ్వర్‌మాలి కారు బానెట్‌పై పడిపోయారు. ఆ సమయంలో డ్రైవర్ కారు వేగం పెంచాడు. ట్రాఫిక్ పోలీస్ కారును గట్టిగా పట్టుకున్నారు. 20 కిలోమీటర్ల తర్వాత గవ్హాన్‌ఫాటా ప్రాంతంలో కింద పడిపోయారు. మరోవైపున ఆ కారును వెంబడిస్తూ వచ్చిన పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని 22 యేళ్ల ఆదిత్య బెంబ్డేగా గుర్తించారు. అతడు మాదకద్రవ్యాలు సేవించినట్లు వైద్య పరీక్షల్లో తేలిందని పోలీసులు తెలిపారు. హత్యాయత్నం, నిర్లక్ష్య డ్రైవింగ్, మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం కింద ఆదిత్యపై కేసు నమోదైంది.



# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# రైతు పక్షపాతి సి.ఎం. జగన్ - ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం – ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం మండలంలోని సీతారామపురం నార్త్ గ్రామంలో సబ్సిడిపై ట్రాక్టర్లను రైతులకు ఆయన అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలను నిర్మించి నేరుగా రైతుల ఖాతాల్లోకి రైతుభరోసా సొమ్ము జమచేయడం జరుగుతుందన్నారు. రైతులు మోసపోకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. దళారీ వ్యవస్థలేకుండా ప్రభుత్వమే ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేస్తుందని రైతులకు ఎటువంటి ఆర్థికభారం శ్రమ లేకుండా అదనపు ప్రయోజనం జగన్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ధాన్యం మద్దత్తు ధరతోపాటు గోనె సంచులు, లేబర్, రవాణా చార్జీలను 21 రోజుల్లో రైతు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ఈ కొత్త విధానంలోవున్న చిన్నచిన్న లోటుపాట్లు అన్నీ సరిచేసి త్వరలో ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో పులపర్తి ప్రతాప్, మాదాసు గోపాలకృష్ణ, అడబాల అయ్యప్పనాయుడు, అంద్రాజు చల్లారావు, జె.వి.ఆర్, తాడి లక్ష్మణరావు, అడబాల నారాయణమూర్తి, ఎఎంసి చైర్మన్, జెడ్పీటిసి బొక్కా రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సేవ్ గర్ల్ ప్రోగ్రాం విజేతలకు బహుమతులు



భీమవరం.ఏప్రిల్ 17 ప్రభాతవార్త : జిల్లాలో సేవ్ గర్ల్ చైల్డ్ ప్రోగ్రాం పై అవగాహన కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల్లో నిర్వహించిన ఎస్సే రైటింగ్, డిబేట్స్ , డ్రాయింగ్ తదితర పోటీలలో విజేతలకు నగదు బహుమతులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టరు పి. ప్రశాంతిసోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో సేవ్ గర్ల్ చైల్డ్ కార్యక్రమం పై అవగాహన కల్పించేందుకు వివిధ పాఠశాలలు నిర్వహించిన ఎస్సే రైటింగ్ , డిబేట్ డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు ఒక్కొక్క విభాగానికి ప్రథమ బహుమతి సాధించిన వారికి రూ 10 ,000 , రెండో బహుమతి సాధించిన వారికి రూ 5, 000, మూడవ బహుమతి సాధించిన వారికి రూ 3000 రూపాయలు చొప్పున ఆమె అందజేశారు.ఎస్సె రైటింగ్ పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, డిబేట్లో పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, డ్రాయింగ్ లో పాల్గొన్నావారో ముగ్గురికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, మొత్తం 9 మంది విజేతలకు రూ. 54 వేల రూపాయల చెక్కులను , ప్రశంసా పత్రాలు , మెడల్స్ లను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి చేతుల మీదుగా విజేతలకీ అందచేశారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన యు పి హెచ్ సి దుర్గాపురం డాక్టర్ లీనా , యూపీ హెచ్ సి తాడేపల్లిగూడెం ఏ ఎన్ ఎం భి. జయ భారతి , తుందూరు పి హెచ్ సి ఆశ కే .చిట్టి మార్తలకు కూడా శాలువాలు కప్పి, ప్రశంసా పత్రాలు ఇచ్చి జిల్లా కలెక్టరు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎస్ .రామ్ సుందర్ రెడ్డి , డి ఆర్ ఓ కె.కృష్ణవేణి , డీఈవో ఆర్ .వెంకటరమణ, డి ఎం అండ్ హెచ్ ఓ డా డి. మహేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు .

# సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలి

## కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందించిన డాక్టర్ రాజ్యలక్ష్మి




నర్సాపురం ఏప్రిల్ 17 ప్రభాతవార్త : కల్తీ మద్యం అమ్మకాలు అరికట్టాలని, సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, మరియు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా.శిరిగినీడి రాజ్యలక్ష్మి కలెక్టరు పి. ప్రశాంతి కి సోమవారం వినతి పత్రాన్ని అందించారు. గత ఏడాది జంగారెడ్డి గూడెంలో కల్తీ మద్యం త్రాగి 18 మంది చనిపోయారని ఆ కుటుంబాలకు ఈ రోజు వరకు న్యాయం జరగ లేదని, అదే విధంగా మద్యం ధరలు పెరిగి పోవడంతో మద్యం మానుకోలేక, మద్యం కొనలేక స్పిరిట్, శానిటైజర్స్ త్రాగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు అని రాజ్యలక్ష్మి ఆవేదన వ్యక్తంచేశారు. దశల వారిగా మద్యపాన నిషేదం అమలు చేస్తామని చెప్పిన జగన్ ఈ రోజు ఆ మద్యం మీద వచ్చే ఆదాయం తోనే అమ్మ ఒడి పథకం అమలవుతుందని చెప్పడం సిగ్గుచేటు అని, అది అతని అనుభవ రాహిత్యానికి నిదర్శనం అని డాక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు . ఈ రోజున ఈ మద్యం వలన ఎంతోమంది మహిళలు గృహహింసకు గురవుతున్నారని కాబట్టి వెంటనే జగన్ ప్రభుత్వం సంపూర్ణ మద్యపాన నిషేదానికి చర్యలు తీసుకోవాలని డా. రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెరగాని నారాయణమ్మ, అంగన్ వాడీ డ్వాక్రా సంఘాల జనరల్ సెక్రటరీ, రాష్ట్ర తెలుగు మహిళా కమిటీ కార్యదర్శి మాదాసు కనకదుర్గ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాధురి, జిల్లా మహిళా కమిటీ కార్యదర్శి నసీమా బేగం, భీమవరం పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు షమీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## బోయ, వాల్మీకి తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలి



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : బోయ, వాల్మీకి తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలి.... ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలందరూ వెంటనే రాజీనామా చేయాలని, ఎస్టీ రాష్ట్ర కమిషన్, సామ్యూల్ ఆనంద్‌కుమార్ కమిషన్, సత్యపాల్ కమిషన్ నివేదికలను వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బుట్టాయగూడెం మండలం తహసీల్దార్, కార్యాలయం వద్ద జిల్లా ఆదివాసీ ఐక్యకార్యాచరణ కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కమిటి చైర్మన్ మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఏజెన్సీ మండల కేంద్రాల్లో, ఆదివాసి గ్రామాలున్న కొయ్యలగూడెం, గోపాలపురం, టి.నర్సాపురం మండల కార్యాలయాల వద్ద రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బోయ, వాల్మీకి తీర్మానానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేసి, తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో బోయ, వాల్మీకి తీర్మానం వల్ల ఎస్టీ ఎమ్మెల్యేలు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. కనీసం టీఏసీలోనైనా తీర్మానాన్ని ఎస్టీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి వైస్‌చైర్మన్ కురసం దుర్గారావు, ప్రధాన కార్యదర్శి సోడెం ముక్కయ్య, తెల్లం లక్ష్మణరావు, సోడెం మల్లయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


# న్యాయవాదులకు నోటీసులపై నిరసన



తణుకు – ప్రభాత వార్త: న్యాయవాదులకు నోటీసులు ఇవ్వడం పౌర హక్కులను ఉల్లంఘించడమే అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఉభయ జిల్లాల ప్రధాన కార్యదర్శి కామన మునిస్వామి అన్నారు. విజయవాడలో న్యాయవాదులకు సిఐడి అధికారులు నోటీసులు జారీ చేసినందుకు నిరసనగా తణుకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించినారు .అనంతరము ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాహసిల్దార్ కు మెమొరాండాన్ని అందజేశారు . ఈ సందర్భంగా ఐలు కార్యదర్శి కామన మునిస్వామి మాట్లాడుతూ న్యాయవాదులకు సిఐడి అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని తప్పుపట్టారు. పోలీసులు ,సిఐడి అధికారులు పౌరులపై ఏదైనా కేసు రిజిస్ట్ చేసినప్పుడు ముద్దాయి తనకు చట్టం నుండి రక్షణ కల్పించాలని న్యాయవాదిని కోరినప్పుడు న్యాయవాది ముద్దాయి తరుపున కేసును వాదించే హక్కు అతని చెప్పిన విషయాలపై మాట్లాడే హక్కు న్యాయవాది కలిగి ఉన్నారని అన్నారు. బాధితులు న్యాయవాదుకు చెప్పిన విషయాలను గోప్యంగా ఉంచాలని ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 126 తెలియజేస్తుందని దాని ప్రకారం గా న్యాయవాదులు ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదని మునిస్వామి అన్నారు .ముద్దాయి చెప్పిన విషయాలను పోలీసు వారు గాని సిఐడి అధికారులకు చెప్పకపోవడం దర్యాప్తు సంస్థకు ఆటంకాలు కలిగించడం అను మాట శుద్ధ అబద్ధమని ఇది కేవలం ప్రభుత్వానికి అధికారులు లోబడి పౌరులను వేధించడమే అన్నారు .ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ కు మరికొంతమంది న్యాయవాదులకు ఇచ్చిన నోటీసులు మార్గదర్శి సంస్థపై వ్యక్తిగత కక్ష సాధింపుతో ఇచ్చిన నోటీసులు వెంటనే తిరిగి తీసుకోవాలని మునిస్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు న్యాయవాదులు అనుకూల రమేష్ మాజీ బార్ అసోసియేషన్ కార్యదర్శి వెన్నపు సుధాకర్ ,ఏ .ఆర్ రాజేంద్ర కె ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## త్వరితగతిన గ్రౌండింగ్ కావాలి



భీమవరం ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ఫిష్ ఆంధ్రా యూనిట్లు త్వరితగతిన గ్రౌండింగ్ అయ్యేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లాలో ఫిష్ ఆంధ్రా యూనిట్ లు స్థాపనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని కేటగిరిలలోని యూనిట్ల స్థాపనకు లబ్ధిదారుల ఎంపికను త్వరితగతిన పూర్తిచేసే రుణాల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. రూ. 50 లక్షల యూనిట్ స్థాపనకు భీమవరంలో గుర్తించిన స్థలాన్ని లీజ్ కు ఇవ్వడానికి సూత్రపాయంగా కలెక్టర్ అంగీకారం తెలిపారు. స్థలాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని మత్య శాఖ అధికారులకు సూచించారు. నాలుగు, మూడు, ద్విచక్ర వాహనాల ద్వారా వ్యాపారం చేసే లబ్ధిదారులకు వెంటనే వాహనాలను సబ్సిడీపై అందించేందుకు బ్యాంకులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. లబ్ధిదారులకు అత్యధిక సబ్సిడీ ఇచ్చే పథకంగా ఫిష్ ఆంధ్రా యూనిట్లు ఉన్నాయనీ, లబ్ధిదారులకు అవగాహన కల్పించి యూనిట్ల స్థాపకు ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి అర్.వి.ఎస్.వి ప్రసాద్, డి ఆర్ డి ఏ పి.డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మెప్మా పీడీ ఇమ్మానుయేల్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దుర్గేష్, మత్స్య శాఖ ఏడి ఆనందరావు, ఎఫ్ డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# హత్యకేసులో ముద్దాయికి జీవిత ఖైదు

నరసాపురం – ప్రభాతవార్త : నరసాపురం 10వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి పి. విజయదుర్గ పాలకొల్లు రూరల్ పోలీస్ స్టేషన్‌కు సంబందించి మర్డర్ కేసులో జీవితఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. కోర్టు లైజన్ ఎస్.ఐ. భాస్కరరావు తెలిపిన వివరాల ప్రకారం 2018 సెప్టెంబర్ 13వ తేదీన రాత్రి సుమారు 9 గంటలకు దగ్గులూరు గ్రామం తూర్పువీధికి చెందిన దాసరి సత్యనారాయణ అతని సన్నిహితుడైన అంగర వెంకన్నకు రూ.500లు యిచ్చి మూడు నిబ్బులు మందు బాటిల్స్ తీసుకురమ్మని బ్రాందిషాపునకు పంపినారు. అంగర వెంకన్న మూడు మందుబాటిల్స్ తీసుకుని ఒక బాటిల్ తాగి రెండు బాటిల్స్ దాసరి సత్యనారాయణకు ఇవ్వగా ఆ రెండు బాటిల్స్‌లో చెరొకటి తాగినారు. మందు మత్తులో సత్యనారాయణ, వెంకన్నలు నీకు రూ.500లు ఇచ్చాను కదా మూడు బాటిల్స్ తీసుకురావాలి కదా ఇంకో బాటిల్ ఏదని అడిగాడు. నేను ఒకటి తాగి రెండు తీసుకునివచ్చానని వెంకన్న అన్నాడు. ఈ విషయమై ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన ఆర్టీసి ఎస్. విజయకుమార్‌రాజు ఇదంతా విని ఇద్దరికి సర్దిచెప్పి విడదీసి ఇంటికి పంపారు. అంగర వెంకన్న అక్కడే కాయగూరలు అమ్మే సిమెంట్ దిమ్మమీద పడుకునివుండగా దాసరి సత్యనారాయణ తాగిన మత్తులో కక్ష కట్టి ఇనుపరాడ్ తీసుకునివచ్చి అంగర వెంకన్న మొహంపై కొట్టగా అంగర వెంకన్న అక్కక్కడే మృతిచెందాడు. అక్కడేవున్న పొదల్లో శవాన్ని పడేసి సత్యనారాయణ వెళ్లిపోయాడు. తెల్లవారుజామున మార్కెట్‌కు వచ్చిన వ్యాపారస్థులు వెంకన్న శవాన్ని చూసి వెంకన్న సోదరుడైన అంగర మాణిక్యాలరావుకు విషయం తెలియజేసారు. మాణిక్యాలరావు పోలీస్‌స్టేషన్‌లో రిపోర్టు ఇవ్వగా అప్పటి ఎస్.ఐ. కె. శ్రీనివాసరావు క్రైమ్ నెం.134/18 యు/ఎస్ 302 ఐ.పి.సి కేసు కట్టగా సి.ఐ. కె. రజని కుమార్ దర్యాప్తు జరిపారు. సి.ఐ. దేశంశెట్టి వెంకటేశ్వరరావు ఛార్జి షీట్ దాఖలుచేసారు. కోర్టు అడిషనల్ పిపి నల్లిమిల్లి జోసఫ్ వాదన వినిపించగా ప్రస్తుత పాలకొల్లు రూరల్ సి.ఐ. కొండవీటి శ్రీనివాస కుమార్, కోర్టు కానిస్టేబుల్ టి.సి. డి. శ్రీనివాస్ సాక్షులను కోర్టుకు ప్రవేశపెట్టారు. కేసు రుజువైనందున 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయదుర్గ జీవిత ఖైదు రూ.500 లు జరిమానా విధిస్తూ జరిమానా కట్టని పక్షంలో మూడు నెలలు జైలు శిక్ష అదనంగా వేయవలిసివుందని ఆమె తీర్పుచెప్పారు.

## స్పందనకు 41 ఫిర్యాదులు



నరసాపురం ప్రభాతవార్త : స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతి పిర్యాదును ఛాలెంజ్ గా తీసుకుని అధికారులు పరిష్కరించి , పిర్యాదు దారులకు భరోసా కల్పించాలని సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజ అన్నారు ..సోమవారం నరసాపురం సబ్ కలెక్టరు కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి డివిజన్ నుండి వచ్చిన 41 పిర్యాదులను ప్రజల నుంచి సబ్ కలెక్టర్ ఎం సూర్య తేజ స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టరు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించే విధంగా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలో అందిన అర్జీలను రీఓపెన్ కాకుండా స్పష్టతతో పరిష్కరించాలని సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజ ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలలో భూ సమస్యలు , రేషన్ కార్డులు, పింఛన్లు, హౌసింగ్, భూమి తగాదాలు, మత్స్యశాఖ, వైద్య ఆరోగ్యశాఖ , మహిళా శిశు సంక్షేమం తదితర సమస్యలు అందాయి. స్పందన కార్యక్రమంలో డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# ప్రతి దరఖాస్తుకు ప్రరిష్కారం దక్కాలి

భీమవరం.ఏప్రిల్ 17. ప్రభాతవార్త : స్పందనలో అందిన ప్రతీ దరఖాస్తును నిర్ణీత సమయంలో పరిష్కరించాలని , ఆర్జీ దారులకు సంతృప్తి కరమైన పరిస్కారం అందించాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టరు వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్పందనలో అందిన వినతుల పరిష్కారం అర్జీదారులు సంతృప్తి కలిగించేలా ఉండాలని కలెక్టరు అన్నారు. ఆర్జీలు తిరిగి రీ ఓపెన్ అయ్యే అవకాశం లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఒకే సమస్య పై రెండవ సారి స్పందన లో పిర్యాదు రాకుండా సమస్య పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టరు సూచించారు. మండల స్థాయిలో అధికారులు సమస్యను పరిష్కరించినట్లయితే వారు జిల్లా కలెక్టర్ కార్యాలయంనకు రావల సిన అవసరం ఉండదని , మండల స్థాయి అధికారులు ఏప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ప్రతి రోజు స్పందన పై పది నిమిషాలు సమయం కేటా యించినట్లయితే ఏప్పుడు సమస్యలు అప్పుడే పరి ష్కారం అవుతాయని జిల్లా కలెక్టరు సూచించారు. ఈ రోజు విద్యుత్ శాఖ, మత్స్య శాఖ , రెవెన్యూ భూ సమస్యలు, పౌర సరఫరాలు, పెన్షన్ లు, మంచినీటి సమస్య ,ఇరిగేషన్ శాఖ సమస్యల పై ఎక్కువ ధరఖాస్తులు వచ్చాయి. ఈ రోజు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 209 ధరఖాస్తులు వచ్చాయని, వీటన్నిటిని త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి .ప్రశాంతి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి , డి ఆర్ ఓ శ్రీమతి కె. కృష్ణవేణి , డి పి ఓ యం. నాగ లత, డి ఎల్ డి ఓ కె సి హెచ్. అప్పారావు , డి యస్ పి బి శ్రీనాథ్ , వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.



## గుణ్ణంపల్లిలో నాయిబ్రాహ్మణ సంక్షేమ సభ

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలం లోని గుణంపల్లి గ్రామంలో ఏ పి బి సి చైతన్య సమితి,నాయబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన బీసీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ద్వారకాతిరుమల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బొండాడ వెంకన్న బాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ జంగా వెంకట కృష్ణరెడ్డి, బి.సి చైతన్య సమితి వ్యవస్థాపకులు రమణ, రాష్ట్ర నాయబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్కాపురం కనకరావు,బి.సి చైతన్య సమితి ఏలూరు జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి నటరాజు, బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద గిరిజనులను ఆదుకోవడమే తమ లక్ష్యం

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : పశ్చిమ ఏజెన్సీ, మెట్ట ప్రాంతంలోని నిరుపేద గిరిజనులను ఆదుకోవడమే తమ లక్ష్యమని బొరగం ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొరగం దుర్గాప్రసాద్ దొర వెల్లడించారు. సోమవారం ఆయన బుట్టాయగూడెంలో విలేఖర్లతో మాట్లాడుతూ దీనిలో భాగంగా టి.నర్సాపురం మండలంలోని పుట్రేపు, కృష్ణాపురం గ్రామాల్లో సుమారు వంద మంది గిరిజనులకు చీరలు పంపిణీ చేశామన్నారు. పార్టీలకతీతంగా తమ సంస్థ గిరిజనాభివృద్ధికి నిర్విరామంగా పోరాడుతుందన్నారు. గిరిజనుల విషయంలో ప్రతీ ఒక్కరికీ న్యాయం జరిగేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. గిరిజన నాయకులు సిసిందర్, శ్రీను, నాయుడు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవిజయదుర్గ అమ్మవారి ఆలయానికి విరాళం

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం విజయదుర్గమ్మ వారి ఆలయంలో సోమవారం కొండూరి పురుషోత్తంరావు, భాస్కరలక్ష్మి రేఖ దంపతులు అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించారు. పుట్టిన రోజు సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ.10,116లను సమర్పించారు. వీరిని ఆలయ కమిటి సభ్యులు సత్కరించారు. ఆలయ కమిటి చైర్మన్ మారిశెట్టి రాధాకృష్ణ, కార్యదర్శి మండా రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇతర కులాలను ఎస్టీ లో చేర్చొద్దు



కుక్కునూరు, ఏప్రిల్-17, ప్రభాతవార్త: బిసిలకు చెందిన బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చొదని ఆదివాసీ జెఏసి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు కూరం సంజీవరావు మాట్లాడారు. ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని భేషరతుగా విరమించుకోవాలని సంజీవరావు డిమాండ్ చేశారు. ఇలాంటి అనాలోచిత తీర్మానాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఆదివాసీల హక్కులను, చట్టాలను, మూలాలను సమూలంగా నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పుతామని హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న గిరిజన ప్రజాప్రతినిధులు రాజీనామా చేసి ప్రత్యక్ష ఉద్యమంలోకి రావాలని పిలుపు నిచ్చారు. తమ ఉనికికే పెను ముప్పు అయిన బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మాన ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వెనుకకు తీసుకునే వరకు పెద్దయెత్తున దశలవారీగా ఉద్యమాలు కొనసాగిస్తామని సంజీవరావు తెలిపారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ప్రమద్వరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కివ్వాక సర్పంచ్ మడివి రాజులు, మారేడుబాక సర్పంచ్ మడకం తిరుపతమ్మ, జెఏసి నాయకులు వర్సా నాగేశ్వరరావు, మడకం నాగేశ్వరరావు, పైదా పరమేష్, మడకం వెంకటేష్, చిన్నబాబు, కంటిపల్లి పాండురాజు, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయాలు ఆ ఇటిక బట్టీలు

## ఊపిరాడదు ....దారి కనిపించదు .... ఒకపక్క మంచు.... మరో పక్క పొగ ....



ఉండి. ఏప్రిల్17. ప్రభాతవార్త: రాష్ట్రీయ రహదారి ఉండి గణపవరం రోడ్డులో ఇటుక బట్టీలు ప్రమాదాలకు నిలయాలుగా దర్శనమిస్తున్నాయి .ఆ రహదారి గుండా రోజు వందలాదిమంది ప్రయాణికులు ,వాహనాలు ,సైకిళ్లు, మోటార్ సైకిల్ ,లారీలు, బస్సులు, రాకపోకలు సాగిస్తూ ఉంటాయి .ఇంతటి ప్రాధాన్యత గల ఆ రహదారి ప్రక్కన ఇటుక బట్టీలు ఉండటంవల్ల వాహనదారులు, ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు .ఇటుక బట్టీలలో ఇటుక కాల్చే సమయంలో దట్టమైన పొగ రోడ్డు పొడవున వ్యాపించడంతో దారి కనిపించక ఊపిరాడక అనేక ప్రమాదాలు సంభవించిన సంఘటన కొకొల్లలుగా ఉన్నాయి .కొన్ని సందర్భాలలో ఎదురు,ఎదురుగా వాహనాలు ఢీకొట్టడంతో ప్రాణాలు సైతం గాలిలో కలిసిపోయిన సంఘటనలు ఉన్నాయంటే అతిశక్తి కాదు .మరోపక్క రోడ్డుకి ఇరువైపులా ఇటుకలతోపాటు,ఊ క, కాలిన బూడిద, రోడ్డు ప్రక్కనే వేయడంతో ఆ దూళి ,దుమ్ము ,ప్రయాణికులు, వాహనదారులు, ప్రజల కళ్ళల్లో పడటంతో ప్రమాదాలు సమభవిస్తూనాయనే ప్రచారం జోరుగా సాగుతుంది .ఇటుక బట్టీల సమీపంలో ప్రమాదాలు సంబంధించి ప్రాణాలు గాలిలో కలిసిపోయిన ,ప్రమాదాలు సంభవిస్తున్న అధికార యంత్రాంగం, సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది .ఎన్ని ప్రాణాలు గాల్లో కలిసిపోవాలి ,ఎన్ని ప్రమాదాలు సంభవించి వాహనదారులు ప్రజలు క్షేత్రగత్తులు అవ్వాలి అనే ప్రశ్నలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి .ఆ ఇటుక బట్టీల నిర్వహణ నిషేధించటంలో ఎందుకు అధికారులు మీన మేషాలు లెక్కపడుతున్నారు అనేది వెయ్యి డాలర్ల శేష ప్రశ్నగా ప్రసారం సాగుతుంది .గతంలో ఆ ఇటుక బట్టీల సమీపంలో ప్రమాదాలు సంభవించి ప్రాణాలు గాలిలో కలిసిపోయిన సంఘటనలను పలువురు వాహనదారులు గుర్తు చేస్తున్నారు .

**గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ....**

గతంలో ఆ ఇటుక బట్టీల సమీపంలో పలు ప్రమాదాలు సంభవించి పలువురు ప్రాణాలు గాల్లో కలిసిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఈ ప్రమాదం దృష్టిలో పెట్టుకొని అప్పటి తాసిల్దారులుగా పనిచేసిన గుత్తుల నాగేశ్వరరావు, గుబ్బల వెంకటేశ్వరరావు ,లు అక్కడ ఇటుక బట్టిలు నిర్వహణ నిషేధించినట్లు పలువురు వాహనదారులు గుర్తు చేస్తున్నారు. .అప్పట్లో అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని నీతికి నిజాయితీకి కట్టుబడి విధి నిర్వహణ చేసేవారిని ప్రసారం జోరుగా సాగుతుంది .వారి పదవి



కాలం ముగియటం (,రిటైర్మెంట్ )అవటం ఇటీవల వచ్చిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించటం,అటువైపు కన్నెత్తి చూడకపోవడం ,సమాచారం ఉన్న పట్టించుకోకపోవడం ,వంటి కారణాలవల్ల ,రాష్ట్రీయ రహదారి పక్కన ఇటుకబట్టీల నిర్వహణ ,యధా రాజా ,తథా ప్రజా అనే సందంగా ఇటుక బట్టీల నిర్వహణ యదేచగా సాగుతుందనే వాదనలు బలంగామండలంలో వినిపిస్తున్నాయి.ఇప్పటికైనాఅధికార యంత్రాంగం ,సంబంధిత అధికారులు స్పందించి బట్టీల నిర్వహణను అదుపు చేసి ,ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాల్లో కలిసిపోక ముందే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఇటుక బట్టీల నిర్వహణ నిషేధించాలని ప్రజా సంఘాల నాయకులు ,స్వచ్ఛంద సంస్థల నాయకులు ,అభ్యుదయవాదులు, కోరుకుంటున్నారు .

# మంచినీటిని ఏర్పాటు చేయండి మహాప్రభో



లింగపాలెం (చింతలపూడి) ప్రభాతవార్త ఏప్రిల్ 17: పట్టణంలో ఎస్టి హస్టల్ వెనుక నివసీస్తున్న ప్రజలు మాకు త్రాగునిరు కల్పించాలని,స్పంధన కార్యక్రమం వద్ద దర్నా చిన్నపిల్లలు నుండి పెద్దవారు వరకు గుక్కెడు మంచినిటి కోసం పడిగాపులుఎండలు మండుతున్నాయని, గొంతెడు పోతుందని,చిన్నారులతో ఆందోళనసమస్యను వెంటనే పరిష్కరిచి వెంటనే మంచినీటిని అందించాలని పలువురు కోరుతున్నారు

# మానవ హక్కులను కాల కాలరాస్తున్న పుంగనూరు యస్.ఐ. ని సస్పెండ్ చేయాలి



మొగల్తూరు ఏప్రిల్ 1 7 ప్రభాతవార్త : ఇటివల జరిగిన చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం దళిత ప్రజలను అవమానించి యస్ఐ విధులను ఉండీ తొలిగించాలని పశ్చిమగోదావరి జిల్లా మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లి నాగరాజు డిమాండ్ చేశారు సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని అడిగి నందుకు యస్ఐ దళితులను కొట్టి బండాబూతులు తిట్టాడుఅన్నారు ప్రజాస్వామ్యం ఉన్నదేశంలో ప్రజలకు ప్రశ్నించే హక్కు లేదా అని ఆయన ప్రశ్నించారు అన్నాయాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి పౌరునికి ఉందాన్నారు అలాగే కొంత మంది పోలీసులు మానవ హక్కులను కాలరాసే విధంగా ప్రవర్తిస్తూ అన్నాయాలను ప్రశ్నించే వారిపై దాడులు చేస్తూ మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నారు మానవ హక్కుల సంఘం పుంగనూరు ఘటనపై కేసు సుమోటోగా నమోదు చేయాలని ఆయన డిమాండు చేశారు

# గోపాలపురంలో ముస్లింలకు రంజాన్ తోఫా



గోపాలపురం ఎప్రిల్ 17, (ప్రభాతవార్త) : ముస్లింల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు కట్టుబడి ఉందని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా గోపాలపురం మండలంలోని ముస్లిం, మైనారిటీలకు ఆయన సొంత ఖర్చులతో రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. గోపాలపురం, కరిచర్లగూడెం, కొవ్వూరుపాడు, భీమోలు గ్రామాలలో ముస్లింలకు ఈ కిట్లను అందజేశారు. గోపాలపురంలో జరిగిన ఈ కార్యక్రమానికి మరో ముఖ్యాతిధిగా పోలవరం నియోజవర్గ టీడీపీ ఇంచార్జ్ బోరగం శ్రీనివాస్ కూడా పాల్గొని కిట్లు పంపిని చేశారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ.. పండుగ దినాల్లో పేద మధ్యతరగతి కుటుంబాల వారు ఒక్కరోజైన పిండి వంటలు చేసుకుని సంతోషంగా గడపాలనే సదుద్దేశ్యంతో చంద్రబాబు నాయుడు రంజాన్ తోఫా అందజేసే వారని, అంతేకాకుండా హిందువులకు, క్రైస్తవులకు వారివారి పండుగ రోజుల్లో కానుకలను ఇచ్చేవారని చెప్పారు. కాని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాటన్నింటిని తీసివేసి కేవలం ముస్లింలను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నారని ఎద్దేవా చేసారు. ఈ సందర్భంగా ఇమామ్ లు వెంకట్రాజుకు, బోరగం శ్రీనివాసరావుకు తోటి నాయకులకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. వెంకటరాజు సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ రంజాన్ తోఫా గత ప్రభుత్వ వైభవాన్ని గుర్తు చేసింది. దీనిపై ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జ్యేష్ఠ శ్రీధర్, మద్దిపాటి రమేష్, చదలవాడ ప్రసాద్, ఈలి శరత్ బాబు, జ్యేష్ఠ శ్రీనివాసరావు, పడమటి సత్యనారాయణ, ఏస్కె సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై శిక్షణ



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయవలసిన సమయంలో తీసుకోవలసిన నాణ్యత ప్రమాణాలు, రాయవలసిన రిజిస్టర్ల గురించి కేఆర్.పురం ఏడీఏ పిజి.బుజ్జిబాబు వివరించారు. ధాన్యం కొనుగోలుపై సోమవారం మండలంలోని గుర్వాయిగూడెంలోని రైతు భరోసా కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సివిల్ సప్లయిస్ డీఎం జి.త్రివేణి (టీఏ) మాట్లాడుతూ ధాన్యంలో తేమ శాతం చూడటం, నూక శాతం తెలుసుకోవడం, తప్ప తాలు గురించి వివరించారు. జంగారెడ్డిగూడెం మండల వ్యవసాయాధికారి కేవీఎస్.పోశారావు మాట్లాడుతూ మండలంలో 630 ఎకరాల్లో వరి సాగవుతుందని, దీనికి సంబంధించి పది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. వరి కోత కోసిన రైతులు వెంటనే రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని కోరారు.

# శ్రీరామచంద్ర గ్రూపు సంస్థల సేవలు వినియోగించుకోవాలి



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం శ్రీరామచంద్ర గ్రూపు సంస్థలు ప్రారంభించి 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా మండలంలోన లక్కవరం గ్రామంలో సోమవారం వ్యాపారవేత్తలకు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీరామచంద్ర గ్రూపు సంస్థల చైర్మన్ బీవీ.కృష్ణారావు మాట్లాడుతూ 30 ఏళ్ళుగా శ్రీరామచంద్ర చిట్ ఫండ్స్, రాజ్యలక్ష్మి రామచంద్ర చిట్‌ఫండ్స్, శ్రీరామచంరద మ్యాక్స్ సొసైటీ, శ్రీరామచంద్ర విద్యాసంస్థలు, శ్రీరాచంద్ర అగ్రి అండ్ మిల్క్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, రామచంద్ర నిధి లిమిటెడ్ సంస్థల ద్వారా జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లోని వంద గ్రామలకు సేవఅందిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా అత్యుత్తమ సేవలందిస్తామని, వీటికి సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. లక్కవరం ఎస్సై దుర్గా ఉమామహేశ్వరరావు, లక్కవరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిక్కాల ఆంజనేయులు, తడికమళ్ళ గోపాలరావు, వందనపు సూర్యప్రకాష్, మహంకాళి రంగప్రసాద్, విజ్జు వీరాస్వామి నాయుడు, దల్లి ఆంజనేయరెడ్డి, కొండ్రెడ్డి వీరాస్వామి, కొండూరి రామ్మోహన్‌రావు, శ్రీరామచంద్ర విద్యాసంస్థల సెక్రటరి, కరస్పాండెంట్ జగదీష్‌కుమార్, చీఫ్ అడ్వయిజర్ చిక్కాల సత్యనారాయణ, ఏవో కె.రమేష్, పలువురు లక్కవరం గ్రామస్తులు, రైతులు, శ్రీరామచంద్ర గ్రూపు సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# మద్ది ఆలయం వద్ద మజ్జిగ చలివేంద్రం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయం వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై స్వామి, అమ్మవార్లను ఉంచి అర్చకులు కల్యాణ క్రతువు జరిపించారు. ఎండ తీవ్రత వల్ల ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మజ్జి/జ చలివేంద్రం వద్ద రూ.1116లు చెల్లించినట్లయితే వారి పేరును ఒక రోజున భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తామని కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు తగిన ఏర్పాట్లు చేశారని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు కీసరి సరితా విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## కరోనా విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ గోపాల్ రాజు





గణపవరం ఏప్రిల్ 17 ప్రభాతవార్త: ప్రజలు కరోనా విషయంలో జాగ్రత్తలు పాటించాలని భీమవరం నల్లపురాజు వెంకటరాజు హాస్పిటల్ డాక్టర్ ఎన్ వి గోపాల్ రాజు అన్నారు. గణపవరం కమ్యూనిటీ పారామెడికల్ ప్రైమరి హెల్త్ కేర్ (పి ఎం పి) అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లపురాజు హాస్పిటల్ సౌజన్యంతో వైద్య విజ్ఞాన సదస్సు మండల పి ఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు మండా సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన గణపవరం లైన్స్ క్లబ్ భవనంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లపురాజు హాస్పిటల్ డాక్టర్ పి లక్ష్మీ ప్రత్యూష, పి ఎం పి జిల్లా అధ్యక్షుడు ఏ ఆర్ కే పరమేశ్వర్లు మాట్లాడుతూ స్త్రీల లో సహజంగా వచ్చే వివిధ రకాల వ్యాధుల గురించి బీపీ, షుగర్, గుండె, సీజనల్ వ్యాధులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యు శివ శ్రీనివాసరావు, కెటి ఎన్ సత్యనారాయణ (నాని), అప్పారావు, పానకాలురావు, మస్తాన్ వలి, పి ఎం పి సభ్యులు పాల్గొన్నారు.

## రాయకుదురులో చలివేంద్రం ఏర్పాటు



వీరవాసరం, ప్రభాతవార్త, ఏప్రియల్17: సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు (బాబు)తెలిపారు. మండలం లోని రాయకుదురు లింగాకారం సెంటర్ లో శ్రీకృష్ణదేవరాయ నాటకళా పరిషత్ మరియు సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలంతా సమైక్యంగా , సామరస్య పూర్వక వాతావరణంలో కలిసిమెలిసి జీవించాలని కోరారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి వేసవిలో చలివేంద్రాలని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ముందుగా శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మజ్జిగ, సబ్జా వాటర్ ,కూలింగ్ వాటర్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గూడూరి ఓంకారం, గ్రామ సర్పంచ్ గెడ్డం భారతి, శ్రీ కృష్ణ దేవరాయ నాటక కళా పరిషత్తు అధ్యక్షులు గోపాలకృష్ణ, వైస్ ఎంపీపీ అడ్డాల శ్రీరామచంద్రమూర్తి, గెడ్డం భాస్కరరావు, గుడాల వెంకటేశ్వరరావు , తోట పెద్దిరాజు, అడ్డాల పుష్ప దుర్గా రమేష్, పోలిశెట్టి శివన్నారాయణ ,పోలిశెట్టి వెంకట రామకృష్ణ, అందే చంద్రశేఖర్, తాడాల వరప్రసాద్, చెల్లబోయిన రామలింగేశ్వర రావు, చెల్లబోయిన చిన్న ,జడ్డు బాబీ, మోపిదేవి వెంకన్న బాబు, తోట బుజ్జి, కాయల నాని బాబు ,మోపిదేవి శ్రీరామదుర్గ , బొరుసు ఆంజనేయులు, వాసా పెద్దింటమ్మ, గిరడా మ్మెహనరావు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నాటు సారా కాస్తున్న ఇద్దరు వ్యక్తులు రిమాండ్



టి.నర్సాపురం, ఏప్రిల్-17, ప్రభాతవార్త: మండలంలోని బొర్రంపాలెం ,కన్నప్పగూడెం గ్రామాలలో నాటు సారా తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను టి.నర్సాపురం పోలీసులు సోమవారం ఉదయం అరెస్టు చేశారు .వివరాలు ఇలా ఉన్నాయి. బొర్రంపాలెం గ్రామంలో నాటుసార అమ్ముతున్న వీరమల్ల వెంకటేశ్వరరావు అను వ్యక్తి నుండి 5 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని అతనిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపారు. అదేవిధంగాఎపిగుంట పంచాయతీ కన్నప్పగూడెం గ్రామంలో నాటు సారా తయారు చేస్తున్న వగ్గాల నాగరాజును కూడా అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఇతని వద్దవున్న 400 లీటర్ల బెల్లం ధ్వంసం చేసి, 5 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు .వీరి ఇరువురిని సోమవారం చింతలపూడి కోర్టు మేజిస్ట్రేట్ వారి ముందు హాజరు పరచగా ఇరువురికి 14 రోజులు రిమాండ్ విధించినట్లుగా ఎస్సై తెలిపారు.

## వికలాంగుడై తమ్ముంద్రు వెంకటేశ్వరరావు కి మూడు చక్రాల ట్రై సైకిల్ అందజేత



లింగపాలెం (చింతలపూడి) ప్రభుత్వ ఏప్రిల్ 17: తలపూడిమండలం చింతలపూడి గ్రామంలోనిచార్లెస్ నగర్ తుక్కులూరులో సోమవారం మానవ సేవే-మాధవ సేవ ట్రస్ట్ ద్వారా బొప్పన రాధమ్మ ఆర్థిక సహాయంతో చింతలపూడి నగర పంచాయతీ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు సొంగా ఏసుపాదం చేతుల మీద పార్టీ కార్యకర్త వికలాంగుడైన తొమ్మంద్రు వెంకటేశ్వరరావు కి మూడు చక్రాల ట్రై సైకిల్ ను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐటీడీపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో ఉన్న ఏ కుటుంబానికి కష్టం వచ్చిన తెలుగుదేశం పార్టీ కచ్చితంగా సహాయ సహకారాలు అందిస్తుందని, తెలుగుదేశం పార్టీ 2024 లో అధికారంలోకి రావడానికి మా శాయశక్తుల కృషి చేస్తున్నామని అన్నారు చింతలపూడి నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లి శ్రీను మాట్లాడుతూలి చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా పనిచేసుకుంటూ వెళ్తున్నామని, 2024 లో తెలుగుదేశం పార్టీ జెండా చింతలపూడి నియోజకవర్గంలో ఎగరవేసి ఎమ్మెల్యే సీటు కైవసం చేసుకోవడమే మా ప్రధాన ధ్యేయంగా పేదవారికి సహాయం చేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు చింతలపూడి నియోజకవర్గంలో చేయడానికి శక్తి వంచన లేకుండా పార్టీ కోసం పనిచేస్తున్నామని అన్నారు లబ్ధిదారుడైన తొమ్మంద్రు వెంకటేశ్వరరావు మరియు అతని కుటుంబ సభ్యులు మూడు చక్రాల ట్రై సైకిల్ తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని చాలా ఆనందం వ్యక్తం చేశారు

# దేశ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆదానిలకు దోచిపెడుతున్న మోడీకి బుద్ధి చెప్పాలి





ఉండి, ఏప్రిల్ 17 ప్రభాత వార్త: : దేశ ప్రజల సంపద ప్రభుత్వ రంగ సంస్థలను ప్రధాని మోడీ అదానీ, అంబానీలకు దోచిపెడుతుతూ దేశానికి తీరని ద్రోహం చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం,సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ధ్వజమెత్తారు. ప్రజా వ్యతిరేక, నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకోవాలనే నినాదంతో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఉండిలో ప్రచార భేరి పాదయాత్ర నిర్వహించారు. ఈ ప్రచార భేరీ యాత్రలో భీమారావు,బలరాం మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా విక్రయిస్తూ దేశద్రోహానికి పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. మోడీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగాన్ని మనుస్మృతి ఆధారంగా హిందూ రాజ్యంగా మార్చేందుకు కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కార్పొరేట్ అనుకూల విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి చైతన్యం కల్పించడానికే ప్రచార బేరి యాత్ర అన్నారు. మోడీ రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నా ముఖ్యమంత్రి జగన్ కు చీమకుట్టినట్టైనా లేదన్నారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వాసితుల సమస్యల పరిష్కారం, కడప ఉక్కు పరిశ్రమ, విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి నిధులు తెస్తానన్న జగన్ తన కేసులకు భయపడి మోడీ వద్ద సాగిల పడుతున్నారని విమర్శించారు. బిజెపి కనుసన్నలలో జగన్ పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రచార బేరి యాత్రలో సిపిఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకటరావు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సనపల శ్రీనివాస్,పతివాడ గణపతి,బడ్డాని వెంకటరమణ, బేవర స్వామి నాయుడు, గెద్దా నరశింహారాజు, సిపిఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్, సిపిఎం నాయకులు చీర్ల శేషు, కలిదిండి సూర్యనారాయణ రాజు, నిమ్మితి కిషోర్, కింతాడ రమేష్, మజ్జి నాగేశ్వరరావు, కడలి నాగేశ్వరరావు, రామకూరి వెంకటరత్నం, నక్కా వెంకటేశ్వర్లు, నక్కా గోవిందు, బొడ్డుపల్లి ఆదాము, సిపిఐ నాయకులు సనపల శ్రీను, పతివాడ గణపతి, పెద్దింటి సింహాచలం, బెవర రామానాయుడు, గెద్దా నరసింహారావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సుల అమల్లో నిర్లక్ష్యం తగదు



భీమవరం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమల్లో మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన స్పందన కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో ప్రతి నెలా మండలాల్లో జరిగే సివిల్ రైట్స్ డే లను పగడ్బందీగా అమలు చెయ్యాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 20 మండలాల్లో జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలు చేయడంలో మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కెవిపిఎస్ ఆధ్వర్యాన అన్ని దళిత సంఘాలతో కలిపి జస్టిస్ పున్నయ్య గారితో కులవివక్ష, అంటరాని తనం పై రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేశామని గుర్తుచేశారు. సుమారు 360 కులవివక్ష రూపాలు ఆరోజు బయటపడ్డాయని తెలిపారు. వాటిపై జస్టిస్ పున్నయ్య కమిషన్ కొన్ని సిఫార్సులను ప్రభుత్వానికి అందించిందని గుర్తుచేశారు. అందులో భాగంగా ప్రతీ నెల ఆఖరి రోజున (30 లేదా 31వ తేదీలలో ) మండలంలో ఉన్న ఒక గ్రామంలో అన్ని కులాలు వారితో సమావేశం జరిపి వారికి కులవివక్ష, అంటరానితనం వంటి అమానవీయ ఆచారాలపై అవగాహన కల్పించాలన్నారు. చట్టాలపై అవగాహన కల్పించి మనుషులందరూ సమానమే అని సోదరభావం కల్పించాల్సి ఉందన్నారు. కానీ నేడు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను మండల స్థాయి అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంతో విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ఊరి ఉమ్మడిగా పంచాయతీ కార్యాలయంలో అన్ని కులాలు వారితో జరపాల్సిన సివిల్ రైట్స్ డే ను కేవలం దళిత పేటల్లో జరిపి తూతూ మంత్రంగా ముగించేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటీవల కాలంలో పెనుమంత్రలో దళిత పేటలో కేవలం వీఆర్వో ను పంపించి సంతకాలు సేకరణ జరిపి సమావేశం జరిగినట్లు చూపించారని ఆరోపించారు. మండల తహసీల్దార్ లు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. కులవివక్ష, అంటరానితనంపై కనీసం చర్యలు కూడా తీసుకొనే పరిస్థితి జిల్లాలో లేదని మండిపడ్డారు. దళితుల పట్ల అధికారుల వైఖరి మార్చుకోవాలని సూచించారు. పెనుమంత్ర మండలంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తహసీల్దార్ పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లాలో ప్రతినెలా జరిగే సివిల్ రైట్స్ డే ను పగడ్బందిగా అమలు చెయ్యాలని క్రాంతి బాబు డిమాండ్ చేశారు. కేవలం దళిత పేటల్లో నిర్వహిస్తే ఆ సమావేశాలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. తక్షణం జిల్లా అధికారులు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల అమలుపై అన్ని మండల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ పి.సుందర రామిరెడ్డి స్పందిస్తూ అన్ని మండలాల్లో అధికారులకు ఆదేశాలు ఇస్తామని తెలిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు తనుకుల చంటి బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 'విడుదల పార్ట్ 1' సక్సెస్ ఆనందం



విలక్షణ దర్శకుడు వెట్రీ మారన్ దర్శకత్వం వహించిన తమిళ చిత్రం 'విడుతలై' మొదటి భాగం మార్చి 31న థియేటర్లలో తెలుగులో 'విడుదల' పేరుతో రిలీజైంది.. ఈసినిమా ప్రేక్షకులు, విమర్శకుల నుంచి అద్భుతమైన టాక్‌ను అందుకుని విజయవంతంగా నడుస్తోంది. ఈ చిత్రం ఏప్రిల్ 15న తెలుగులో ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల చేశారు. విజయ్ సేతుపతి, సూరి ప్రధానపాత్రలో నటించిన ఈచిత్రానికి అందరి నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది.. .తెలుగులో ఈసినిమాకు వచ్చిన స్పందన చూసిన తర్వాత తమిళ చిత్ర నిర్మాత ఎల్రెడ్‌కుమార్ తెలుగు వెర్షన్ నిర్మాత అల్లు అరవింద్‌ను కలిశారు.. ఈసినిమా రెండు భాషల్లో ఘన విజయం సాధించినందుకు వారిద్దరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. ప్రేక్షకుల నుంచి పాజిటివ్ స్పందన రావటంతో మేకర్స్ సంతోషంగా ఉన్నారు. తెలుగు ప్రేక్షకులు ఈచిత్రాన్ని తమ సినిమాగా ఆదరించటం పట్ల ఎల్రెడ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.. ఈచిత్రానికి ఇళయరాజా సంగీతం అందించారు.

# ముత్తయ్య మురళీధరన్ బర్త్‌డే స్పెషల్ '800' ఫస్ట్‌లుక్

16 అరుదైన ప్రపంచ రికార్డులతో, వరల్డ్ క్రికెట్‌లో తనకంటూ ఒక ప్రత్యేస్థానాన్ని సంపాదించుకున్న లెజెండరీ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్.. ఈస్పిన్ మాంత్రికుడు 2002లో విస్డెన్స్ క్రికెటర్స్ అల్మా నాక్ చేత అత్యుత్తమ టెస్ట్ మ్యాచ్ బౌలర్‌గా పేరొందారు. 2017లో ఐసిసి క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి ప్రవేశించిన మొదటి శ్రీలంక క్రికెటర్ మురళీధరన్.. 800 లెజెండరీ స్పిన్నర్‌పై రూపొందుతున్న బయోపిక్ మూవీ.. ఈచిత్రానికి రచన, దర్శ కత్వం ఎంఎస్ శ్రీపతి, స్లమ్‌డాగ్ మిలియనీర్ మధుర్ మిట్టల్ స్పిన్ మాంత్రికుడి పాత్ర పోషిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు. కెరీర్‌లో 800 టెస్ట్ వికెట్లు తీసిన ఏకైక ఆఫ్ స్పిన్నర్ బౌలర్‌గా అరుదైన రికార్డు మురళీధరన్ ఖాతాలో ఉంది.. అందుకే ఈచిత్రానికి '800' అనే టైటిల్‌ను పెట్టారు. ఏప్రిల్ 17న మురళీకి 51 ఏళ్లు నిండాయి.. ప్రత్యేక పుట్టినరోజు కానుకగా, మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. మధుర్ మిట్టల్ మురళీ పాత్ర కోసం ప్రత్యేకంగా మేకోవర్ అయ్యారు. . పొట్టి జుట్టు, ఫ్రెంచ్ గడ్డంతో మధుర్ మురళి లాగా కన్పిస్తున్నారు.. అతని ముఖంపై బెయిల్స్‌తో వికెట్ల ప్రతిబింభాన్ని మనం చూడవచ్చు... తాజాగా సోమవారం మోషన్ పోస్టర్‌ను కూడ ఆవిష్కరించారు.. ఈ స్పోర్ట్స్ డ్రామా సివిల్ వార్ నడుమ మురళీ చేసిన ప్రమాణం, అత్యంత విజయవంతమైన బౌలర్‌గా ఎదిగి, టెస్ట్ మ్యాచ్‌కు సగటున ఆరు వికెట్లు తీసిన అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా జర్నీని ప్రజెంట్ చేయనుంది.. ఆసక్తికర విషయం ఏంటంటే.. మురళీకి తమిళనాడులో మూలాలు ఉన్నాయి.. అతని తాతలు భారతీయులు, బ్రిటీషువారు అక్కడ టీ తోటల్లో పనిచేయటానికి వారిని శ్రీలంకకు తీసుకెళ్లారు. శ్రీపతి ఈ చిత్రం గురించి చెబుతూ, 800 అనేది మురళీ క్రికెట్ కెరీర్ చుట్టూ ఉన్న కథ మాత్రమే కాదని, మానవ ధైర్య సాహసాల కథ అన్నారు. ఈ చిత్రం తన పట్టుదల, సంకల్పం ద్వారా అసమానతులకు వ్యతిరేకంగా నిలబడిన ఒక సాధారణ వ్యక్తి లెజెండ్‌గా మారిన స్ఫూర్తిదాయకమైన కథ అన్నారు. ఆస్కార్ విన్నింగ్ స్లమ్‌డాగ్ మిలియనీర్‌లో సలీమ్ మాలిక్ పాత్రలో తన నటనకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్న మధుర్ మిట్టల్ ఈ అవకాశం రావటంపై ఆనందం వ్యక్తం చేశారు. మురళీధరన్ లాంటి లెజెండ్ కథను తెరపైకి తీసుకురావటం గౌవరంగా భావిస్తున్నానని అన్నారు. అతను క్రికెటర్‌గా మనందరికీ తెలుసు కానీ, జీవితంలో విజయం సాధించటానికి అసమానతలను అధిగమించిన వ్యక్తిగా అతని గుఇరంచి సినిమాలో చాలా ఉన్నాయన్నారు.. ఇది దశాబ్దాలుగా తరతరాలుగా యువకులకు స్ఫూర్తిస్తుందని అన్నారు. మూవీ ట్రైన్ మోషన్ పిక్చర్స్, వివేక్ రంగాచారి నిర్మిస్తున్న ఈచిత్రం ఈఏడాదిలో విడుదల కానుంది.



**లక్ష్యం, లౌక్యం వంటి సూపర్‌హిట్ సినిమాల తర్వాత గోపీచంద్ , డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'రామబాణం'.. వరుస విజయాలతో దూసుకుపోతున్న అగ్రనిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. డింపుల్ హాయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. జగపతిబాబు, ఖుష్బూ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మే 5న థియేటర్లలో విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మీడియాతో మాట్లాడారు.**



## మంచి విజయాలతో సక్సెస్‌ఫుల్ సంస్థగా ఎదిగాం.

**ఈ సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయి?**
ఒక మంచి సినిమా తీయాలనే ఆలోచనలతోనే ముందుకు వెళ్తున్నాం.. రామబాణం మూవీ అలాగే తీశాం.. శ్రీవాస్ గారు ఈ కథ చెప్పినపుడు ఇదొక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అవుతుందని అన్పించింది.

**లక్ష్యం, లౌక్యం తర్వాత గోపీచంద్-శ్రీఇవాస్ కాంబినేషన్‌లో వస్తున్నమూవీ కదా.. ఎలాంటి కృషి చేశారు?**
ప్రొడక్షన్ సైడ్ మేం చేయాల్సింది చేశాం.. మా పూర్తి సహకారం అందించాం.. శ్రీవాస్‌గారు దీన్ని ఒక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించాలి అనుకున్నారు.. బ్రదర్ సెంటిమెంట్ మీద రన్ అవుతుంది.. ఈసినిమా లక్ష్యం, లౌక్యం సినిమాల తరహాలోనే యాక్షన్‌తోపాటు ఫ్యామిలీ సెంటిమెంట్ కూడ ఉంటుంది.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో ఒకేసారి ఎక్కువ సంఖ్యలో సినిమాలు చేయటం ఎలా సాధ్యమవుతోంది?**
మేం ప్రొడక్షన్ స్టార్ట్ చేయటమే ఫ్యాక్టరీ మోడల్‌లో ప్రారంభించాం.. నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టటానికి ముందే ఫిల్మ్ ఇండస్ట్రీ గురించి చాలా రీసెర్చ్ చేశాం. మిగతా కొత్త నిర్మాతల్లాగా ఒకట్రెండు సినిమాలుకాకుండా, ఒకేసారి ఎక్కువ సినిమాలు తీస్తూ, ఒకటి కాకపోతే మరొకటి విజయం సాధిస్తుందనే నమ్మకంతో ముందుకు వెళ్తున్నాం.. మాకు ఇతర వ్యాపారాలు కూడ ఉన్నాయి. సినిమా రంగంలోకి కేవలం వ్యాపారం కోణంలో కాకుండా సినిమామీద ఉన్న ఇష్టంతో అడుగుపెట్టాం.. మంచి విజయాలతో విజయవంతమైన సంస్థగా ఎదిగాం.

**'రామబాణం' టైటిల్‌ను బాలకృష్ణ సూచించారని పెట్టారా?**
ఈసినిమా కోసం చాలా టైటిల్స్ పరిశీలించాం.. బాలకృష్ణగారు రామబాణం టైటిల్ సూచించారు. ఇది అన్నదమ్ముల కథ కావటంతో టైటిల్ సరిగ్గా సరిపోతుందన్న ఉద్దేశ్యంతో రామబాణం ఖరారు చేశాం.

**మీ వారసులను కూడ సినిమా రంగంలోకి తీసుకొస్తున్నారా?**
మా అబ్బాయి వ్యాపారం చూసుకుంటున్నాడు. మా అమ్మాయికి మాత్రం సినిమాపై ఆసక్తి ఉంది.. ప్రస్తుతం శర్వానంద్ గారితో చేస్తున్న ఒక సినిమా విషయంలో తన ప్రమేయం ఉంది..

**సినిమాల్లో రావటానికి మీకు స్ఫూర్తి ఎవరు?**
సినిమానే నాకు స్ఫూర్తి అండి..నేను సినిమా రంగంలోకి అడుగుపెట్టే సమయానికి చాలా నిర్మాణ సంస్థలున్నాయి.. వాటిలో మా ప్రత్యేకతను చాటుకోవటానికి ముందునుంచే పక్కా ప్రణాళికతో అడుగుపెట్టాం.



చెన్నై అన్నా వర్సిటీలో పొన్నియిన్ సెల్వన్ 2 వేడుకలో సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్, నటీనటులు

# 'విరూపాక్ష' కచ్చితంగా హిట్ అవుతుంది: సాయిధరమ్ తేజ్





సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా థ్రిల్లర్ 'విరూపాక్ష'.. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కార్తీక్ దండు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు బి. సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందించారు. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఏలూరులోని సిఆర్‌రెడ్డి కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, అమ్మా ఐ లవ్యూ.. ఈసినిమాను నీ కోసం వైష్ణవ్ కోసం చేశాను అమ్మా అంటూ పేర్కొన్నారు. 2009లో సినిమా జర్నీ స్టార్టయ్యిందని, ఐదేళ్ల తర్వాత నా తొలి సినిమా రిలీజ్ అయిందన్నారు. 2016 వరకు వెనక్కి చూసుకోవాల్సిన పనిలేదన్నారు. నన్ను యాక్సెప్ట్ చేసి, హిట్లు ఇచ్చారని, ఆ తర్వాత వరుసగా ఆరు ఫ్లాపులు వచ్చాయన్నారు. నన్ను నను రీ కనెక్ట చేసుకున్నానని, 2019 ఏప్రిల్ వరకు నేర్చుకుంటూనే ఉన్నానని అన్నారు. చిత్రలహరి మూవీతో బయటకు వచ్చానన్నారు. ఆసినిమాకు సుకుమార్‌గారు గెస్ట్‌గా వచ్చారని గుర్తుచేసు కున్నారు.. నేను ఎంత కష్టపడ్డా మీప్రేమను పొందుతూనే ఉన్నానని అన్నారు. మీరంతా కూడ కష్టపడి గొప్పవాళ్లు కావాలని కోరుకుంటున్నానని అన్నారు.. కాలర్ ఎగరేసేలా ఈసినిమా ఉండబోతోందని అన్నారు. మా ముగ్గురు మామయ్యల వలనే నేను ఈ రోజు స్టేజ్ మీద ఉన్నానని సాయిధరమ్‌తేజ్ పేర్కొన్నారు. సుకుమార్ మాట్లాడుతూ, ఈచిత్రం గురించి చెప్పాలంటే చాలా మాట్లాడాలని, ఓ మంచి కథతో వచ్చాడని అన్నారు. దర్శకుడు ఈచిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడని అన్నారు. ఈచిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని చెప్పారు.. సాయిధరమ్‌తేజ్ సెట్‌లో ఒక్కొక్క అక్షరాన్ని పట్టిపట్టి నేర్చుకుంటున్నాడని, ఇది అయనకు నటుడిగానూ పునర్జన్మ లాంటిదన్నారు. ఆ ప్రమాదం జరిగిన తర్వాత సాయి నటించిన మొదటి సినిమా అన్నారు. ఇది పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో బివిఎస్‌ఎన్‌ప్రసాద్ మాట్లాడుతూ, ఇదే గ్రౌండ్‌లో ఆటలు ఆడా మని, తాను ఇక్కడే చదువుకున్నానని అన్నారు. సుకుమార్‌గారితో ఈసినిమాను నిర్మించటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా కోసం ప్రతిఒక్కరూ అద్భుతంగా నటించారని అన్నారు. ఇది మంచి చ్రిరం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు కార్తీక్ దండు, సంయుక్త మీనన్, సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్, లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్, ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర, సాయిచంద్, అంబికా కృష్ణ, బాలకృష్ణరావు, కెమెరామెన్ శ్యాందత్, మహిబాబు, మాగంటి బాబు, చంటి తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో లుక్: ప్రగ్యానయన్

# 'టక్కర్' కోసం సిద్ధార్థ్ సరికొత్త అవతార్

చార్మింగ్ హీరో సిద్ధార్థ్ తాజాగా టక్కర్ అనే సినిమాతో సరికొత్తగా అలరించటానికి రాబోతున్నారు. ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ తెలుగులో



విడుదల చేస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మే 26న ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో విఉడదల కానుంది.. కాగా ఏప్రిల్ 17న సిద్ధార్థ్ పుట్టినరోజు సందర్భంగా టక్కర్ మూవీ టీజర్‌ను విడుదల చేశారు.. రొమాన్స్, యాక్షన్ మేళవింపుతో రూపొందిన టక్కర్ టీజర్ ఆకట్టుకుంటోంది.. ఈ టీజర్‌లో సిద్ధార్థ్ సరికొత్త మేకోవర్‌లోకన్పిస్తున్నారు. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను అలరించటం ఖాయమని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. ఈచిత్రంలో అభిమన్యుసింఘ్, యోగిబాబు, మునీశ్ కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్ తదితరులు నటిస్తున్నారు.


# 'భారతీయులందరూ చూడాల్సిన సినిమా'

నీరోజ్ పుచ్చా, సోనమ్ టెండప్, సుభా రంజన్, మహేందర్ బర్గాస్ హీరోలుగా, సమైరా నందు, రాజేశ్వరి చక్రవర్తి, పెడెన్ నాంగ్యాల్ హీరోయిన్లుగా నటించిన ఇసినమా భారతీయన్స్.. భారత్-అమెరికన్ క్రియేషన్స్ పతాంకపై డాక్టర్ శంకర్ నాయుడు అడుసుమిల్లి నిర్మించారు. ప్రముఖ రచయిత, ప్రేమ కథా చిత్రాల స్పెషలిస్టు దీన్‌రాజ్ ఈ దేశభక్తి చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు తాజాగా ప్రసాద్




ల్యాబ్స్‌లో వీక్షించారు.. ప్రీమియర్ అనంతరం చాలా మంచి సినిమా తీశారని యూనిట్‌ను ఆయన అభినందించారు. ప్రేక్షకులు తప్పకుండా చూడాల్సిన చిత్రాన్ని ప్రోత్సహించాలన్నారు. దేశ సమైక్యత, భారతీయ సైనికుల వీరగాధ గురించి ఇటువంటి మంచి దేశభక్తి సినిమా తీయంటం అభినందనీయమని అన్నారు. దర్శక, నిర్మాతలు యువతకు చక్కటి సినిమా అందిస్తున్నారని అన్నారు. చాలా సంతోషం అన్నారు. దేశభక్తి చిత్రాలను యువత, ప్రేక్షకులు చూడాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమలో తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు ప్రముఖ దర్శకుడు, నటుడు కాశీ విశ్వనాథ్, నిర్మాత డాక్టర్ శంకర్‌నాయుడు అడుసుమిల్లి, దర్శకుడు దీనరాజ్, హీరోల్లో ఒకరైన నీరోజ్, హీరోయిన్లలో ఒకరైన సమైరా నందు తదితరులు మాట్లాడారు.

# 'హను-మాన్' షూటింగ్ కంప్లీట్



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న తొలి చిత్రం 'హను- మాన్'. టాలెంటెడ్ హీరో తేజ సజ్జా హీరోగా నటించిన ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈచిత్రం షూటింగ్ పూర్తయిందని మేకర్స్ ప్రకటించారు. షూటింగ్ చివరి రోజు అద్భుతమైన లొకేషన్‌ను చూపించే వీడియోను మేకర్స్ షేర్ చేశారు. ప్రొడక్షన్ పనులు పూర్తిచేయటానికి 130 వర్కింగ్ డేస్ పట్టిందని తెలిపారు. ఈచిత్రం భారతదేశం అంతటా చిత్రీకరించబడిందని అన్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయని తెలిపారు. దర్శకుడు ప్రశాంత్ వర్మ తన చిత్రాలన్నింటి కంటే బెస్ట్ క్వాలిటీతో పాటు ప్రేక్షకుల అంచాలను అందుకోవటం కోసం ఈ సినిమా పై ఎక్కువ సమయం కేటాయించారు. తెలుగు, హిందీ, మరాఠీ, కన్నడ, మల యాళం, ఇంగ్లీషు, స్పానిష్, కొరియన్, చైనీస్.జపనీస్ సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్ మూవీగా విడుదల కానుంది.. త్వరలో విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.. ఈచిత్రంలో తేజ సజ్జ సరసన అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వినయ్ రాయ్ విలన్‌గా, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలక పాత్రలో కన్పించనున్నారు. శ్రీమతి చైతన్య సమర్పణలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పై కె.నిరంజన్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు..

# రెడ్డి మల్టీప్లెక్స్ మూవీస చిత్రాలు ప్రారంభం



ప్రతిరోజు సినిమా ఇండస్ట్రీకి కోటి కలలతో వచ్చేవారు ఎంతో మంది ఉంటారు. ఆ కలలను సాకారం చేయటం కోసం రెడ్డీస్ మల్టీప్లెక్స్ మూవీస్ ప్రై.లి. ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించినట్టు యువ నిర్మాత విజయ్‌రెడ్డి తెలిపారు. లాంగ్ టర్మ్ ప్లానింగ్‌తో వరుస చిత్రాలు నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.సోమవారం రామానాయుడు స్టూడియోస్ లో మూడు సినిమాలను పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు.. రెడ్డీస్ మల్టీప్లెక్స్ మూవీస్ ప్రై.లి. సంస్థలోప్రొడక్షన్ నెంబర్1గా తెరకెక్కిస్తున్న సినిమా సోషల్ వర్కర్స్, ప్రసాద్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాలో 8మంది హీరోయిన్లు ప్రధానపాత్రల్లో కన్పించనున్నారు. మహేందర్‌రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ మిత్ర మూవీస్ భాగస్వామ్యంతో రెడ్డీస్ మల్లీప్లెక్స్ సంస్థ నిర్మిస్తున్న సినిమా 'కోబలి'. ఇందులో మిత్ర ప్రధాన పాత్రధారి మరియు సహనిర్మాత.. ఈరెండు చిత్రాల పూజా కార్యక్రమాలకు ప్రముఖ నటుడు బాబూమోహన్, పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. తొలి సన్నివేశానికి బాబూ మోహన్ క్లాప్ ఇచ్చారు. ఈ రెండు సినిమాలతోపాటు హ్యాపీ విమెన్స్‌డే సినిమాను రెడ్డీస్ సంస్థ ప్రకటించింది..

# చర్మానికి నిత్యం మెరుపు..



మాయిశ్చరైజర్లు, క్రీంలెన్ని రాసినా కొందరు చర్మం మెరవదు.కొన్ని పద్ధతులను పాటిస్తే చర్మాన్ని నిత్యం తాజాగా ఉంచుకోవచ్చు.

4-2-7 పద్ధతి.. క్లెన్సింగ్ చేసేటప్పుడు ముఖానికి నాలుగు నిమిషాలు ఆలివ్ లేదా కొబ్బరి నూనెతో మృదువుగా మర్దనా చేయాలి. ఆ తర్వాత ఆపిల్ సిడార్, వెనిగర్ ఉన్న ఫోమింగ్ క్లెన్సర్‌తో రెండు నిమిషాలు రుద్దాలి. ఇవర్లో నాలుగు నిమిషాలు నీటితో ముఖాన్ని మసాజ్ చేస్తూ శుభ్రపరచాలి. మేకప్‌ను తొలగించాలన్నా లేదా మేకప్ ముందు ముఖాన్ని మురికి లేకుండా శుభ్రపరచాలన్నా ఈ పద్ధతి పాటించాలి. అప్పుడే రక్తప్రసరణ బాగా జరిగి ముఖం తాజాగా ఉంటుంది. ఫౌండేషన్ వంటివి చర్మంలో కలిసి మరింత మృదువుగా మారుతుంది.

**ఎలా చేయాలంటే..** ముఖాన్ని క్లెన్సింగ్ చేసేటప్పుడు జిడ్డు ఎక్కువగా చేరే నుదురు, ముక్కు రెండువైపులా ఉండే ప్రాంతాన్ని మర్దన చేయాలి. ఆ తర్వాత పొడిగా ఉండే చెక్కిళ్ల ప్రాంతమైన యూ జోన్‌ను ఎంచుకోవాలి.

**మూడు సెకన్లు..** ముఖాన్ని క్లెన్సింగ్ చేసిన మూడు సెకన్లకు చర్మం పొడిబారుతుంది. ఇలా జరిగేలోపే జెల్లీ ప్యాక్ లేదాక్రీం తప్పనిసరి. అప్పుడే చర్మానికి తేమ అందుతుంది. ఫేషియల్ మిస్ట్ స్ప్రే చేసినా చాలు. చర్మం పొడారకుండా తేమగా మారుతుంది. అలాగే రోజులో నాలుగు లీటర్ల నీటిని తీసుకుంటే చర్మంలోని వ్యర్థాలు బయటకుపోతాయి. చర్మం హైడ్రేట్ అయ్యి తేమగా మారుతుంది.

**సహజంగా..** రసాయనాల్లేకుండా ఇంట్లో తయారుచేసే మాస్క్ వినియోగించాలి. కోడిగుడ్డు తెల్లసొనకు చెంచా తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసి, ఆరాక చల్లని నీటితో శుభ్రపరచాలి. చర్మం మృదువుగా మారుతుంది. చెంచా తేనె, రెండు చెంచాల నీటిని కలిపిన మిశ్రమాన్ని రాసి అరనిచ్చి కడిగినా ఫలితం ఉంటుంది. నిద్రపోయే ముందు రెండుమూడు రోజులకొకసారి అలా చేస్తే చర్మం తాజాగా మారుతుంది.

**రోజూ వద్దు...** వారానికి రెండుసార్లు మాత్రమే మాస్కు వేయడం మంచిది. మొదటిసారి హోంమేడ్ వినియోగించినప్పుడు చర్మానికి బూస్టర్‌గా పనిచేస్తుంది రెండు మూడు రోజుల తర్వాత సీరంలో ముంచిన షీట్ మాస్క్‌ను వేసి అరనివ్వాలి. ఆ తర్వాత తొలగిస్తే చాలు. చర్మానికి పోషకాలు అంది మృదువుగా మెరుపులీనుతుంది. ❑

# విభిన్న వృత్తిలో లక్షలు సంపాదిస్తూ..

**చిన్న వయసులోనే పెళ్లి.. పెద్ద చదువులూ చదవలేదు. భర్త, కొడుకే లోకంగా బతుకుతున్న ఆమెకు బయటి ప్రపంచమూ పెద్దగా తెలియదు. అయితేనేం విభిన్నమైన వృత్తిని ఎంచుకున్నారు. ఆన్‌లైన్ గేమింగ్‌తో రూ.లక్షలు సంపాదిస్తున్నారు. ప్రొఫెషనల్ గేమర్‌గా రాణిస్తూ.. ఆసక్తి ఉంటే ఏ రంగులోనైనా పట్టు సాధించొచ్చు అంటున్న 44 ఏళ్ల దీతూ స్లాథియా ప్రయాణమిది..**

మా రోజుల్లో అమ్మాయిలు పై చదువులు చదవట అంత తేలిక కాదు. బయటకు పంపడానికి అమ్మానాన్న భయపడేవారు. దాంతో చదువును ఇంటర్‌తోనే ఆపేయాల్సి వచ్చింది. ఇరవై ఏళ్లకే పాతికేళ్లు గడిచిపోయాయి. సొంతంగా డబ్బు సంపాదించి నా కళ్లమీద నేను నిలబడదామనే ఆలోచన కూడా నాకు ఎప్పుడూ రాలేదు' అంటారీమె.

**కొడుకే గురువు..** 'మా అబ్బాయి రోజూ ఫోన్లో ఆటలు ఆడుతూ ఉండటాన్ని గమనించేదాన్ని వాడిని చూసి నాకూ ఆడాలనిపించేది. కాకపోతే అడగటానికి బిడియపడేదాన్ని మేమిద్దరం స్నేహితుల్లా ఉంటాం. చివరికి నేనూ ఆడతానని అడిగాను. వెంటనే వాడు 'తప్పకుండా నేర్పిస్తానమ్మా' అన్నాడు. అలా 2019లో గేమింగ్ నేర్చుకోవటం మొదలు పెట్టా. మొదట్లో బిజిఎమ్ఐ (బ్యాటిల్ గ్రౌండ్ మొబైల్ ఇండియా) ఆడేదాన్ని ప్రారంభంలో ఆటను అర్థం చేసుకోడానికి కొంత సమయం పట్టింది. కానీ నేను ఏదైనా ఇట్టే నేర్చేసుకుంటా. అలా ఆటపై నాకున్న ఉత్సుకతే మరిన్ని ఆటలు నేర్చుకునేలా చేసింది. ఆడుతున్నప్పుడు ఎంతో ఆనందంగా అనిపించేది. అప్పటి వరకూ ఉదయాన్నే వంట చేసుకోవటం, పూజ, ఇంటిపని ఇవే నా లోకం. ఇప్పుడు ఉదయం 8 గంటలకే ఇంటిపని ముగించుకుని కంప్యూటర్ ముందు కూర్చుంటున్నా ఏడాది కిందట లైవ్ స్ట్రీమింగ్, గేమ్ ప్లే స్ట్రీమింగ్‌ల గురించి తెలుసుకున్నాను. నా కొడుకు వయసు వాల్లు, అంతకంటే చిన్న వాళ్లతో పోటీపడుతోంటే నాకు గేమింగ్‌పై ఆసక్తి పెరిగింది. ఇప్పుడు వాళ్లంతా గేమ్‌లో నన్ను ఫాలో అవుతుంటే చాలా సంతోషంగా అనిపిస్తుంది. ఏళ్ల తరబడి ఇంటికే పరిమితమైన నాకు ఇదంతా మంచి అనుభవం మన చుట్టూ ఎన్ని అవకాశాలు ఉన్నాయో తెలుసుకున్నాను. మొదట్లో స్నేహితులకు చెప్పినప్పుడు నవ్వుకున్నారు. తర్వాత దీని ద్వారా ఆదాయం పొందుతున్నాని తెలిసి మెచ్చుకున్నారు. వెన్ను తట్టే ప్రోత్సహించారు. ఇప్పుడు వాళ్లు కూడా గేమింగ్ నేర్చుకుంటున్నారు' అని సంబరపడతారు.



**వాళ్లు ఊరుకోరు...** నా కొడుకు, భర్త ఇంటిపనుల్లో సాయం చేస్తారు. ఎవరైనా నిరుత్సాహ పరిచినా, వాల్లు నాకు అండగా నిలబడతారు. నేను నా కొడుకుని అడగటానికి మొహమాట పడితే నేను ఈ రోజు ఇక్కడ ఉండే దాన్ని కాదు. ఆర్థిక స్వేచ్ఛ సాధించి ఉండేదాన్ని కాదు. ఇదే విషయం చాలా మంది మహిళలకు చెప్తుంటాను. అయితే వాళ్లలో ఎంతమంది ధైర్యంగా ముందడుగు వేస్తారన్నది ప్రశ్నార్థకమే. నా ఫాలోయర్లంతా నన్ను 'మమ్మా బ్లాక్‌బర్డ్' అని పిలుస్తారు. ఈ నేరుతో రూటర్ అనే గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లో 3.5 లక్షలకు పైగా నాకు ఫాలోయర్లు ఉన్నారు. ఏడాదికి రూ.1.2 లక్షల ఆదాయం పొందుతున్నా. ఇది తక్కువే కావొచ్చు కానీ నాలో చాలా ఆత్మస్థైర్యాన్ని నింపింది. వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులతో స్ట్రీమింగ్‌లో మాట్లాడటం ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఆడవాళ్లకు ఎన్నో అవరోధాలు. చదువు లేనివాళ్లకైతే ఇంకా కష్టతరమౌతుంది. ప్రొఫెషనల్ గేమింగ్‌తో ఆడవాళ్లు ఇల్లు చూసుకుంటూనే ఆదాయమూ పొందవచ్చు. ప్రతి గృహిణీ దీన్ని ఉపాధి మార్గంగా ఎంచుకోవచ్చని చెప్పగలను. ❑



## చెలి చిట్కా



పసిపిల్లలు న్యాపీరాష్‌తో బాధపడుతుంటే.. ఆ ప్రాంతంలో కొద్ది ఆలివ్‌నూనె రాస్తే క్రమంగా సమస్య తగ్గుతుంది. ❑

# వేసవిలో సెంటు వాడుతున్నారా?

**వేసవిలో చెమట, దుర్వాసన నుంచి తప్పించుకోవడానికి పరిమళద్రవ్యాల్ని ఎక్కువగా వాడేస్తుంటారు. దీర్ఘకాలం ఉపయోగించినా, సరైన దిశలో వినియోగించకపోయినా ఇబ్బందులు తప్పవంటున్నారు సౌందర్య నిపుణులు. అవేంటంటే..**

- డియోడరెంట్‌లు ఒంటి దుర్వాసనకు కారణమయ్యే చెడు బ్యాక్టీరియాను అడ్డుకుని కొన్ని గంటలపాటు శరీరం నుంచి సువాసనల్ని వెదజల్లుతాయి. అయితే, పరిమళాల తయారీలో రకరకాల రసాయనాలను వాడటం వల్ల దీర్ఘకాలంలో అలర్జీలతో పాటూ క్యాన్సర్ ముప్పు ఎక్కువేనని హెచ్చరిస్తున్నారు నిపుణులు. బదులుగా సహజంగా పూలూ, పండ్లతో చేసిన పరిమళాల్ని వినియోగించమని సూచిస్తున్నారు.
- డియోడరెంట్‌ల్లోని రసాయనాల వల్ల చర్మం త్వరగా తేమను కోల్పోతుంది. అలంకరణ పూర్తయ్యాక మాత్రమే వాడాలి. అదీ ఒంటిపై చల్లుకునేవి కాకుండా దుస్తులపై స్ప్రే చేసేవి అయితే మరీ మంచిది.
- స్నానం చేసిన వెంటనేనో, చెమటలు పట్టినప్పుడో పరిమళాల్ని చల్లుకోవడం వల్ల ఎటువంటి ప్రయోజనామూ ఉండదు. తేమతో కలిసి..



ఆ వాసనలు మరోలా అనిపిస్తాయి. శరీరం పూర్తిగా తడారక, అలంకరణ అంతా పూర్తయ్యాక మాత్రమే వాడాలి. ❑

# పెరుగు తింటున్నారా ?



**కాలం ఏదైనా పెరుగు తింటే చలవే చేస్తుంది. జలుబు చేస్తుందనో, లావైపోతామనో పెరుగుని పూర్తిగా దూరం పెడతారు కొందరు. దీన్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకునే వారి జీవితకాలం పెరిగిందని అధ్యయనాల్లో తేలింది. అంతేకాదు యవ్వనంగా కూడా ఉండొచ్చంటున్నారు నిపుణులు.**

- పెరుగులో మెగ్నీషియం, క్యాల్షియం, విటమిన్లు ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియకాని వృద్ధి చేస్తాయి. జీర్ణవ్యవస్థని మెరుగుపరచి మలబద్ధకాన్ని అదుపులోకి తెస్తాయి.
- పెరుగు రోజూ తీసుకుంటే ఇందులోని ప్రోబయోటిక్స్ మూత్రపిండాల వ్యాధులను అదుపులో ఉంచుతాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయులను తగ్గించి, రక్త సరఫరాను సమన్వయం చేస్తాయి.
- శరీరాకృతిని చక్కగా ఉంచేందుకు వ్యాయామాలు చేసేవారు పెరుగు రోజూ తీసుకోండి. దీనిలో ఉండే ప్రోటీన్లు మంచి ఫలితాన్నిస్తాయి.
- కడుపునొప్పితో సహా ఇతర ఏ అనారోగ్య సమస్యలు ఉన్నా పెరుగుని చికిత్స కోసం ఉపయోగిస్తారు. డయేరియాని కూడా నయం చేస్తుంది నెలసరి సమయంలో పెరుగు తప్పనిసరిగా తీసుకోవటం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. ❑

# హేళన చేయకండి..

**ఆలుమగల మధ్య గొడవ ఏదైనా సరే.. ఇరువైపులా ఎవరి వాదనలు వారికి ఉంటాయి. అలాగని వాటిని తెగేదాకా లాగితే ఇబ్బందే. సమస్య ఎదురైనప్పుడు.. గొడవకు కారణాలు వెతక్కుండా సర్దుకుపోవడానికి దారులేమున్నాయో గమనించండి. మీ కాపురం సంతోషంగా సాగిపోతుంది.**

- కలకాలం సంతోషంగా సాగాల్సిన దాంపత్యంలో కొన్నిసార్లు చిన్న విషయాలే ఎక్కువ చికాకు పెడుతుంటాయి. ముఖ్యంగా దాపరికాలు.. అనుమానాల్నీ, అపార్థాల్నీ తెచ్చిపెడతాయి. అలాంటి పరిస్థితి ఎదురైతే.. ఇంకా ఆ విషయానికి ముసుగేయొద్దు. కప్పిపుచ్చుకోవడానికి మరిన్ని అబద్ధాలూ చెపొద్దు. అలాచేస్తే పరిస్థితి మరింత జటిలం అవుతుంది. ఒక ప్రతి చిన్న విషయమూ నా కనుసన్నల్లోనే జరగాలి అనుకునే తత్వమూ సరికాదు. చేసే పనిలో కొంత స్వేచ్ఛ ఉన్నప్పుడు ఇలాంటి సమస్యలు దరిచేరవు.



- మీ ఇద్దరి మధ్య ఎన్ని గొడవలు అయినా ఉండొచ్చు. అయితే వాటిని పదిమందిలోనూ చర్చించాలనుకోవడం పొరబాటు. అలానే భాగస్వామిని తక్కువ చేస్తూ, హేళన చేస్తూ ఇతరుల ముందు మాట్లాడం కూడా తప్పే, మొదట సరదాగా మొదలయ్యే ఈ అలవాటుతో కాపురాలే కూలిపోవచ్చు. ఒకరినొకరు తక్కువగా చేపించాలను కోవడం వల్ల ఇద్దరూ చులకన అవుతారు. మీరు ఒకరి నొకరు గౌరవించు కుంటేనే.. ఇతరులూ మీ విషయంలో అలానే ఉంటారు.
- మీ ఇద్దరి మధ్య గొడవల్లో ప్రతి విషయానికీ ఇతరులను మధ్యవర్తిత్వం చేయమనడం, సాక్ష్యాలు చెప్పమనడం సరికాదు. దీనివల్ల సమస్యలు మరింత పెరిగిపోతాయి. ముందు మీ ఇద్దరూ కూర్చుని మాట్లాడుకోండి. దీనివల్ల వాదనలు పెరిగిపోతున్నాయి అనుకుంటే.. మీ సమస్యని ఓ కాగితం మీద రాసి షేర్ చేసుకోండి. అప్పుడు పదును తగ్గుతుంది. సమస్య పరిష్కారం దిశగా సాగుతుంది. ❑

# పిల్లల గదిలో బొమ్మల గడియారాలు !



పిల్లలున్న ఇంట్లో ప్రత్యేకంగా వారికీ ఓ గది ఉండటం అనేది ఇప్పుడు చాలా మామూలు విషయం. ఆ గది ఇంటీరియరే కాదు, మంచం దగ్గర్నుంచి కుర్చీల వరకూ అందులోని వస్తువుల న్నింటినీ కూడా చిన్నారులకు నచ్చేట్లే అమర్చుతున్నారు. అది గమనించే ఆకట్టుకునే రంగుల్లో, బొమ్మలతో ఉండే వస్తువులెన్నో పిల్లల కోసం మార్కెట్లో దొరుకుతున్నాయి. ఇక్కడున్న గోడ గడియా రాలూ అలా వచ్చినవే. సింహం, రాకాసి బల్లి, పెంగ్విన్, పియర్, యాపిల్.. ఇలా జంతువులూ, పండ్ల బొమ్మ లతో పాటూ రకరకాల కార్టూన్లతో ఈ చిల్డ్రన్ క్లాక్స్ అందుబాటులో ఉన్నాయి. మిగతావాటితో పాటూ గడియారమూ బొమ్మలదే అయితే ఆ చిన్నారుల గది మరింత అదిరిపోదూ ! ❑



# దురాత్మడు



ఒక భవనముంది. ఆ ఇంటి యజమాని చాలా దయార్ద్ర హృదయుడు. ప్రేమ, జ్ఞానం, పరోపకారగుణం కలవాడు. కానీ పక్షవాతంతో మంచంపట్టి పడకగదికే పరిమితమయ్యాడు. ఇక ఆ ఇంట్లో ఉన్నది నౌకరొక్కడే వాడూ అతి తెలివిఉన్నవాడు. ఆ పేద విద్యార్థికి ఒక వెయ్యి రూపాయలిచ్చిరా, వాని చదువు ఉపయోగపడుతుంది. ఆ పిల్లవాడు బాగా చదివి పెద్ద ఉద్యోగియైతే వారి కుటుంబమంతా బాగుపడుతుంది. అని యజమాని చెబుతాడు. కానీ ఆ నౌకరు, వారు బాగుపడుతుంది అని యజమాని చెబుతాడు. కానీ ఆ నౌకరు, వారు బాగుపడితే మనకేం, నాశనమైతే మనకేం, అని డబ్బు ఇచ్చిరాడు. మరొక్క రోజు యజమాని, వీధి చివర్లో నున్న గుడిసెలో ముసలవ్వరోగంతో బాధపడుతున్నది. ఒక వెయ్యి రూపాయలు ఆమెకు ఇచ్చిరా. ఆమె మందులు తెచ్చుకొని, వాడి, బ్రతికి బట్టకడుతుంది, అని నౌకరుకు చెబుతాడు. వాడు, ఆ ముసల్ది చస్తే ఏం, ఉంటే ఏం? అని ఆ డబ్బును ఇచ్చిరాడు. మంచివాడైన ఇంటి యజమానిని మరుగు పరిచి ఇంటి పెత్తనమంతా తనే చూసు కొంటుంటాడు నౌకరు. అంతా వాని ఇష్టా రాజ్యమే. అలా ఉంటే ఎంత శోచనీయం. నిజానికి మన అందరి జీవితాలు అలాగే ఉన్నాయి. మన శరీరమనే ఈ ఇంట్లో దైవం కొలువై ఉన్న హృదయం, ప్రేమతో దయతో నిండివున్న హృదయం, అసలైన యజమాని. అయితే ఆ యజమాని అణగదొక్కబడి ఉన్నాది. అది ఎలా చెబితే అలా నడుచుకోవాల్సిన మనసు, (యజమాని) హృదయం గొంతునొక్కి తనే పెత్తనం చలాయిస్తున్నది. పరోపకారం చేయాలని చెప్పినట్టు చేస్తే మన జీవితం బాగుంటుంది. స్వార్థం, క్రోధం, పగ, ద్వేషం లాంటి దుర్గుణాలతో నిండిన మనసు చెప్పినట్టు జీవిస్తే జీవితాతే అస్తవ్యస్తం అవుతాయి. యోగ వాసిష్ఠంలో మనసును పిశాచంతో, భేతాళుడితో పోల్చారు. హృదమం యజమానిగా ఉంటే ఆ వ్యక్తి మహాత్ముడవుతాడు. మనసు యజమానిగా ఉంటే ఆ వ్యక్తి దురాత్ముడవుతాడు. యోగవాసిష్ఠంలో మనసును పిశాచంతో, భేతాళుడితో పోల్చారు. చిత్ర పిశాచం, చిత్త భేతాళుడు అన్నారు. (పుట 30: శ్రీరామకృష్ణప్రభ )

**-రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# ధైర్యంగా సాధన చేస్తే..

**నేటికీ మనలో కొంత మంది కొత్తవాళ్లతో, ఇంటర్వ్యూలో పై అధికారులతో మాట్లాడాలంటేనో వణికిపోతారు. జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే ఇలాంటి భయాలన్నీ పక్కన పెట్టి మనదైన శైలిలో పై స్థాయి ఉద్యోగుల దగ్గర ఎటువంటి జంకూ లేకుండా మాట్లాడగలగాలం టున్నారు నిపుణులు. అదెలాగో చూద్దామా..**

**అది సహజమే..** ప్రతి ఒక్కరూ ఏదైనా పని మొదలు పెట్టేటప్పుడు భయపడటం సహజమే. ఎవరి ముందైనా మాట్లాడాలంటే గుండె వేగంగా కొట్టుకోవటం, చేతులు, కాళ్లకు చెమటలు పట్టడం జరుగుతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే ఒంటరిగా అద్దం ముందు కూర్చొని ఎవరో ఉన్నట్టు ఊహించుకోవాలి. ముఖ్యమైన విషయాలన్నీ ముందే నోట్స్‌లో రాసుకోవాలి. పదే పదే వాటిని నెమరేసుకుంటూ ఉండాలి. ఇలా తరచూ చేస్తే ఎవరిముందైనా మాట్లాడే ధైర్యం వచ్చేస్తుంది.

**నోట్ చేసుకోండి...** ఏదైనా కార్యక్రమం, ఇంటర్వ్యూలో మాట్లాడే టప్పుడు ఏమేం తప్పులు చేశామో అవన్నీ రాసుకోవాలి. వాటిని ఎలా అధిగమించాలో ఆలోచించండి. మళ్లీ అలాంటివి చేయకుండా ఉండేందుకు ఏం చేయాలో పరిష్కారం వెతకండి.

**సౌకర్యంగా..** ఎక్కడికి వెళ్లినా ముందు సౌకర్యంగా ఉండే దుస్తులు, అలంకరణకు ప్రాధాన్యమివ్వాలి. లేదంటే అసౌకర్యానికి గురవుతారు. ధ్యాస మొత్తం వాటి మీదకు మళ్లి ప్రజెంటేషన్ దెబ్బ తినే అవకాశాలు ఎక్కువ.



**కట్టిపడేసేలా...** ఎదుటివారిని ఆకట్టుకోవడంలో బాడీ లాంగ్వేజ్‌దీ ప్రధాన పాత్రే! ముఖ కవళికలతో, చేతులను అటూ ఇటూ తిప్పుతూ విషయాన్ని వివరించే తీరుతో ఎదుటివారిని ఆకట్టుకోవచ్చు.

**సాధనతోనే...** ఇవన్నీ కేవలం చదవడం వల్లో, గుర్తుంచుకోవడం వల్లో ఒంట పట్టవు. సాధనతోనే పట్టు సాధించడం సాధ్యం. వీటితోపాటు మన మీద మనకు పూర్తి నమ్మకం ఉండాలి. ఆత్మవిశ్వాసంతో ప్రయత్నిస్తే ఎంత పెద్ద పని అయినా సులభంగా చేసే యొచ్చంటున్నారు నిపుణులు. ఈ సూత్రాలను పాటించేయండి మరి! ❑

# ఇడ్లీ బజ్జీ

ఉదయం అల్పాహారంలో చాలామంది ఇడ్లీ తింటారు. సాయంకాలంపూట స్నాక్స్‌లా బజ్జీ ల్లాంటివి ఇష్టపడుతుం టారు. అయితే ఈ రెండింటినీ కలిపి తింటే ఎలా ఉంటుంది? ఇడ్లీ బజ్జీలా చాలా రుచిగా ఉంటుంది. ఇడ్లీతో కూడా బజ్జీలు వేసుకోవచ్చు. ఒక్కోసారి ఇడ్లీలు మిగిలిపోతుంటాయి. అలాంటి సమయంలో ఇలా ట్రై చేసి చూడండి.



**కావాల్సినవి :** ఇడ్లీలు-నాలుగు (నిలువుగా ముక్కలుగా కోసి పెట్టుకోవాలి) , శనగపిండి-అయిదు చెంచాలు, బియ్యప్పిండి-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, కారం-జీలకర్రపొడి, వాము-అరచెంచా చొప్పున, వంటసోడా చిటికెడు, నూనె-వేయించడానిక సరిపడా.

**తయారీ:** గిన్నెలో శనగపిండి, బియ్యప్పిండి, ఉప్పు, కారం, వాము జీలకర్ర పొడి, వంటసోడా వేసి, తగినన్ని నీళ్ల పోసి బజ్జీ పిండిలా కలిపి పక్కన పెట్టుకోవాలి. స్టవ్ వెలిగించి కడాయి పెట్టి నూనె పోయాలి. ఇది వేడయ్యాక ఇడ్లీ ముక్కలను బజ్జీ పిండిలో ముంచి కాగుతున్న నూనెలో వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. టేస్టీ ఇడ్లీ బజ్జీలురెడీ. వీటిని టోమాటో సాస్‌తో తింటే చాలా బాగుంటాయి. ❑




# ఈ కెప్టెన్ల జిడ్డు బ్యాటింగ్ జట్టుపై ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ:** ఏఫార్మాట్ అయినా క్రికెట్‌లో కెప్టెన్ పాత్ర కీలకంగా ఉంటుంది. కొందరుకెప్టెన్లతమ చెత్త ఆటతీరుతో జట్టు మొత్తాన్ని ప్రభావితంచేస్తున్నారు. ఈ ఐపిఎల్‌లోకూడా కొందరు కెప్టెన్లు జిడ్డుగా తమ జట్టుకు భారంగా మారారు. వారివల్లనే జట్లు తడబడుతున్నాయని కామెంటేటర్లుసైతం వ్యాఖ్యలుచేస్తున్నారు. ఐపిఎల్‌లో ఆరెంజ్‌క్యాప్‌కోసం పోటీపడుతున్నవారిలో డేవిడ్ వార్నర్ ఒకడు. ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లు ఆడిన ఆతడు 234 పరుగులతో ఉన్నాడు. అయితే ఈ పరుగులకు 116 స్ట్రైకరేట్‌తో చేసాడు. ఎంతభారీ స్కోరు ఛేజ్‌చేయాలన్నా ప్రత్యర్థిముందు భారీ స్కోరు పెట్టాలన్నా ఓపెనర్‌గా వచ్చే వార్నర్ కీలకం. కానీ ఆతడు మాత్రం జిడ్డుబ్యాటింగ్‌తో ఢిల్లీకేపిటల్స్‌కు తలనొప్పిగా మారాడు. ఇక లక్నోసూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్‌రాహుల్‌సైతం ఈ ఏడాదిజట్టు భారంగా ఉన్నాడు. టి20 వరల్డ్‌కప్‌లో చెత్తబ్యాటింగ్‌పై విమర్శలు ఎదుర్కొన్న ఆతడు భారత తరపున ఒక్క టి20 మ్యాచ్‌కూడా ఆడలేదు. ఈ ఐపిఎల్‌లోరాణించి మళ్లీ భారత టి20 జట్టులోకి పునరాగమనం చేయడం ఆతని లక్ష్యంగా ఉండాలి. కానీ ఐపిఎల్‌లో ఐదు మ్యాచ్‌ల్లో 155పరుగులుచేసాడు. దానికితోడు ఈ రన్స్‌ను 113 స్ట్రైకరేట్‌తో చేసాడు. మరీ ఇంత తక్కువ రేట్‌తో ఎవ్వరూలేరు. మిగిలిన బ్యాటర్ల రాణింపుతోనే లక్నోజట్టు బయటపడుతోంది. ఇక గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకూడా పెద్దగా ఫామ్‌లోకి రాలేకపోతున్నాడు. గత ఏడాది ట్రోఫీ నెగ్గిన జట్టు ఇపుడు ఐదు మ్యాచ్‌ల్లోకలిపి 49 పరుగులే పాండ్యాచేసాడు. పది ఓవర్లుబౌలింగ్‌చేసినా ఒకే ఒక్క వికెట్ తీసాడు. గత ఏడాది ఆసియాకప్‌నుంచి హార్దిక్ పెర్ఫార్మెన్స్ క్షీణించింది. గతంలోలా ఆతడు భారీ షాట్లతో ఇన్నింగ్స్ షురూచేయడంలేదు. దీనితో ఆతని ఆటపై ప్రతికూల ప్రభావంచూపిస్తోంది.

## ముంబయి ఆడ్‌హాక్ కెప్టెన్‌కు 12 లక్షల జరిమానా




**ముంబయి:** వాంఖడే స్టేడియంలో కోల్‌కత్తా, ముంబయిజట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో ముంబయి జట్టు ఐదు వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లో కొన్ని ప్రత్యేకతలు కూడా ఉన్నాయి. తాత్కాలిక కెప్టెన్‌గా సూర్యకుమార్‌యాదవ్ వ్యవహరించాడు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా కెప్టెన్ రోహిత్ రావడం అందరినీ విస్మయపరిచేసింది. అలాగే స్లో ఓవర్‌రేట్‌కారణంగా కెప్టెన్ సూర్యకు 12 లక్షల జరిమానా పడింది. ఈ సీజన్‌లో ముంబయి కెప్టెన్‌కు స్లోఓవర్‌రేట్‌కారణంగా పెనాల్టీ పడటం ఇదే తొలిసారి. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా రావడంవల్ల ఫీల్డింగ్‌చేయకుండా విశ్రాంతి అవకాశం రోహిత్‌కు దక్కితే సూర్యకుమార్‌కు కెప్టెన్సీ ఛాన్స్ తొలిసారి లభించింది. తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించిన తొలిమ్యాచ్‌లోనే సూర్య మ్యాచ్‌ను గెలిపించాడు. అయితే స్లో ఓవర్‌రేట్‌కారణంగా 12 లక్షల జరిమానాను భరించాల్సి వచ్చింది. ఇప్పటికేఐపిఎల్ సీజన్‌లో పలువురు కెప్టెన్లకు స్లో ఓవర్‌రేట్‌కారణంగానే జరిమానాలు విధించారు. ఇపుడు ఆజాబితాలో సూర్యకూడా చేరాడు. మ్యాచ్‌విజయంపై కెప్టెన్ మాట్లాడాడు. 180 పరుగుల లక్ష్యం ఛేదన పెద్ద కష్టం కాదని మొదటి ఆరేడుబంతులకు టైమ్ తీసుకున్నానని, తర్వాత తన సహజశైలిలో ఆడినట్లు చెప్పాడు.తొలి ఏడు పది ఓవర్లలో స్మార్ట్‌గా ఆడటమే ముఖ్యమన్నాడు. బిసిసిఐ తీసుకొచ్చిన ఇంపాక్ట్‌ప్లేయర్‌రూల్‌ప్రకారం ప్రత్యామ్నాయ ఆటగాడు బ్యాటింగ్, బౌలింగ్, పీల్డింగ్‌చేయగలడు. కానీ జట్టుకు కెప్టెన్‌గాఉండలేడు. రోహిత్‌ముంబయి ఇండియన్స్‌కు రెగ్యులర్ కెప్టెన్ అయినా ఇంపాక్ట్‌ప్లేయర్‌గా కోల్‌కత్తాపై ఆడటంతో ఈమ్యాచ్ సెకండ్ ఫ్లోకూడా సూర్యకుమార్ కెప్టెన్‌గా ఉండాల్సి వచ్చింది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిన ముంబయి తర్వాత రెండు విజయాలతో ట్రాక్‌లోకి వచ్చింది.

## ముంబయి ఇండియన్స్‌తో ఆరెంజ్ ఆర్మీ అమీతుమీ!

### నేడు ఉప్పల్‌లో 25వ ఐపిఎల్ మ్యాచ్

కోల్‌కత్తా: ఐపిఎల్ 2023 సీజన్‌లో రెండు విజయాలతో జోరుమీదున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆసక్తికరపోరుకు సిద్ధం అయింది. ఉప్పల్ స్టేడియంలోముంబయి ఇండియన్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. రెండు వరుస ఓటములతో టోర్నీని ప్రారంభించిన ఆరెంజ్ ఆర్మీ తర్వాత పంజాబ్‌కింగ్స్, కెకెఆర్‌జట్లను ఓడించింది. హ్యారీబ్రూక్ వంటివారు ఫామ్‌లోకి రావడంతో సన్‌రైజర్స్ పటిష్టం అయింది. ముంబై సైతం సన్‌రైజర్స్ తరహాలోనే తొలిరెండు మ్యాచ్‌లు ఓడి తర్వాత మ్యాచ్‌ల్లో వరుస విజయాలతో జోరుమీద ఉంది. ఇరుజట్లమధ్య ఇపుడు హోరాహోరీపోరు అనివార్యం అవుతోంది. సన్‌రైజర్స్ జట్టులో ఆటగాళ్లంతా ఫామ్‌లోకి రావడం కలిసొచ్చే అంశం. చెత్తఫీల్డింగ్ ఫ్యాన్స్‌ను కలవర పరుస్తోంది. కెకెఆర్‌తో మ్యాచ్లో ఐదు క్యాచ్‌లను ఆటగాళ్లు వదిలేసారు.



స్టార్ ఓపెనర్ మయాంక్ అగర్వాల్ ఫామ్ కూడా జట్టును కలవర పెడుతోంది. నాలుగు ఇన్నింగ్స్‌లో ఆతడు 30 పరుగులుకూడా చేయలేదు. ఈజట్టుకంలోనే ఉప్పల్‌మ్యాచ్ ఆతడిపై వేటుపడే అవకాశం ఉంది. 8.5 కోట్లభారీ ధరకు కొనుగోలుచేసిన మయాంక్ అగర్వాల్‌కు టీమ్‌మేనేజ్‌మెంట్ అండ ఉంది. హ్యారీబ్రూక్‌తరహాలోనే ఆతడికి మద్దతు ఇస్తుంది. పక్కనపెట్టాలనుకుంటే అభిషేక్‌శర్మ ఓపెనర్‌గా బరిలోకి వస్తాడు. అబ్దుల్‌సమద్ తుదిజట్టులోకి వస్తాడు. వాషింగ్టన్ సుందర్‌ను ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడతారు. హ్యారీబ్రూక్‌తోపాటు రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్ కూడాఫుల్‌జోష్‌లో ఉన్నారు. మయాంక్ తప్ప‌లేకే వస్తే సన్‌రైజర్స్ బ్యాటింగ్‌కు తిరుగుండదు. బౌలింగ్‌లో మార్కో జాన్సెన్, భువనేశ్వర్‌కుమార్, మయాంక్ మార్కండే చెలరేగుతున్నారు. నటంరాజన్; ఉమ్రాన్‌మాలిక్ తమ మార్క్ చూపించుకోవాలి. ఇక జట్టుపరంగా మయాంక్ అగర్వాల్, హ్యారీబ్రూక్, రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్‌మార్‌క్రమ్, అభిషేక్‌శర్మ, హెన్రిచ్‌క్లాసెన్, మార్కోజాన్సెన్, మయాంక్ మార్కండే, భువ నేశ్వర్‌కుమార్; ఉమ్రాన్‌మాలిక్, టి నటరాజన్‌లు ఉంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అబ్దుల్‌సమద్, వాషింగ్టన్‌సుందర్‌లుంటారని అంచనా.

## 2జట్లలో ఇద్దరికి మ్యాచ్ ఫీజులో కోత

**ముంబయి:** ఐపిఎల్ సీజన్‌లో క్రమశిక్షణ తప్పిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ కెప్టెన్ నితీష్‌రాణా,ముంబయి ఇండియన్స్ స్పిన్నర్ హృతిక్ షూకెన్‌కు శిక్షపడింది. వాంఖడే వేదికగా ముంబయి, కోల్‌కత్తామధ్య జరిగినమ్యాచ్‌లో నితీష్‌రాణా వికెట్‌తీసిన హృతిక్ తొలుత నోరుజారాడు.దాంతో పెవిలియన్‌కు వెళుతున్న రాణా వెనక్కివచ్చి మరీ గొడవకు దిగాడు. ఇద్దరికి ముంబయి ఇండియన్స్ కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్, సీనియర్ స్పిన్నర్ పియూష్ చావ్లా సర్దిచెప్పిపంపించారు. రాణా, హృతిక్ దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీజట్టుకు ఆడుతున్నారు. నియమావళి ఉల్లంగించి స్టేడియంలో బూతులు తిట్టుకున్న నితీష్‌రాణా,హృతిక్‌షూకెన్‌కి మ్యాచఫీజులో కోతపడింది. తొలుత నోరుజారిన హృతిక్‌కు పదిశాతం కోతపడితే గొడవని పెద్దదిచేసిన నితీష్‌రాణా మ్యాచ్‌పీజులో 25%కోతప డింది. చివరకుఈమ్యాచ్‌లో ముంబయిఇండియన్స్ 5వికెట్లతేడాతో గెలిచింది.





## పాండ్యా చెత్తకెప్టెన్సీవల్లనే గుజరాత్ ఓటమి: సెహ్వాగ్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ మరో ఓటమికి హార్థిక్ పాండ్యా చెత్తకెప్టెన్సీయే కారణమని మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్రసెహ్వాగ్ అన్నారు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ మూడు వికెట్లు తేడాతో ఓటమి పాలయింది. చివరి ఓవర్‌వరకూ ఉత్కంఠగా సాగిన ఈమ్యాచ్‌లో షిమ్రాన్ హెట్‌మెయిర్ విధ్వసకర బ్యాటింగ్‌తో రాయల్స్ గెలిచింది. ఓటమిపై స్పందించిన సెహ్వాగ్ హార్థిక్ పాండ్యా బౌలింగ్ నిర్ణయాలు తప్పు అన్నాడు. కట్టడిగా బౌలింగ్‌చేసిన సీనియర్ బౌలర్, గత మ్యాచ్ విన్నర్ మోహిత్‌శర్మకు మరో ఓవర్ ఇవ్వకపోవడమే గుజరాత్ టైటాన్స్ విజయావకాశాలను దెబ్బతీసిందన్నాడు. మోహిత్‌శర్మకు మరో ఓవర్ ఇవ్వకప ఓవడం గుజరాత్ టైటాన్స్ ఓటమిని శాసించింది. పేసర్లకంటే స్పిన్నర్లు రాజస్థాన్ బ్యాటర్లను కట్టడిచేయగలరని గుజరాత్ టీమ్ నమ్మింది. మోహిత్‌శర్మకంటే స్పిన్నర్లు రషీద్‌ఖాన్, నూర్ అహ్మద్ వికెట్లు తీస్తారన్న అంచనాలు తప్పు అయ్యాయి. గుజరాత్ తనకు ఉన్న సీనియర్‌బౌలర్‌మోహిత్‌శర్మను నమ్మలేదని, రెండు ఓవర్లలో ఏడుపరుగులే ఇచ్చిన మోహిత్‌కు కనీసం మరో ఓవర్ అయినా ఇవ్వాలని, పైగా గతమ్యాచ్‌ల్లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా కూడా వచ్చిన అంశాన్ని సెహ్వాగ్ గుర్తుచేసాడు. రెండు ఓవర్లే ఇచ్చిన పాండ్యా మళ్లీ ఛాన్స్ ఇవ్వలేదని, నూర్ అహ్మద్‌ను ఇంపాక్ట్‌గా బరిలోకి దించి ఛాన్స్ ఇస్తే కీలక వికెట్‌తో బేక్‌త్రూ అందించాడని, కనీ మరో ఎండ్‌నుంచి పేసర్లు విపరీతంగాపరుగులు ఇచ్చారని అందువల్లనే గుజరాత్‌కు ఓటమితప్పలేదని సెహ్వాగ్ అన్నాడు. ఐదు మ్యాచ్‌ల్లో గుజరాత్ మూడు గెలిచి రెండు ఓడింది. ఈ రెండుమ్యాచ్‌ల్లోకూడా గుజరాత్ తనలక్ష్యాలు కాపాడుకోలేకపోయింది.


## పాయింట్ల పట్టికలో రాజస్థాన్ రాయల్స్ టాప్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌లో పాల్గొంటున్న పదిజట్ల బలాబలాలు మారుతున్నాయి. గెలుపు ఓటముల ఆధారంగా పాయింట్ల పట్టిక కూడా మారిపోతోంది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగినమ్యాచ్‌లోమూడు వికెట్ల తేడాతో గెలిచిన రాజస్థాన్ రాయల్స్ ఐపిఎల్ పాయింట్ల పట్టికలో టాప్ వన్‌స్థానంలో ఉంది. ఈమ్యాచ్‌లో ముందు బ్యాటింగ్‌చేసిన గుజరాత్ ఏడు వికెట్ల నష్టానికి 177 పరుగులుచేసింది. కెప్టెన్ సంజూశాంసన్ 32 బంతుల్లో 60 పరుగులు షిమ్రాన్ హెడ్‌మేయర్ 26 బంతుల్లో 56 పరుగులు చేయడంతో రాజస్థాన్ 19.2 ఓవర్లలో లక్ష్యంఛేఉదించింది. ఈసీజన్‌లో ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లు ఆడిన రాజస్థాన్ నాలుగు విజయాలుసాధించింది. 8పాయింట్లతో జట్టుఐపిఎల్ పట్టికలో అగ్రస్థానంలో ఉంది. లక్నోసూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్‌కింగ్స్‌జట్లు ఐదేసి మ్యాచ్‌లు ఆడి తలోమూడు విక్టరీలు సాధించాయి. ఈ 3జట్ల ఖాతాలో ఆరుచొప్పున పాయింట్లు ఉన్నప్పటికీ నెట్‌రన్‌రేట్ ఉన్న లక్నో రెండో ప్లేస్‌లోకి వచ్చింది.గుజరాత్‌మూడు, పంజాబ్ నాలుగోస్థానంలో నిలిచాయి. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్లఓ ఐదు వికెట్లు తేడాతో విజయం సాధించిన ముంబయి ఇండియనన్స ఒకస్థానం పెంచుకుని 8వ స్థానానికి చేరింది. సన్‌రైజర్స్ తొమ్మిదో స్థానంలో ఉంటే ఢిల్లీకేపిటల్స్ చివరిస్థానంలో ఉంది.ముంబయితో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా జట్టు బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్‌సెంచరీసాధించాడు. 51 బంతుల్లో 104 పరుగులుచేసిన అయ్యర్ ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. శిఖర్‌ధవాన్ నాలుగు న్నింగ్స్‌లో 233పరుగులుచేయగా ఐదు ఇన్నింగ్స్‌లో 234 పరుగులుచేసిన అయ్యర్ అరెంజ్‌క్యాప్‌ను సాధించాడు. శుభమన్‌గిల్ 228 పరుగులతో మూడోస్థానంలో ఉంటే డేవిడ్ వార్నర్‌కూడా 228 పరుగులతో నాలుగోస్థానంలో ఉన్నాడు. విరాట్‌కోహ్లీ 214 పరుగులతో ఐదోస్థానంలో ఉన్నాడు.



## స్టార్టప్ కంపెనీల్లో కోకాకోలా పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** దేశంలోని స్టార్టప్ కంపెనీలు గత కొంత కాలంగా నిధుల కొరతతో సతమతమవుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ శీతలపానీయాల దిగ్గజం కోకాకోలా ఫుడ్ డెలివరీ రంగంలోని స్టార్టప్ కంపెనీలో తొలిసారిగా పెట్టుబడులు పెట్టింది. ఫుడ్ డెలివరీ రంగంలో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ప్లాట్‌ఫామ్ థ్రైవ్‌లో మైనార్టీ వాటాను శీతలపానీయాల దిగ్గజం కోకాకోలా కైవసం చేసుకుంది. ఈ కంపెనీ దేశంలో మొదటి స్టార్టప్ ఇన్వెస్ట్‌మెంట్ కావడం విశేషం. ఇప్పటి వరకు మెక్ డొనాల్డ్స్ వంటి ఫ్రాంచైజ్‌లతో ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీ, ఉత్పత్తులను వినియోగదారులకు చేర్చే వ్యూహంలో భారంగా ఆహారంతో జత చేయడాన్ని ముందుకు తెచ్చింది. కోకాకోలా సెప్టెంబరు 2021లో భారత దేశంలో తన గ్లోబల్ మీల్స్ ప్లాట్‌ఫారమ్ 'కోక్ ఈజ్ కుకింగ్'ని కూడా ప్రారంభించింది. రెస్టారెంట్ల నుంచి ఆహారంతో పాటు తన శీతలపానీయాలను కూడా




ఆర్డర్ చేసేలా కస్టమర్లను ప్రోత్సహించడమే దీని లక్ష్యం. ఈ క్రమంలో జొమాటో, స్విగ్గీ వంటి దిగ్గజాలకు పోటీగా అదే రంగంలో న్న థ్రైవ్‌కు మద్దతు ఇచ్చి, వారి ఫుడ్ డెలివరీ ఛానెల్ ద్వారా వినియోగదారులతో సన్నిహితంగా ఉండడానికి కంపెనీ ఇప్పుడు కొత్త పుష్‌ను రూపొందించడానికి సిద్ధంగా ఉంది. తాజా పెట్టుబడి ద్వారా కస్టమర్లు థ్రైవ్ యాప్‌లో ఆహారాన్ని ఆర్డర్ చేసే సమయంలో కేవలం కోకాకోలా బ్రాండ్ కూల్ డ్రింక్స్ మాత్రమే కొనేందుకు వీలు ఉంటుంది. పైగా ప్యాకేజీ డీల్స్, మీల్ కాంబినేషన్లను కంపెనీ డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పరోక్షంగా రెస్టారెంట్లకు కోకాకోలాను దగ్గర చేస్తుంది.

## ఇన్ఫోసిస్ షేర్ల పతనంతో ఎల్ఐసికి భారీ నష్టం..

**ముంబై, ఏప్రిల్ 17:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వ్యాపార, ఆర్థిక పరిస్థితులు ఎవ్వరూ ఊహించని స్థాయిలో దిగజారాయి. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్ పరేఖ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యాపార వాతావరణంలో కంపెనీల విలీనాలు, అక్విజిషన్ల గురించి మాట్లాడారు. తమ దగ్గర మంచి డేటా కూడా ఉందని అన్నారు. బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న ఇన్ఫోసిస్ మంచి కొనుగోళ్ల కోసం అన్ని వేళలా చూడడంలో ఉందని, దీనికి సరైన వ్యాపార వాతావరణం ప్రస్తుతం ఉందంటూ పరేఖ్ అన్నారు. ప్రస్తుతం కంపెనీ బలమైన బ్యాలెన్స్ షీట్‌కలిగి ఉందని స్పష్టం చేశారు. వ్యూహాత్మకంగా, సాంస్కృతికంగా కూడా సరిపోయే కంపెనీ లేదా ఎంటిటిని కనుగొంటే దానిని కొనుగోలు చేసే మార్గాన్ని పరిశీలిస్తామంటూ వెల్లడించారు. ఇన్ఫోసిస్ సిఇఒ పరేఖ్ చేసిన ఈ వ్యాఖ్యలతో సోమవారం మార్కెట్ల ప్రారంభం నుంచి షేర్లు భారీగా పతనమయ్యాయి. ప్రసుత్తం గందరగోళ ఆర్థిక అస్థిరతలు కొనసాగుతున్న వేళ చేసిన వ్యాఖ్యలు షేర్లపై ప్రతికూలంగా ప్రభావితం చేశాయి. ఈ క్రమంలో అమ్మకాల విధ్వంసాన్ని సృష్టించిన ఇన్ఫోసిస్ స్టాక్ ఏకంగా 12శాతం వరకు క్షీణించింది. వేల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. అమెరికాలో బలహీనమైన స్థూల ఆర్థిక వాతావరణం, ప్రపంచ అస్థిరత విలీనాలు కొనుగోళ్లకు లాభదాయకమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయా అనే ప్రశ్నకు పరేఖ్ బదులిస్తూ పై కామెంట్స్ చేశారు. దీనికి ముందు గతవారాంతంలో ఇన్ఫోసిస్ నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. అయితే ఊహించిన దానికంటే తక్కువ లాభాలను నివేదించడంతో మార్కెట్ వర్గాలు నిరాశకు గురయ్యాయి. అనేక మంది పాలసీదారుల నుంచి సేకరించిన సొమ్మును ఎల్ఐసి పెట్టుబడుల రూపంలో పెడుతుందని మనందరికీ తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వ యాజమాన్యంలోని దిగ్గజ ఇన్సూరెన్స్ సంస్థ ఎల్ఐసి భారీ నష్టాలను చవిచూసింది. సోమవారం మార్కెట్లలో ఐటి షేర్ల పతనం కల్లోలాన్ని నింపింది.ఈ సెగ సామాన్య రిటైల్ ఇన్వెస్టర్లకు మాత్రమే కాకుండా, అతిపెద్ద పెట్టుబడిదారైన ఎల్ఐసిని కూడా తాకింది. టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కంపెనీ షేర్లు మార్కెట్లో దాదాపు 12 శాతం మేర పతనం కావడంతో వేల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. ఈ క్రమంలో ట్రేడింగ్ ప్రారంభమైన కొన్ని సెకన్లలోనే ఎల్ఐసి భారీ నష్టాన్ని చవిచూసింది. అందుబాటులో ఉన్న సమాచారంప్రకారం డిసెంబర్ త్రైమాసికం చివరి నాటికి ఎల్ఐసి ఇన్ఫోసిస్ సంస్థలో 7.71 శాతం వాటా అంటే 28,13,85,267 షేర్లను కలిగి ఉంది. గురువారం మార్కెట్లు ముగిసే సమయానికి వీటి విలువ రూ.39,073 కోట్లుగా ఉంది. అయితే ఇన్ఫోసిస్ షేరు 10శాతం మేర పతనం కారణంగా సెకన్లలోనే రూ.3,907కోట్ల సంపద ఆవిరైంది. ఇన్ఫోసిస్ షేర్ల పతనం కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుటుంబంపై కూడా భారీగానే పడింది. కంపెనీలో ఆయన కుమారుడు రోహన్ మూర్తి వాటా రూ.8,444.47 కోట్లుగా ఉంది. అలాగే సంస్థలో కుమార్తె అక్షతా మూర్తికి రూ.5,409.58 కోట్ల పెట్టుబడులున్నాయి. ఇక సుధా మూర్తికి కంపెనీలో రూ.4,797.69 కోట్ల విలువైన వాటాలున్నాయి.




## 29 నెలల కనిష్టానికి టోకు ద్రవ్యోల్బణం!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం మార్చిలో 1.34 శాతానికి దిగివచ్చింది. ఇది 29 నెలల కనిష్టస్థాయి. ఇంధనం, తయారీ ఉత్పత్తుల ధరలు తగ్గడం ఇందుకు కారణం. వరుసగా పదోనెలా డబ్ల్యూపిఐ దిగిరావడం విశేషం. ఈ యేడాది ఫిబ్రవరిలో 3.85 శాతంగా, 2022 మార్చిలో 14.63 శాతంగా నమోదైంది. మార్చిలో ఆహార వస్తువులు మాత్రం మరింత ఖరీదయ్యాయి. ఈ విభాగంలో ద్రవ్యోల్బణం



5.48 శాతంగా నమోదైంది. ఫిబ్రవరిలో ఇది 3.81 శాతంగా ఉంది. 'బేసిక్ మెటల్స్, వస్త్రాలు, ఆహారేతర వస్తువులు, ఖనిజాలు, రబ్బర్-ప్లాస్టిక్ ఉత్పత్తులు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, పేపర్, పేపర్ ఉత్పత్తుల ధరలు తగ్గడం వల్ల మార్చిలో ద్రవ్యోల్బణం దిగొచ్చింది' అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. గోధుమల ద్రవ్యోల్బణం 9.16 శాతం, పప్పు దినుసుల ద్రవ్యోల్బణం 3.03 శాతంగా నమోదైంది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్యణ రేటు 8.96 శాతానికి, తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణ రేటు 0.77శాతానికి దిగివచ్చింది. కూరగాయల ద్రవ్యోల్బణ రేటు 2.22 శాతంగా, నూనె గింజల ద్రవ్యోల్బణం 15.05శాతంగా నమోదైంది. మార్చిలో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం కూడా 5.66శాతం వద్ద 15 నెలల కనిష్టానికి చేరిన విషయం విదితమే. ఫిబ్రవరిలో ఇది 6.44 శాతంగా ఉంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ద్రవ్యోల్బణానికి రానున్న రోజుల్లో సవాల్ విసిరే అవకాశం ఉందని ఆర్‌బిఐ ఇటీవలి సమీక్షలో పేర్కొంది.

## బంగారం లేటెస్ట్ ధరలు ఇవిగో..

**ముంబై, ఏప్రిల్ 17:** అక్షయ తృతీయ దగ్గరికి వస్తోంది. అక్షయ తృతీయకు బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు బంగారం ధరలు తగ్గుతాయా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే బంగారం ధరలు మాత్రం తగ్గేలా కనిపించడం లేదు. ప్రస్తుతం 62వేల రూపాయలుగా ఉన్న ధర రానున్న రోజుల్లో 70వేల రూపాయలకు చేరుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక తాజాగా దేశంలో బంగారం ధరల విషయానికి వస్తే సోమవారం బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. అయితే హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,940గా ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.61,030గా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,090గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.61,180గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,940గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,030గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల బంగారం ధర రూ.55,990గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,080గా ఉంది. విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 55,940 రూపాయలుగా ఉండగా, 10గ్రాముల 24 క్యారెట్ల ధర 61,030 రూపాయలుగా కొనసాగుతోంది.



## భారత్‌లో టైర్ల తయారీపై 'మెషిలిన్' దృష్టి!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** భారత్ మార్కెట్లో ప్యాసింజర్ వాహనాల టైర్ల ఉత్పత్తిని ప్రారంభించనున్నట్లు ప్రముఖ ఫ్రెంచ్ టైర్ తయారీ దిగ్గజం మెషిలిన్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రస్తుతానికి దానికి సంబంధించి పరిశీలనలు జరుగుతున్నాయని, భారత్‌ను వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా చూస్తున్నామని కంపెనీ సిఇఒ ఫ్లరెంట్ మెనెగాక్స్ చెప్పారు. దేశంలో ప్యాసింజర్ వాహనాల టైర్ల స్థానిక ఉత్పత్తికి అవసరమైన పెట్టుబడులు, అందుకు కావాల్సిన చర్యలపై దృష్టిసారిస్తామని ఆయన పేర్కొన్నారు. కంపెనీ ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో పెట్టుబడులు పెట్టింది. భారత్‌లో స్థానిక ఉత్పత్తికి కొంత ఆలస్యం జరిగింది. ఈ సమస్యను పరిష్క రించే దిశగా ప్రయత్నిస్తున్నామని ఫ్లరెంట్ తెలిపారు. సరైన మౌలిక సదుపాయాలతో భారత్ మార్కెట్ అత్యంత వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఈ తరుణంలో దేశీయంగా తయారీని చేపట్టే ప్రక్రియను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. కాగా ఫ్రెంచ్‌కు చెందిన టైర్ తయారీ దిగ్గజం 175 దేశాల్లో 67 ప్లాంట్లను కలిగి ఉంది. ప్రస్తుతం భారత్‌లో పెద్ద సైజ్ టైర్లను మాత్రమే విక్రయిస్తోంది.



# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలకు బ్రేక్ వేసి, సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లకు ఏ దశలోనూ కొనుగోళ్ల మద్దతు లభించలేదు. దేశీయ టెక్ రంగంలోని షేర్లలో వచ్చిన అమ్మకాల ఒత్తిడి సూచీలను కిందకు నెట్టాయి. దీంతో గత తొమ్మిది సెషన్ల వరుస ర్యాలీ నేపథ్యంలో ఇన్వెస్టర్లు కీలక షేర్లలో లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. చివరికి సెన్సెక్స్ 520.25 పాయింట్లు క్షీణించి 59,910.75 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 121.15 పాయింట్లు క్షీణించి 17,706.85 పాయింట్ల వద్ద నిలిచింది.




మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ 13 పైసలు క్షీణించి 81.98 రూపాయల వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, సన్ ఫార్మా, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, విప్రో, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. విదేశీ కరెన్సీ నిధుల సమీకరణపై నిర్ణయం తీసుకునేందుకు బ్యాంకు ఆఫ్ బరోడా బోర్డు ఏప్రిల్ 21న భేటీ కానుంది. దీంతో బ్యాంకు షేరు సోమవారం 2.92శాతం పెరిగి 176.30రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.